పాఠకులు, ప్రకటనకర్తలు,
శ్రేయోభిలాషులకు,
నినాదం కుటుంబ సభ్యులకు
**దీపావళి శుభాకాంక్షలు**
- ఎడిటర్, నినాదం



**సెలవు**

దీపావళి సందర్భంగా
నేడు నినాదం కార్యాలయానికి సెలవు.
కావున మంగళవారం సంచిక
వెలువడదు. పునర్దర్శనం బుధవారం.


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 20 అక్టోబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 30 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal
Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




### బీఆర్ఎస్ ఓటమికి ధరణే కారణం

**సీఎం రేవంత్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు.

- హైదరాబాద్, నినాదం

2





### మల్లోజుల... ఆశన్నలు విప్లవ ద్రోహులే

ప్రాణభీతితోనే పోలీసులకు లొంగుబాటు

అగ్రనేతల ముఠాను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నం

మావో కేంద్ర కమిటి అధికార ప్రతినిధి అభయ్

2


## మంథనిలో బడా రేషన్ స్మగ్లర్!

**నిత్యం రెండు రైస్ మిల్లులకు రవాణా**

ఎన్ని సార్లు పట్టుబడినా మారని వైనం

పీడీ యాక్టు వంటి కఠిన చర్యలు తీసుకోవాలి

సామాజిక వాదుల డిమాండ్




సొంత తల్లికి లేని బాధ్యత సవతి తల్లికెందుకుంటుందన్నట్లుగా మారింది పెద్దపల్లి జిల్లా సివిల్ సప్లై విభాగం పరిస్థితి. అవకతవకల్ని సరిచేసేందుకు ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు చేసినా సంబంధిత శాఖలోని బాధ్యులే సక్కగలేకుంటే ఏమాత్రం ఫలితముండదు. పేదలకు చెందిన రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అంతా తెలిసినా అడ్డుకోవటంలో మాత్రం సంబంధిత అధికారులు ఎందుకో విఫలమవుతున్నారు. ఇక పోలీసులకు తెలిసినా తమ సొంత పనేం కాదుకదా అన్నట్లు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కాగా ఇటీవలి కాలంలో స్టేట్ సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ మాత్రం మేమున్నాం తస్మాత్ జాగ్రత్త అన్నట్లుగా అక్కడక్కడ కొన్ని వాహనాలను పట్టుకుంటున్నారు.

- పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబరు19(నినాదం)

2



### లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకంతో ప్రజలకు దీపావళి కానుక

ప్రజల కోసం పనిచేయండి-ప్రభుత్వ ఆశయం నెరవేర్చండి

లైసెన్స్‌డ్ సర్వేయర్లకు మంత్రి పొంగులేటి సూచన

2

### పోలీసుల అదుపులో రియాజ్

2

## వ్యవస్థ ప్రక్షాళనలో టిజిఎంసికి సహకరించండి

వైద్యుల సమస్యలు పరిష్కరించేదిగా..
ప్రజల్ని నష్టపరిస్తే దండించేదిగా
ఐఎమ్ఏ పనిచేయాలి

టిజిఎమ్‌సి సభ్యులు
డా.ఎగ్గన శ్రీనివాస్

మంచిర్యాల ఐఎంఏ
నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



మాట్లాడుతున్న టిజిఎంసి సభ్యులు డా. ఎగ్గన శ్రీనివాస్

*మంచిర్యాల,అక్టోబరు 19( నినాదం): ప్రస్తుత సమాజంలో చలామనీ అవుతున్న నకిలీ వైద్యులను కట్టడిచేయటంలో టిజిఎమ్ సితో కలిసి పనిచేయాలని ఆ సంస్థ ఎథికల్ కమిటీ,లీగల్ సభ్యులు ప్రముఖ వైద్యులు డా.ఎగ్గన శ్రీనివాస్ సూచించారు. పాత మంచిర్యాలలోని ఐఎమ్ఏ భవనంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మంచిర్యాల ఐఎమ్ఏ 2025-26కు చెందిన నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యాతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి, అనంతరం సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.*

**వైద్య వ్యవస్థ ప్రక్షాళనకు మంచిర్యాల వైద్యుల మరో అడుగు...**

అనంతరం డా' శ్రీనివాస్ వారినుద్దేశించి ప్రసంగించారు. నూతన కార్యవర్గం ప్రజారోగ్యం మెరుగు పరుచుట, నాన్యమైన వైద్యం అందిం చేందుకు కృషిచేయాలని కోరారు. అదేవిధంగా అమాయక రోగుల్ని ఆర్థికంగా,ఆరోగ్యపరంగా నష్టపరిచే నకిలీ వైద్యుల ఏరి వేతలో సైతం తమకు సహకరించాలన్నారు. అంతిమంగా వైద్యవ్యస్థ ప్రక్షాళనకు మంచిర్యాల వైద్యులది మరో అడుగు కావాలని డా.శ్రీనివాస్ కాంక్షించారు. అధ్యక్షులుగా డా.రావుల రవి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా డా. అనిల్ ముత్తినేని, కోశాధికారిగా డా' సంతోష్ చందూరితో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు వైద్యులు విశ్వేశ్వర రావు,ఎన్ శ్రీనివాస్, చంద్రదత్, కెఎమ్ ఎన్ శ్రీనివాస్, సురేష్, సాల్మన్ రాజు, సుఖభోగి, జ్యోతిర్మయి, ప్రవీణ్ కుమార్, లక్ష్మినారాయణ, స్వరూప రాణి,ఆర్ కీర్తి, ఎ కుమార్, జ్యోతి, రమణ, డి భరత్ వంశీ, బద్రి నారాయణ, మల్లేష్,ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్ చీకోటి, అభిషేక్ చిద్దం, బిల్ల వికాస్‌లు ఎన్నికయ్యారు

### మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం: భట్టి

పాల ఉత్పత్తులతో సంవత్సరానికి 1000 కోట్లు

మధిర నియోజకవర్గ మహిళలు సంపాదించేలా చర్యలు

త్వరలో బోనకల్లు మండలంలో ఇందిరా మహిళ డైయిరీ పరిశ్రమ ఏర్పాటు

2






**పోలీస్ అమరవీరులకు జోహార్లు**



కీ॥శే॥ ఉమేష్ చంద్ర IPS



కీ॥శే॥ కె.ఎస్.వ్యాస్ IPS



కీ॥శే॥ పరదేశి నాయుడు IPS

తమ జీవితాలలోని ప్రతీక్షణాన్ని ప్రజల కోసమే
వినియోగించి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన
పోలీస్ అమరవీరులకు భాష్పాంజలి

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (అక్టోబర్ 21)
విధి నిర్వహణలో అమరవీరులైన పోలీస్ వీరులకు ఇదే మా భాష్పాంజలి

పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ & సిబ్బంది

Ad Space Donated by

Customer Care : 90 99 999 916

Lalithaa
www.lalithaajewellery.com

**లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్**

విజయవాడ • వైజాగ్ • గోపాలపట్నం • విజయనగరం • అనకాపల్లి • గాజువాక • శ్రీకాకుళం • కాకినాడ • భీమవరం • అమలాపురం • రాజమహేంద్రవరం
గుంటూరు • ఒంగోలు • నరసారావుపేట •అనంతపురం • కర్నూలు • కడప • సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • చిత్తూరు • తిరుపతి • తుని

హైదరాబాద్

సుచిత్రా సర్కిల్ – ఏ సర్కిల్, గ్రీన్ పార్క్ అవెన్యూ, సుచిత్రా రోడ్. ఫోన్: 040 - 2703 5555

సోమాజిగూడ – SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.

కూకట్‌పల్లి – PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040 - 2384 2277.

దిల్‌సుఖ్‌నగర్ – అర్చన కాంప్లెక్స్, కమలా నగర్ రోడ్, మెట్రో పిల్లర్ 1558 కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 040 29334505.

చందానగర్ – ఇన్ఫినిటి మాల్ ఫోన్: 040 - 29343501

వరంగల్: రాయ్‌పుర, హన్మకొండ మెయిన్‌రోడ్, హన్మకొండ. ఫోన్: 89258 48144 / 45 సికింద్రాబాద్: 3-3-14, కింగ్స్ వే, ఆర్ పి రోడ్. ఫోన్: 8925990417 / 18
ఖమ్మం: వైరా రోడ్ తెలంగాణ. ఫోన్: 89259 90411 / 12. మిర్యాలగూడ: సాగర్ రోడ్, వైష్ణవి హోటల్ ఎదురుగా, నల్గొండ. ఫోన్: 89259 90413 / 14.
నిజామాబాద్: ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.



స్వచ్ఛమైన బంగారు నగలు
100% HUID

**హోల్‌సేల్ ధర కన్నా తక్కువ ధర!**
**ఎక్కువ డబ్బులు ఆదా చేస్తారు!**

దాదాపు 'తరుగు లేదు' అనే విధంగా తక్కువ తరుగుకు
విక్రయిస్తున్నాం! అన్నీ HUID ముద్ర కలిగిన నగలు.
పెద్ద మొత్తంలో డబ్బులు ఆదా చేస్తారు.

డబ్బులు ఎవరికి ఊరికే రావు!

మా తరుగుతో పోల్చి చూడండి








## లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకంతో

# ప్రజలకు దీపావళి కానుక

**హైదరాబాద్, అక్టోబర్ 19 (నినాదం):** దశాబ్దాల తరబడి తీవ్ర అసంతృప్తితో ఉన్న తెలంగాణ రైతాంగానికి లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకను అందించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నాడు శిల్ప కళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు పంపిణీ చేసిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి అధ్యక్షత వహించి ప్రసంగించారు. గత ప్రభుత్వం ధరణి పేరిట చేసిన తప్పులను తమ ప్రభుత్వం సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టిందని దీనిలో భాగంగా 3456 మందికి లైసెన్స్‌లు మంజూరు చేశామని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనల మేరకు నిరుద్యోగ యువతను దృష్టిలోపెట్టుకొని రెవెన్యూలో భాగమైన సర్వే వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఆలోచించి దరఖాస్తులను ఆహ్వానించామన్నారు. దీనికి బీసీ. ఈబీసీ. ఎస్సీ ఎస్టీ తదితరాలకు చెందిన పదివేల మంది దరఖాస్తు చేసుకోగా ఏడువేల మందికి శిక్షణ ఇచ్చామని వీరిలో 3456 మంది క్షేత్రస్థాయిలో తర్ఫీదు పొంది ఎంపికయ్యారని వీరికి నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైసెన్స్‌లు అందజేస్తున్నామని వివరించారు. నాడు జీపీవో వ్యవస్థ, భూభారతి, సాదాబైనామాల తదతరాల విషయంలో అలక్ష్యం జరిగినందున సుమారు 9.80 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని తమ ప్రజా ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోందని అన్నారు. చిన్న అవకతవకలు జరగకుండా, ప్రజలకు వ్యతిరేకంగా పనిచేయకుండా ప్రజా, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి పొంగులేటి సర్వేయర్లను కోరారు. మీరు ఈ లైసెన్స్‌లు పొంది సంతోషించినట్లే ప్రజలను కూడా మీ పనులతో సంతోషించేలా చేయాలని తద్వారా ప్రభుత్వానికి పేరుతేవాలని కోరుతూ లైసెన్స్‌డు సర్వేయర్లతో ప్రతిజ్ఞ చేయించారు

# బీఆర్ఎస్ ఓటమికి ధరణే కారణం

## సీఎం రేవంత్ రెడ్డి






**హైదరాబాద్, అక్టోబర్ 19 (నినాదం):** గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి 'భూ భారతి' అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు.ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.తెలంగాణ అభివృద్ధిలో యాదవులకు సముచిత స్థానం కల్పించడంతో పాటు, వారికి రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా యాదవ సోదరులు ఎదురుచూస్తున్న సదర్ ఉత్సవాన్ని తమ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించిందని ఆయన ప్రకటించారు.ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన సదర్ ఉత్సవ వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సమాజం పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి సహకారంతోనే నగరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలమని అభిప్రాయపడ్డారు.గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల ఆకాంక్షను నెరవేర్చిందని తెలిపారు. "తెలంగాణ ప్రభుత్వంలో యాదవులది అత్యంత కీలకమైన పాత్ర. వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పార్టీ అధిష్ఠానానికి సిఫార్సు చేస్తాను" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి యాదవులకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ముందుందని గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణ ప్రగతికి యాదవుల సహకారం ఎంతో అవసరమని, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో సదర్ ఉత్సవ ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.



## పోలీసుల అదుపులో

# రియాజ్


**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 19(నినాదం):** నిజామాబాద్ జిల్లాలో సంచలనం రేపిన సీసీఎస్ కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసిన నేరస్తుడు రియాజ్ ను 6వ టౌన్ పరిధిలో సారంగపూర్ ప్రాంతంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఈనెల 17న సీసీఎస్ పోలీసులు రియాజ్ ను అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం తరలిస్తుండగా వారిపై కత్తితో దాడి చేసి పరారైన విషయం తెలిసిందే. రియాజ్ దాడిలో గాయపడిన కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఇద్దరు ఎస్ఐలకు కూడా గాయాలపై విషయం తెలిసిందే. అప్పటి నుంచి పరారీలో ఉన్న రియాజ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### సారంగపూర్ శివారులో వ్యక్తిపై దాడి చేసిన రియాజ్

పోలీసులు రియాజ్ కోసం రెండు రోజులుగా తీవ్రంగా గాలిస్తున్నారు. అతని ఆచూకీ తెలిపిన వారికి రూ.50వేల క్యాష్ రివార్డును ప్రకటించారు. శనివారం రాత్రి నుంచి రియాజ్ కదలికలు నగర శివారులో ఉ ండటంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అతను ప్రయాణించిన బైక్ ను గుర్తించిన పోలీసులు తెల్లవారుజాము వరకు సోదాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం సారంగపూర్ సీఆర్పీఎఫ్ ల్యాండ్ ప్రాంతంలో రియాజ్ ఉన్నట్లు గుర్తించి అతన్ని పట్టకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఆ క్రమంలో అక్కడ ఉన్న వ్యక్తి పోలీసులకు సహాయం చేసేందుకు రియాజ్ ను పట్టుకునేందుకు ప్రయత్నించాడు. రియాజ్ అతనిపై కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రియాజ్ ను పట్టుకున్నారు. ఈ పెనుగులాటలో రియాజ్ కు కూడా గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు సీపీ సాయి చైతన్య వెల్లడించారు.

# అయోధ్య దీపోత్సవం

## 26 లక్షల 17 వేల దీపాలతో గిన్నిస్ రికార్డు



**అయోధ్య, నినాదం:** దీపావళిని పురస్కరించుకొని అయోధ్యలో నిర్వహించిన దీపోత్సవం కన్నుల పండుగగా సాగింది. సరయూ నది తీరాన 26 లక్షల దీపాలను వెలిగించి సరికొత్త రికార్డు సృష్టించారు. 2,100 మంది పురోహితులు సరయూ నదికి హారతి ఇచ్చారు. దీపోత్సవంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపాల వెలుగులతో ఆ ప్రాంతమంతా స్వర్ణమయంగా మారింది. దీపోత్సవాన్ని వీక్షించడానికి పెద్దఎత్తున భక్తులు తరలిరాగా సరయూ నదీ తీర ప్రాంతాలు కిక్కిరిశాయి. అనంతరం ఏర్పాటు చేసిన లేజర్ షో, లైట్ షోలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.

# మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

### తెలంగాణ నేతలకు బండి సంజయ్ తీవ్ర హెచ్చరిక

### లేదంటే కేంద్ర ఏజెన్సీలతో బట్టబయలు చేస్తామని వ్యాఖ్య

### మావోయిస్టు నేత భూపతి లొంగుబాటు తర్వాత తాజా పరిణామం

### 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని స్పష్టీకరణ



**హైదరాబాద్, అక్టోబర్ 19 (నినాదం):** తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. మావోయిస్టులతో ఉన్న సంబంధాలను వెంటనే తెంచుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు.
"తెలంగాణ రాజకీయ నాయకులు దీనిని ఒక హెచ్చరికగా పరిగణించండి. వేదికలపై ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ, తెరవెనుక సాయుధ గ్రూపులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వెంటనే తమ సంబంధాలను వదులుకోవాలి. లేదంటే వారిని బట్టబయలు చేస్తాం. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలు కేవలం మావోయిస్టు కేడర్‌తోనే ఆగిపోవు" అని బండి సంజయ్ తన పోస్ట్‌లో గట్టిగా హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో అవినీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాలను కాపాడుతున్న శక్తులను కేంద్రం కనికరం లేకుండా అణిచివేస్తుందని ఆయన తెలిపారు. "సమస్యలో భాగమైన వారు ఎంత పెద్దవారైనా సరే.. పక్కకు తప్పుకోండి. దేశ అంతర్గత భద్రత విషయంలో తప్పు వైపు నిలబడితే ఎంతటి ఉన్నత నాయకులైనా పతనం కాక తప్పదు" అని స్పష్టం చేశారు.
ఇటీవల మహారాష్ట్రలో లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ ఈ హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రూ.6 కోట్ల రివార్డు ఉన్న భూపతి, మరో 60 మంది కేడర్‌తో కలిసి అక్టోబర్ 15న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకుల రహస్య అండతో మావోయిస్టు పార్టీలోని ఒక వర్గం పనిచేస్తోందని భూపతి పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం. అంతర్గత కలహాల వల్లే మావోయిస్టు పార్టీ విచ్ఛిన్నమవుతోందని, గిరిజనులు, పేదల కోసం పనిచేయాలన్న ప్రాథమిక సిద్ధాంతం నుంచి పార్టీ పక్కకు జరిగిందని కూడా ఆయన పేర్కొన్నారు. నక్సలిజం పతనమవుతోందని బండి సంజయ్ గతంలోనే వ్యాఖ్యానించారు. 2024 జనవరి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 1,785 మందిని అరెస్టు చేశామని, 477 మందిని మట్టుబెట్టామని ఆయన తెలిపారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# మల్లోజుల... ఆశన్నలు విప్లవ ద్రోహులే

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మావోయిస్టు పార్టీలో అగ్రనేతలుగా వ్యవహరిస్తూ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఇద్దరు అగ్రనేతలతో పాటు వారి అనుచరులు ఇటీవలి కాలంలో పోలీసులకు లొంగిపోవడంపై మావోయిస్టు పార్టీ ప్రకటన కలకలం రేపుతోంది. ఇటీవల తమ అనుచరులతో లొంగిపోయిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను, తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ సతీశ్‌లు విప్లవ ద్రోహులుగా మారారని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. కేంద్ర కమిటీతో చర్చించకుండానే తమ అనుచరులతో లొంగిపోయారని మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్ఛిన్నకారులు, విప్లవ ప్రతిఘాతకులుగా మారి శత్రువులకు లొంగిపోయిన మల్లోజుల, ఆశన్న ముఠాను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామని స్పష్టం చేసింది. వారికి తగిన శిక్ష విధించాల్సిందిగా విప్లవ ప్రజలకు పిలుపునిస్తున్నామని లేఖలో పేర్కొంది. పార్టీకి, విప్లవ ప్రజలకు చెందిన ఆయుధాలను శత్రువులకు అప్పగించారని ఈ చర్య విప్లవ ద్రోహం, పార్టీ విచ్ఛిన్నకర చర్య అని పేర్కొన్నారు. ప్రాణత్యాగానికి సిద్ధపడి విప్లవోద్యమానికి నాయకత్వం అందిస్తూనే తన అభిప్రాయాలను, తన వాదనలను కేంద్ర కమిటీలో, పొలిట్ బ్యూరోలో చర్చించి విప్లవోద్యమంలోని తప్పులను సరిదిద్దడానికి కృషి చేసి ఉంటే ఆయనలో నిజాయితీ ఉ ందని అంగీకరించేవాళ్లమని, కానీ అందుకు సిద్ధపడకుండా పార్టీ నిర్మాణ పద్ధతిని పాటించకుండా శత్రువుల ముందు లొంగిపోయాడని తెలిపారు. ఈ క్రమంలో మల్లోజులలో నిజాయితీ లేదని కేవలం ప్రాణభీతిని కప్పిపుచ్చుకునే అవకాశవాదం అని తేలిపోయిందని లేఖలో పేర్కొన్నారు. గత కొద్ది నెలలుగా వివిధ స్థాయిల పార్టీ కమిటీ సభ్యులతో పార్టీని చీల్చే కుట్రకు మల్లోజుల పూనుకున్నాడని ఆరోపించారు. పార్టీ రాజకీయ-సైనిక పంథాలపై దృఢంగా నిలబడిన పార్టీ కమిటీ సభ్యులను, పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. సభ్యులను పథకం దూరం పెడుతూ వచ్చారని ఇవి అరాచకవాద, పార్టీ విచ్ఛిన్నకర చర్యలేనని పేర్కొన్నారు. మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను ఆయన అనుచరులు శత్రువులకు లొంగిపోతే లొంగిపోవచ్చు కానీ పార్టీకి, విప్లవ ప్రజలకు చెందిన ఆయుధాల్ని పార్టీకి అప్పగించాలనే పార్టీ నిబంధనలు పాటించకుండా 50 ఆయుధాలను శత్రువులకు అప్పగించారని లేఖలో పేర్కొన్నారు. విప్లవ ద్రోహిగా మారిన మల్లోజులను ఆయనతో కలిసి శత్రువుకు లొంగిపోయిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీకే ఎస్.జెడ్.సీ. ప్రత్యామ్నాయ సభ్యురాలు దీప, 10 మంది డివిజనల్ కమిటీ/కంపెనీ పార్టీ కమిటీ సభ్యులను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

### ప్రాణబీతి ఉంటే లొంగిపోండి...

ఆపరేషన్ కగార్ తో ప్రాణభీతి ఉన్నవారెవరైనా లొంగిపోదలిస్తే లొంగిపోవచ్చు కానీ పార్టీకి, విప్లవ ప్రజలకు చెందిన ఆయుధాలను శత్రువుకు అప్పగించకూడదని కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఇది విప్లవ ద్రోహం మాత్రమే కాదని విప్లవ ప్రతిఘాతకత అవుతుందన్నారు. విప్లవ ప్రతిఘాతకులను విప్లవ ప్రజలు శిక్షించక తప్పదని పేర్కొన్నారు. మారుతున్న విప్లవ యుద్ధ స్వభావిక లక్షణాలకు తగినట్టుగా మన రాజకీయ-సైనిక పంథా మరింత సంపన్నం చేసుకుని భారత విప్లవోద్యమాన్ని కొనసాగిద్దామని యావత్ దేశ ప్రజానీకానికి పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు. విప్లవోద్యమంలో వెనకంజలు, ఓటములు తాత్కాలికమేనని మల్లోజుల, సతీశ్ ముఠాల ద్వారా సృష్టించబడ్డ ఈ స్థితిని పార్టీలో ఏర్పడిన సంక్షోభంగా గుర్తించి ఈ సంక్షోభాన్ని అధిగమిద్దామని పిలుపునిచ్చారు. మల్లోజుల, సతీశ్‌లు సరెండరైనా రేపు మరొకరు లొంగిపోయినా పార్టీ మాత్రం శత్రువుకు సరెండర్ కాదని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నామని పేర్కొన్నారు. వర్గాలున్నంతకాలం ఈ వర్గపోరాటాలు వాటి ఉన్నత రూపాలుగా ప్రజా యుద్ధాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

# మంథనిలో బడా రేషన్ స్మగ్లర్!

మొదటి పేజీ తరువాయి...

### ఇందారం సమీపంలోనిమిల్లులకు రవాణ

సదరు స్మగ్లర్ మంథని పట్టణంతోపాటు పరిసరప్రాంతాలు,కొందరు డీలర్లనుండి టన్నులకొద్దీ సేకరించిన రేషన్ బియ్యాన్ని గోదావరిఖని నుండి ఇందారం మధ్యలో గల రెండు రైస్ మిల్లులకు తరలిస్తాడు. సదరు మిల్లుల బాధ్యులు సిఎంఆర్ లు బాకీ ఉన్న దొంగ మిల్లర్లకు అమ్ముకుంటారు. ఇలా ప్రభుత్వం ఫ్రీగా సరఫరాచేసిన బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికే సిఎంఆర్ లుగా పెట్టడం అతిపెద్ద మోసం,నేరం కూడా. అయినా ఆపేవారు కరువయ్యారనేదానికి తరచూ రేషన్ బియ్యంతో పట్టుబడుతున్న పలు వాహనాలే సాక్ష్యాలు.

### మారని మంథని స్మగ్లర్

జిల్లాలోని మంథని పట్టణ పొలిమేర, పెద్దపల్లి రహదారి పక్కన గల పాత పెట్రోల్ బంకు సమీపంలో ఓ రేషన్ బియ్యం స్మగ్లర్ నాన్ స్టాప్ గా దందా సాగిస్తున్నాడు. దొడ్డు నుండి సన్నబియ్యంగా స్కీమ్ మారిన క్రమంలో ఓ రెండు నెలలు తాత్కాలిక విరామం ఇచ్చాడు.కానీ గత రెండు నెలల క్రితం ఈ స్మగ్లర్ దందాను మళ్లీ షురూ చేసినట్లు తెలిసింది.

ఏళ్లతరబడి బాహాటంగానే సాగుతున్న ఈ వ్యవహారం బాధ్యులందరికీ తెలుసు. తరలించేసమయంలో సొంత శాఖావాళ్లు అందుబాటులో ఉండరు,ఉన్నోళ్లు తమకేం నొప్పి అని చూసీచూడనట్లు వ్యవహరిస్తరు.ఇక స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందం స్పెషల్ ఆపరేషన్ చేసి పట్టుకుని సొంత శాఖకు ఎన్ని సార్లు అప్పగించినా పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోరు.ఇలా అయితే స్మగ్లింగ్ కు పర్మినెంట్ గా ఫుల్ స్టాప్ ఎలా పడుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### రౌడీ షీట్లు తెరిచి పీడీ యాక్టులు విధించాలి

ఇలా ఉండగా నేరం చేస్తూ ఎన్నిసార్లు పట్టుబడ్డా దాని వెనుక ఎవరెవరు ఉన్నారు. అమ్ముతున్న దెవరు, కొంటున్నదెవరనే లోతు విచారణ జరుపక పోవటంతోనే ఈ స్మగ్లర్లు లైట్ తీసుకుంటన్నారనే అభిప్రాయాలున్నాయి. కేవలం టెక్నిగ్ గా 6 ఏ కేసు చేయటం చేతులు దులుపుకోవటం అధికారులకు అలవాటుగా మారిందని, ఇదీ ఆర్గనైజ్ డ్ నేరమే కనుక పీడీ యాక్టు వంటి కఠిన చర్యలు ఒకరిద్దరిపై అమలుచెయ్యాలనే డిమాండ్ ఉ త్పన్నమవు తోంది.అప్పుడే ఒంట్లో భయం ఏర్పడి ఈ రేషన్ స్మగ్లింగ్ కు కాస్తయినా ఫుల్ స్టాప్ పడే చాన్సుందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# విద్యపై రాజీ లేదు

### అంతర్జాతీయ ప్రమాణాలతో..

### నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం

### బోనకల్‌లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు పరిశీలన


### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 19 (నినాదం):** మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పరిశీలించిన ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు. నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించిన ఉపముఖ్యమంత్రి. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని చెప్పారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని పరిశీలన చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని చెప్పారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 19 (నినాదం):** పాల ఉత్పత్తుల ద్వారా మధిర నియోజకవర్గం మహిళా సంఘాల సభ్యులు భారత దేశానికి ఆదర్శంగా నిలవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గ ఇందిరా మహిళ డైయిరీ లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమాన్ని బోనకల్ లోని శ్రీ షిరిడీ సాయి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఇందిరా మహిళా డైయిరీ తన చిరకాల వాంఛ అని, ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలో మధిర నియోజకవర్గంలోని 52,000 మహిళా సంఘాల సభ్యులకు రెండు గేదలు కొని వ్వాలని ఆరోజు భావించానన్నారు. అయితే అదే సమయంలో రాష్ట్ర విభజన జరగడం ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పదేళ్లపాటు ఈ పథకాన్ని పట్టించుకోక పోవడంతో అమలు చేయలేక పోయామన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పాటు వారు సమాజంలో పోటీపడి బతకాలని ఈ పథకాన్ని అమలులోకి తీసుకురావడంతో తన చిరకాల వాంఛ నెరవేరింది అన్నారు. ప్రతి మహిళకు రెండు గేదెలను ఇవ్వడంతో పాటు వాటిని కాపాడడానికి వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, గేదెలు ఉండటం కోసం కొట్టాలు మంజూరు చేయడంతో పాటు, సోలార్ ను కూడా మంజూరు చేస్తామన్నారు. రోజువారి కూలీలకు పనులకు వెళ్లే మహిళలు తాము గేదలు తీసుకుంటే వాటిని ఎవరు చూస్తారు గడ్డి ఎవరు వేస్తారు, దాన ఎవరు వేస్తారు అన్న భావన ఉండవచ్చని, అయితే అందుకోసం మీరు కూలి పనులకు వెళ్లినప్పటికిని గేదెలకు దానా గడ్డి సరఫరా చేయడం కోసం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని, వారే వచ్చి సరఫరా చేసేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం ఉపాధి కల్పిస్తున్న యువతకు ట్రాలీ ఆటోలు కూడా ఇప్పిస్తామన్నారు. ప్రతి మండలాన్ని మూడు భాగాలుగా విభజించి, ప్రతి 10 గ్రామాలను యూనిట్ గా ఏర్పాటు చేసి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా భూమి లేకున్నా కూడా గేదెలను మంజూరు చేస్తామని అన్నారు. భూమి ఉన్న నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేలా వారి పొలాలలో గడ్డిని పెంచిపించి గడ్డిని కూడా సరఫరా చేస్తామన్నారు. ప్రతి నెల గేదెలను వాటి ఆరోగ్యాన్ని పరీక్షించడం కోసం డాక్టర్లు వస్తారని అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. డాక్టర్లు గేదెల ఆరోగ్యాన్ని పరీక్షించడంతోపాటు గేద ఆరోగ్యం ఎలా ఉంది అనే రిపోర్టు కూడా రూపొందిస్తారని ఎన్ని లీటర్ల పాలు ఇస్తున్నాయని గుర్తిస్తారన్నారు. అదేవిధంగా ప్రతి గేదెకు సంబంధించి హెల్త్ కార్డును అందజేస్తామన్నారు. ప్రతి లబ్ధిదారుడు పాల ఉత్పత్తులు పెంచేలా చూడాలని కనీసం 10 లీటర్లకు పైగా రోజు విక్రయించుకునేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు.బోనకల్లు మండలంలోని ఇందిరా మహిళా శక్తి పాల పరిశ్రమను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ పరిశ్రమను అమూల్, విజయ డైరీ, హెరిటేజ్ పరిశ్రమల మాదిరిగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడి పాల ఉత్పత్తులు దేశవ్యాప్తంగా అమ్మేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. పాల ఉత్పత్తులను పెంచడం ద్వారా మదిర నియోజకవర్గ మహిళలు 1000 కోట్లు సంపాదించేలా చర్యలు తీసుకుంటామని ఈ విధంగా 5 ఏళ్లలో 5000 కోట్లు సంపాదించాలని ఆకాంక్షించారు. ఇందుకు రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం లో ప్రాథమిక పునాది పడిందని అన్నారు. ఈ ఏడాది 20 వేల మంది మహిళలకు గేదలను పంపిణీ చేస్తామని వచ్చే ఏడాది మరో 20 వేల మందికి, ఆ తర్వాత మిగిలిన 20వేల మందికి గేదెలను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డిప్యూటీ ఒక ఆశయం తో మధిర నియోజకవర్గంలో చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీ విజయవంతానికి దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. పశుసంవర్ధక, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలు కలిసికట్టుగా ప్రాజెక్టును విజయవంతం చేయాలన్నారు. గేదెల కొనుగోలు, పశు గ్రాసం, సంరక్షణ అన్నిటికీ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామన్నారు. గేదెలు లబ్ధిదారుల సమక్షంలో, లబ్ధిదారు ఆమోదంతో ఎలాంటి అవకతవకలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఇన్సూరెన్స్, ఆరోగ్య సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. ఎక్కడ ఎక్కువ రేట్ వస్తే, అక్కడే పాలు అమ్ముకోవాలన్నారు. బిఎంసివి ల ఏర్పాటుకు 2.20 కోట్లు మంజూరుచేసినట్లు, బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్లు అన్ని మండలాల్లోఏర్పాటుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.గేదెలు మావి, వీటి బాధ్యత మాది అని లబ్ధిదారు భావించాలన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాలకు యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరా మహిళా డెయిరీ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఉన్నతంగా ఎడగాలన్నారు. మొదటి బ్యాచ్ క్రింద 238 ఎస్సి లబ్ధిదారులకు గేదెలు విజయవంతంగా కొనుగోలు చేసి, పాల ఉత్పత్తి తో ఆర్థికంగా బలపడుతున్నందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ చందర్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి నిర్మాణం, సమాజ మార్పే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు**
**డా.అన్నదాన సుబ్రహ్మణ్యం**
**చేవెళ్లలో ఘనంగా**
**ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు**





**చేవెళ్ళ, అక్టోబర్ 19(నినాదం):** వ్యక్తి నిర్మాణం, సమాజ మార్పే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) లక్ష్యం అని డా. అన్నదాన సుబ్రహ్మణ్యం అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఆదివారం చేవెళ్ళ లో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదసంచలన్ కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల గ్రామ రచ్చబండ హనుమాన్ దేవాలయం దగ్గర ప్రారంభమై పురవీధులు గుండా.. రహదారిపై సాగి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గ్రౌండ్ వద్దకు చేరుకుంది. అనంతరం మైదానంలో నిర్వహించిన సార్వజనికోత్సవం ( సభ )లో ప్రధానవక్త గా తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు డా.అన్నదానం సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం అని తెలిపారు. 1925 లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తరిత శాఖలతో విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పని చేస్తుందని తెలిపారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తామని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయం పరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజుల్లో ఇంటింటికి జాగరణ చేపట్టబోతుందని తెలిపారు. దేశ అభివృద్ధి కొరకు పంచ పరివర్తన విషయాలైన సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, స్వదేశీ – స్వాభిమానం, పౌర విధుల ఆధారంగా స్వయంసేవకులు సంఘ కార్యాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. దేశం కోసం, ధర్మం కోసం కంకణ బద్ధులై పని చేస్తూ భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టేలా ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలనే భావన అందరిలో కలిగించాలని, కలసి పని చేసి ఉదారతను చాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, చేవెళ్ల ఆర్ఎస్ఎస్ ఖండా సంఘచాలక్ బిల్లపాటి కృష్ణారెడ్డి, చిరుమని మైపాల్ రెడ్డి, సంబ మల్లేష్, కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి, మద్దెల సురేందర్, వడ్డే సాయిరాం, డాక్టర్ మల్గారి వైభవరెడ్డి, అత్తెల్లి అనంతరెడ్డి, దేవర పాండురంగారెడ్డి, చిలుకూరి శ్రీనివాస్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

# పెద్దగూడెంలో త్రైత సిద్ధాంతం భగవద్గీత ప్రచారం



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 19 (నినాదం) :** త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్తకోట కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి మండల ంలోని పెద్దగూడెం గ్రామంలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంతం భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్నితో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడనే గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగిస్తారని అన్నారు. శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉందనే గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగిస్తారని చెప్పారు. మనం నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి గుర్తుగా ఉందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. దీపాలు వెలిగించే దీపావళి పండుగలో నిజమైన రహస్యం అర్థం తెలుసుకుని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయంగా మారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్తకోట కమిటీ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, పురుషోత్తం, నరేందర్, లోకేష్, మాసన్న, రామచంద్రయ్య, గణేష, బాలకృష్ణ, శైలజ, జ్యోతి, మంజుల, ఈశ్వరి, హేమలత, కృష్ణ కాంత్ పాల్గొన్నారు

# పాల ఉత్పత్తులతో మహిళలు
# దేశానికి ఆదర్శంగా నిలవాలి

**ఇందిరా మహిళా డైయిరీ**
**నా చిరకాల వాంఛ**
**పథకం అమలుతో పదేళ్ల**
**నా కల నెరవేరింది**
**పాల ఉత్పత్తులతో సంవత్సరానికి**
**1000 కోట్లు**
**మధిర నియోజకవర్గం మహిళలు సంపాదించేలా చర్యలు**
**త్వరలో బోనకల్లు మండలంలో ఇందిరా**
**మహిళ డైయిరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**





**ఖమ్మం, అక్టోబర్ 19(నినాదం):** పాల ఉత్పత్తుల ద్వారా మధిర నియోజకవర్గం మహిళా సంఘాల సభ్యులు భారత దేశానికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గం లో ఇందిరా మహిళ డైయిరీ లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయి రీ తన చిరకాల వాంఛ అని, ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలో మధిర నియోజకవర్గంలోని 52,000 మహిళా సంఘాల సభ్యులకు రెండు గేదలు కొని వ్వాలని ఆరోజు భావించానన్నారు. అయితే అదే సమయంలో రాష్ట్ర విభజన జరగడం ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పదేళ్లపాటు ఈ పథకాన్ని పట్టించుకోకపోవడంతో అమలు చేయలేకపోయామన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గం లో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పాటు వారు సమాజంలో పోటీపడి బతకాలని ఈ పథకాన్ని అమలులోకి తీసుకురావడంతో తన చిరకాల వాంఛ నెరవేరింది అన్నారు. ప్రతి మహిళకు రెండు గేదెలను ఇవ్వడంతో పాటు వాటిని కాపాడడానికి వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, గేదెలు ఉండటం కోసం కొట్టాలు మంజూరు చేయడంతో పాటు, సోలార్ ను కూడా మంజూరు చేస్తామన్నారు. రోజువారి కూలీలకు పనులకు వెళ్లే మహిళలు తాము గేదలు తీసుకుంటే వాటిని ఎవరు చూస్తారు గడ్డి ఎవరు వేస్తారు, దాన ఎవరు వేస్తారు అన్న భావన ఉండవచ్చుని, అయితే అందుకోసం మీరు కూలి పనులకు వెళ్లినప్పటికిని గేదెలకు దానా గడ్డి సరఫరా చేయడం కోసం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని, వారే వచ్చి సరఫరా చేసేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం ఉపాధి కల్పిస్తున్న యువతకు ట్రాలీ ఆటోలు కూడా ఇప్పిస్తామన్నారు. ప్రతి మండలాన్ని మూడు భాగాలుగా విభజించి, ప్రతి 10 గ్రామాలను యూనిట్గా ఏర్పాటు చేసి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా భూమి లేకున్నా కూడా గేదెలను మంజూరు చేస్తామని అన్నారు. భూమి ఉన్న నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేలా వారి పొలాలలో గడ్డిని పెంచిపించి గడ్డిని కూడా సరఫరా చేస్తామన్నారు. ప్రతి నెల గేదెలను వాటి ఆరోగ్యాన్ని పరీక్షించడం కోసం డాక్టర్లు వస్తారని అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. డాక్టర్లు గేదెల ఆరోగ్యాన్ని పరీక్షించడంతోపాటు గేద ఆరోగ్యం ఎలా ఉంది అనే రిపోర్టు కూడా రూపొందిస్తారని ఎన్ని లీటర్ల పాలు ఇస్తున్నాయని గుర్తిస్తారన్నారు. అదేవిధంగా ప్రతి గేదెకు సంబంధించి హెల్త్ కార్డును అందజేస్తామన్నారు. ప్రతి లబ్ధిదారుడు పాల ఉత్పంతులు పెంచేలా చూడాలని కనీసం 10 లీటర్లకు పైగా రోజు విక్రయించుకునేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోనకల్లు మండలంలోని ఇందిరా మహిళా శక్తి పాల పరిశ్రమను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ పరిశ్రమను అమూల్,విజయ డైరీ, హెరిటేజ్ పరిశ్రమల మాదిరిగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడి పాల ఉత్పత్తులు దేశవ్యాప్తంగా అమ్మేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. పాల ఉత్పత్తులను పెంచడం ద్వారా మదిర నియోజకవర్గ మహిళలు 1000 కోట్లు సంపాదించేలా చర్యలు తీసుకుంటామని ఈ విధంగా 5 ఏళ్లలో 5000 కోట్లు సంపాదించాలని ఆకాంక్షించారు. ఇందుకు రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం లో ప్రాథమిక పునాది పడిందని అన్నారు. ఈ ఏడాది 20 వేల మంది మహిళలకు గేదలను పంపిణీ చేస్తామని వచ్చే ఏడాది మరో 20 వేల మందికి, ఆ తర్వాత మిగిలిన 20వేల మందికి గేదెలను పంపిణీ చేస్తామన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**చేవెళ్ల మండలం బస్తేపూర్లో ఘటన**



**చేవెళ్ల, అక్టోబర్19(నినాదం):** ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి యువకుడు మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం పులుసు మామిడి గ్రామానికి చెందిన మహమ్మద్ జహంగీర్ తండ్రి యూసఫ్ 26, చేవెళ్ల టౌన్ కు చెందిన మహమ్మద్ జహంగీర్ తండ్రి హైమత్ ఆలీ బొలెరో వాహనంలో క్లనర్ గా పనిచేస్తున్నాడు. కోతిమీరు బిజినెస్ చేస్తున్నా ఓనర్ మహమ్మద్ జహంగీర్ బస్తేపూర్ గ్రామంకు చెందిన అమ్మా రెడ్డి పొలంలో కోతిమీర,కత్తిరించి బాక్స్ లో లోడ్ చేసిన అనంతరం బొలెరో టాప్ పై కవర్ కప్పుతుండగా పైన ఉన్న కరెంటు తీగలకు క్లినర్ జహంగీర్ చేతులు తగిలిగా షాక్కు తగిలి కిందపడిపోయాడు.ఇది గమనించిన డ్రైవర్ జాంగిర్ బాధితున్ని చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. డ్యూటీ డాక్టర్ పరీక్షలు నిర్వహించగా అప్పటికే మృతి చెందారని నిర్ధారించారు. విషయంపై జహంగీర్ తండ్రి యూసుఫ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## జవహర్నగర్లో దంచికొట్టిన వర్షం



**జవహర్నగర్, అక్టోబర్ 19 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయంత్రం భారీ వర్షం దంచి కొట్టింది. కార్పొరేషన్ పరిధిలో ప్రజలు వ్యాపారులు దీపావళి సందడిలో నిమగ్నమైన వ్యాపారులకు టపాసులు అమ్మే టోకు వ్యాపారులకు ఈ వర్షం తీవ్ర ఇబ్బందులు కలిగించింది. బాలాజీ నగర్, సంతోష్ నగర్ ,మోహన్ రావు కాలనీ, వికలాంగుల కాలనీ, చెన్నాపూర్, అంబేద్కర్ నగర్, కేఎన్ఆర్ కాలనీ ,బజరంగ్ కాలనీ, తదితర ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా విరామం ఇచ్చిన వర్షం మళ్లీ ఎడతెరిపి లేకుండా పడింది. దీంతో వాహనదారులు హఠాత్తుగా పడిన వర్షంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## ఘనంగా తోటకూర యాదవ్ జన్మదిన వేడుకలు



**కీసర, అక్టోబర్ 19, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర యాదవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకటరెడ్డి, పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నం రాజు సుమిత్ర సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిళ్ళ కృష్ణ యాదవ్, మాదిరెడ్డి రాజిరెడ్డి, మామిడాల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఎంపీ కానుక



**వికారాబాద్, అక్టోబర్ 19(నినాదం):** చేవెళ్ళ ఎంపీ కొండా విశవేశ్వర్ రెడ్డి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు దీపావళి కానుకను పార్టీ నాయకుల చేత ఆదివారం కలెక్టర్‌కు పంపించారు. ఈ నేపథ్యంలో నాయకులు ఆయనకు అందజేశారు.

## కాప్రా మండల తహసీల్దార్‌ను కొనసాగించాలి




**కాప్రా, అక్టోబర్ 19 (నినాదం):** కాప్రా తహసిల్దార్ సుచరితను బదిలీ చేయకుండా ఇక్కడే యథావిధిగా కొనసాగించాలని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కోరారు. ఈ మేరకు ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ ను కోరారు. కాప్రా, జవహర్ నగర్ పరిధిలో ఎన్నో ప్రభుత్వ భూములు ఉన్నాయని తెలిపారు. ఇక్కడి ప్రభుత్వ భూముల పరిరక్షణకు తహసిల్దార్‌గా సుచరిత సమర్థవంతంగా చర్యలు తీసుకున్నారని అన్నారు. కాప్రా, జవహర్‌నగర్ ప్రభుత్వ భూములలో వెలుస్తున్న అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతూ భూకబ్జాదారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన అధికారిని బదిలీ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మండల పరిధిలో ప్రభుత్వ భూములు గుర్తిస్తూ కబ్జా దారుల నుండి విముక్తి కలిగిస్తూ ప్రభుత్వ సూచిక బోర్డులు ఏర్పాటు చేసి కంచవేస్తూ ముందుకు సాగుతున్న క్రమంలో బదిలీ చేయడం ఏమిటన్నారు. ఈ విషయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సుచరితను కాప్రా తహసిల్దార్‌గా కొనసాగించాలని ఆయన కోరారు.

# వైరాలో పుట్టి, పెరిగి, రాజకీయ జీవితం ప్రారంభించా..

**100 కోట్లతో వైరా చెరువుకు గోదావరి నీళ్లు**
**వైరా, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గం నీళ్లు పారించేందుకు నిధులు విడుదల చేస్తున్నాం**
**బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేశాం**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**





**ఖమ్మం, అక్టోబర్ 19(నినాదం):** వైరా పట్టణంతో తనకు విడదీయరాని సంబంధం ఉంది తాను ఇక్కడే పుట్టి పెరిగి రాజకీయ జీవితం ప్రారంభించానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం వైరా పట్టణంలో వివిధ పార్టీల నుంచి 500 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. వైరా పట్టణం అనాదిగా కాంగ్రెస్ కంచుకోట, పరిసర గ్రామాల్లో వివిధ పార్టీలు ఉన్నప్పటికీ వైరా పట్టణంలో మాత్రం కాంగ్రెస్ జెండాను నిటారుగా నిలబెట్టారని ఆ పార్టీ జెండాను పేపర్ లాడించారని డిప్యూటీ సీఎం గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కావాలని గత శాసనసభ ఎన్నికల్లో రాందాస్ నాయకులు గెలిపించి పంపించారు మీ అంజనాల మేరకు కనీ వినయ్ ఎరగని రీతిలో ప్రజా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది అన్నారు. సామాజికంగా ఒక పరివర్తన తీసుకువచ్చేందుకు ఐదు ఆరు మంది యువకులం కలిసి వైరా కేంద్రంలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించామన్నారు. దుర్గాప్రసాద్, నాయుడు సత్యం, నూతి సత్యనారాయణ, పుల్లయ్య చౌదరిల తో కలిసి స్థానిక యువతను పోగేసి కాంగ్రెస్ జెండాను పేపర్ లాడించడం కోసం పెద్ద ఎత్తున పునాదులు నిర్మించాం అన్నారు. తాను ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా చీఫ్ విప్ గా ఉప సభాపతిగా రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా సీఎల్పీ నేతగా ఈరోజు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పనిచేయడం మీ అందరి ఆశీస్సులతోనే సాధ్యమైందని చెప్పడంలో తనకు ఎటువంటి సందేహం లేదని అన్నారు. వైరా నియోజకవర్గ ప్రాంతం అంతా వ్యవసాయ రంగంపై ఆధారపడింది ఆనాడు తాము చేపట్టిన కార్యక్రమాలు తలుచుకుంటే అనేక ఆలోచనలు కలుగుతున్నాయి అన్నారు. పొలాలు ఎండిపోతుంటే భయము బెదురు లేకుండా సత్యాగ్రహం చేపట్టి వైరా చెరువు గేట్లను ఎత్తి పొలాలకు నీళ్లు పారించాం అన్నారు.

ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య బుద్ధులు నేర్పాలని ఆలోచనతో ప్రతి తరగతి గదులను విసిట్ చేశామని చెట్లను పెంచామని స్వాతంత్ర సమరయోధుల గాథలు వృధాగా పోకూడదని ఆలోచనతో వారందరికీ సన్మానాలు చేసిన ఆనాటి కార్యక్రమాలను డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఆరాడు రాజకీయ హింసలను తట్టుకొని ఈ స్థాయికి చేరుకున్నామంటే ఈ ప్రాంత ప్రజల, నాయకుల ప్రోత్సాహం మరవలేనిది అన్నారు. ఆరోజు రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన ఏ ఒక్కరు కూడా వెనుకడుగు వేయలేదని దుర్గాప్రసాద్ వైరా సర్పంచ్ గా ఆ తర్వాత గ్రంథాలయ చైర్మన్ గా ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ కోసం 42 పోలీసు కేసులు మీద వేసుకొని ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకున్న నాయుడు సత్యం , నూతి సత్యనారాయణ ప్రస్తుతం పిసిసి ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు దొడ్డ పుల్లయ్య చౌదరి వైరా రిజర్వాయర్ చైర్మన్ గా ఉన్నారని వివరించారు. నిత్యం కృషి చేస్తే కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తుంది అని చెప్పడానికి ఈ ఉదాహరణలు వివరించినట్టు తెలిపారు. దేశం రాష్ట్రం సౌఖ్యంగా ఉండాలంటే అన్ని వర్గాలు ప్రయోజనం పొందాలంటే కాంగ్రెస్ ద్వారానే సాధ్యం అన్నారు. ఆనాడు జలగం వెంగళరావు శీలం సిద్ధారెడ్డి వారసులుగా బుర్ర భద్రయ్య బోసు గారు కాంగ్రెస్ ను నిలబెట్టారని తెలిపారు. వైరా పట్టణం నలుమూలల పేదలకు ఇళ్లు ఉన్నాయి అంటే అది కాంగ్రెస్ పార్టీ పుణ్యమే అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఒక రాజకీయ పార్టీ అధికారంలో ఉండగా కొద్ది మంది కాంగ్రెస్ నాయకులు పార్టీని వదిలిపోతే మిగిలిన నాయకులు కాంగ్రెస్ ను వీడకుండా జెండా పట్టుకుని కొట్లాడంతో ప్రజల ఆశీర్వాదంతో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారం సాధించింది అన్నారు. 10 సంవత్సరాలు కష్టపడి నిలబడి కొట్లాడిన ప్రతి కార్యకర్త నాయకుడిని కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంటుంది పాత కొత్త నాయకులను కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తాం అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మహిళలకు ఉచిత బస్సు రవాణా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ఎకరాకు 6000 చొప్పున తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా. గత 10 సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు గ్రూప్ వన్ గ్రూప్ టు ఉద్యోగ నియామకాలు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అయ్యాయి అన్నారు. ధరణి పేరుతో వచ్చిన చట్టాన్ని బంగాళాఖాతంలో వేసి భూభారతిని తీసుకువచ్చాం, గత ప్రభుత్వ కాలంలో జీతాలు సకాలంలో పడక ప్రభుత్వ ఉద్యోగులు నెలవారి వాయిదాలు చెల్లించలేక ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటే తాము అధికారంలోకి రాగానే ప్రతినెలా ఒకటో తారీకు ఉన్నాయి జీతాలు చెల్లిస్తున్నాం అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చెల్లించాల్సిన బకాయిలను గత ప్రభుత్వం చెల్లించకపోతే 25 వేల మంది విద్యార్థులకు సంబంధించిన బకాయిలను తమ ప్రభుత్వం ఒకేసారి క్లియర్ చేసింది అన్నారు. మన బిడ్డలు ప్రపంచంతో పోటీపడేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మిస్తున్నాం అన్నారు. 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో ఒక్కో పాఠశాల నిర్మిస్తున్నాం ఇందులో భాగంగా వైరా నియోజకవర్గానికి ఒక పాఠశాలను మంజూరు చేశాం త్వరలో భూమి పూజ చేస్తాం అన్నారు. వైరా పట్టణంలో పాలిటెక్నిక్ కళాశాల, 100 పడకల ఆసుపత్రి, మూడు రోజుల క్రితం వైరా పట్టణ అభివృద్ధికి 15 కోట్లు కేటాయించాం అన్నారు. వైరా పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంజూరు చేయాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరారు వాటిని పరిశీలించి మంజూరు చేయిస్తాం అన్నారు. స్థానిక యువతకు స్కిల్స్ నేర్పించడం కోసం ఐటిఐను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా మార్చాం. పాలిటెక్ కళాశాల మంజూరు చేసాం అన్నారు. వైరా ప్రాజెక్టు అద్భుతమైన టూరిజం ప్రాజెక్టుగా తీర్చిదిద్దబోతున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వైరా చెరువు మొదటి దశ కుడి ఎడమ కాలువ పనులను పూర్తి చేశాం పదేళ్ల తర్వాత తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంలోని రెండవ దశ పనులకు మంజూరు చేశామన్నారు. రాజు లింక్ కెనాల్ కు 100 కోట్లు కేటాయించి వైరా చెరువులోకి గోదావరి నీళ్లు తీసుకువస్తున్నాం అన్నారు. పోయిరా సత్తుపల్లి పాలేరు నియోజకవర్గాలకు గోదావరి జిల్లాలను మళ్లించేందుకు ఆర్థిక మంత్రిగా ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. రేపు వరం నుంచి గన్నవరం వరకు 20 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు పనులు మంజూరు చేసినట్టు వివరించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాం మళ్లీ ఈ పది సంవత్సరాల తర్వాత పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నాం అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున ఖర్చు చేస్తున్నాం ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున నిర్మిస్తున్నాం ఈ కార్యక్రమం ఆశామాషిదీ కాదు అన్నారు. రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల మాదిరిగానే వైరా నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధికి నిరంతరం పనిచేస్తాం అని తెలిపారు. అందరూ ఐకమత్యంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని నిలబెట్టాలి అని తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.



## అందరి జీవితాల్లో దీపావళి కాంతులు నిండాలి

**ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్**



**భద్రాద్రి కొత్తగూడెం (ప్రతినిధి, అక్టోబర్19(నినాదం):** ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని, అందరి జీవితాల్లో దీపావళి వెలుగులు ప్రకాశించాలని ఆర్య వైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా హరితదీపావళి జరుపుకోవాలని ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ పిలుపునిచ్చారు. ఈ వేడుకలు కుటుంబం సమేతంగా రెట్టింపు ఉత్సాహంతో జరుపుకోవాలని కోరారు.

## కాంగ్రెస్‌కు ఓడిపోతామనే భయం

**మాజీ ఎంపీటీసీ బజ్జూరి రారెడ్డి**



**పాలేరు అక్టోబర్.19( నినాదం):** కూసుమంచి మండలంలోని మీ స్థానిక రాజకీయాల వలన గ్రామపంచాయతీలకు రావలసిన కేంద్ర ప్రభుత్వ నిధులు కోట్లల్లో మురిగిపోతున్నాయి. గ్రామాలు మురికి కూపంలో మగ్గిపోతున్నాయి. అన్ని శుక్రవారం తమ స్వగ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బజ్జూరి రారెడ్డి. 67% రిజర్వేషన్లు అమలు కావని అందరికీ తెలుసు, తెలిసి కూడా ఈ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నట్టేట ముంచుతుంది.6 గ్యారెంటీలు మోసమే, ఇది ఏడో గ్యారెంటీగా అతిపెద్ద మోసం నమ్మకద్రోహం కూడా.దీని గురించి బీసీ సమాజం మొత్తం ఆలోచించాలి. 42% రిజర్వేషన్లు అని చెప్పి ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ సమాజం మొత్తానికి నమ్మకద్రోహం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో మాత్రమే రిజర్వేషన్లు గుర్తిస్తున్నాయా, విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలలో బహుజనులు గుర్తుకురారా. ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో మాత్రమే రిజర్వేషన్లు.. ముఖ్య మంత్రులు ప్రధాన మంత్రుల రిజర్వేషన్ల గురించి ఎందుకు ఆలోచించరు ఏదీ. వీటికి కూడా రిజర్వేషన్లు అమలు చేసి రొటేషన్ పద్ధతులు ఎన్నుకోవాలి అప్పుడు మాత్రమే బహుజనులకు నిజమైన రాజ్యాధికారం వస్తుంది. అంతేగాని కులాల పేరుతో మతాల పేరుతో ప్రజలను మానసికంగా, రాజకీయంగా దెబ్బ కొట్టకండి. దయచేసి ఏ రిజర్వేషన్ ప్రకారం అయినా ఎన్నికలు నిర్వహించండి గ్రామాలకు రావాల్సిన కేంద్ర ప్రభుత్వ నిధులను మురగనివ్వకండి.ఇది ఒక రాజకీయవేత్తగా మరియు సామాజిక వేత్తగా అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపము మాత్రమే దయచేసి ఆలోచించి గమనించగలరు మండలంలోని నరసింహులగూడెం గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ మండల పార్టీ సీనియర్ నాయకులు మీ బజ్జూరి రారెడ్డి సామాజిక కార్యకర్తలు ఓ ప్రకటనలో తెలియజేశారు.

## విజయభాస్కర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు



**ఖమ్మం, అక్టోబర్ 19(నినాదం):** బి రెడ్డి నాగచందర్ రెడ్డి సోదరుడు విజయ్ భాస్కర్ రెడ్డి ఆర్థిక దేహానికి నాయకులు నివాళులర్పించారు. ఆదివారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని పుట్టకోట గ్రామంలోఖమ్మం టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి సోదరుడు బీరెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియలు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,అమరగాని వెంకన్న,యూత్ అధ్యక్షులు దేవభక్తిని కిషోర్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,ప్రచార కార్యదర్శి షకీనా,ఉస్మాన్,రాజు గౌడ్,అశోక్,రవి,రామారావు,శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికే కోల్ మైన్‌ను సందర్శించిన డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్)



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్19 (నినాదం):** డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని వికేకోల్ మైన్‌ను ఆదివారం సందర్శించారు. వికే కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్‌క్యాస్ట్‌లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు. అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్కు అనుకున్న సమయంలోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో, హాలర్‌రోడ్‌పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారు లకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీ క్షించారు. ఈ సందర్శన సందర్భంగా, కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి, డిస్పాచ్ వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు వికే కోల్ మైన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీ రమేష్, మేనేజర్ రామచంద్ర మురళి, శోధ ఓబీ కాంట్రాక్ట్ మేనేజర్ కిషోర్ మరియు ఇతర సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరం గ్రాండ్ సక్సెస్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్19(నినాదం):** భద్రాచలం పట్టణంలోని కొత్త కాలనీలో లయన్స్ క్లబ్ - వికాస్ తరంగణి భద్రాచలం శాఖ వారు చేపట్టిన మెగా వైద్య శిబిరం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీజన్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నటువంటి కొత్త కాలనీ అశోక్ నగర్ కాలనీ ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ పి రాజశేఖర్ పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ అక్కినేని లోకేష్ జనరల్ వైద్య నిపుణులు, డాక్టర్ శ్రీక్రాంతి మహిళా వైద్య నిపుణులు, డాక్టర్ తేజస్విని జనరల్ వైద్య నిపుణులు వైద్య శిబిరంలో పాల్గొని వారి సేవలను అందించారు. కొత్త కాలనీ అశోక్ నగర్ కాలనీ ప్రజలు ఈ క్యాంపులో జనరల్ సమస్యల తో ఇతర వ్యాధులతో వారికి ఉన్న సమస్యలను ఈ డాక్టర్స్ దృష్టికి తీసుకొచ్చి ఉచిత మందులు, సలహాలు సూచనలు పొందారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కమల రాజశేఖర్ కార్యదర్శి సిద్ధారెడ్డి, వికాస తరంగణి అధ్యక్షులు వెంకటాచారి, లయన్స్ క్లబ్ సభ్యులు, వికాస తరంగణి సభ్యులు వారి సేవలను అందించారు.



## చెన్నారావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



**దమ్మపేట, అక్టోబర్ 19(నినాదం):** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దగ్గర బంధువు అయినా తుమ్మల చెన్నారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వారి నివాసానికి వెళ్లి చెన్నారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట దమ్మపేట సీనియర్ నాయకులు ఆలపాటి ప్రసాద్, మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, యువ నాయకులు కాసాని నాగప్రసాద్, కె వి సత్యనారాయణలతోపాటు సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, విద్యాసంస్థల అధినేత చలసాని సాంబశివరావు, తదితరులు ఉన్నారు.

## నిర్మాణంలో ఎక్కడా రాజీ పడొద్దు

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**







**మధిర, అక్టోబర్ 19 (నినాదం):** మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు. నిర్మాణంలో ఎక్కొడా రాజీ పడవద్దని అధికారులకు ఉపముఖ్య మంత్రి సూచించారు యంగ్ ఇండియా స్కూలును అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారుల పై అధికారులతో మల్లు బట్టి విక్రమార్క. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని, అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు.

నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో ఎక్కడా రాజీ పడద్దు అని చెప్పారు నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను, కన్స్ట్రక్షన్ ప్లానుని పరిశీలనచేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలియ తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని చెప్పారు తెలంగాణ బిడ్డ లకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడా రాజీ పడబోదని ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## బానాత్ కోట్యానాయక్ దంపతులకు నేల జీతం ఆర్థికసాయం



**పాలేరు అక్టోబర్.19( నినాదం):** కూసుమంచి మండలంలోని గోరిల్లాపాడుతండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఇద్దరి విద్యా వాలంటీర్లను జీతాలు లేక బాధపడుతున్న విద్య వాలంటీర్లకు,గోరిల్లాపాడుతండా ప్రభుత్వ పాఠశాలలో యూఎస్ఏ బానోత్ కోట్యా నాయక్ సత్యా దంపతులు విద్యా వాలంటీర్లకు సెప్టెంబర్ నెల జీతం ఆర్థిక సహాయంగా అందించారు ఈ కార్యక్రమములో యూఎస్ఏ,బానోత్ సత్య కోట్య నాయక్ దంపతులను సన్మానించడం జరిగింది బానోత్ కోట్య నాయక్ పాఠశాలకు ఒక బీరువా బహుమతి అందించారు స్కూల్ అవసరాల కోసం.మరియు ఇద్దరు వాలంటీర్లకు సెప్టెంబర్ నెల జీతం ఇవ్వగా స్కూల్లో చదువుతున్న పిల్లలకు ఉపాధ్యాయులు ఎంతో అవసరమని సరిగా స్కూల్లో టీచర్లు ఉపాధ్యాయులు లేక పిల్లలు అవస్తులు పడుతున్నారని స్కూల్ కు అభివృద్ధి కొరకు ఎలాంటి సహాయం కావాలన్న మేము చేస్తామని బానోత్ సత్య కోట్యా నాయక్ దంపతుల మాటకు గ్రామస్తులు సహకరిస్తామని గ్రామ ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ తండా ప్రజలందరికీ ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బానోతు లచ్చాయ్య రెడ్డి నాయక్,తేజవత్ మంచా నాయక్, బానోత్ బాసూ నాయక్, తేజవత్ భాస్కర్ నాయక్, గూగులోత్ రాజేష్, బానోత్ ఉపేందర్ ,గూగులోత్ బాబు నాయక్, బానోత్ రాగు నాయక్, తేజావత్ శ్రీను నాయక్, బానోత్ బాలాజీ నాయక్,బానోత్ కరంచంద్, బానోత్ గణేష్, తేజావత్ రమేష్ నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, తేజవత్ గోపీ, హలవత్ నవీన్, తేజావత్ యువన్, తేజావత్ గోపీచంద్ మరియు గొరిల్లాపాడుతండా గ్రామ స్కూల్ ప్రధానోపాధ్యులు మరియు స్కూల్ సిబ్బంది గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## హైదరాబాద్ తర్వాత ఖమ్మంలోనే రియల్ వ్యాపారం ముందంజు

**ప్రజల నమ్మకాన్ని పొందే విధంగా వ్యాపారం చేయండి**

**శ్రీనిధి ఎంక్లేవ్ నూతన వెంచర్ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్. రాయల**



ఖమ్మం, అక్టోబర్19(నినాదం): తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత ఖమ్మం జిల్లాలోని రియల్ వ్యాపారం ముందంజలో ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలో ని సప్తపది ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన శ్రీనిధి ఎంక్లేవ్ వారి నూతన వెంచర్ నక్షత్ర టౌన్షిప్ బ్రోచర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని పొందే విధంగా ఏ వ్యాపారం చేసిన వారికి విజయం చేకూర్తుందని అన్నారు. సొంతింటి కల అందరికీ ఉంటుందని, ముఖ్యంగా మధ్య తరగతి వారు సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ప్రతి పైసా కష్టపడి సంపాదించి దాచుకుంటారని, అలాంటివారు మీలాంటి వెంచర్ల యజమానుల దగ్గర కావలసిన భూమిని కొనుగోలు చేస్తారని అన్నారు. అలాంటి వారికి ఎలాంటి తప్పిదలు లేకుండా భూమి అమ్మకాలు సాగించాలని అన్నారు. అలాంటి మధ్యతరగతి కుటుంబాలే మీ వ్యాపారాల గురించి మరో పదిమందికి చెప్తారని, ఈ విషయం గుర్తుపెట్టుకొని న్యాయబద్ధంగా భూములు అమ్మకాలు సాధించాలని అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గిడ్డంగి సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వర రావు , మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావుల తో కలిసి నూతన ప్రచురణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి జగన్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వందేళ్ళ ఉత్సవం అట్టహాసంగా జరుపుకుందాం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్19(నినాదం):** ఖమ్మం కేంద్రంగా జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను అట్టహాసంగా జరుపుకుందామని, డిసెంబర్ 26న ఖమ్మం గుమ్మం ఎరుపెక్కాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె సారయ్య అధ్యక్షతన పాల్వంచ కేంద్రంగా జిల్లా కార్యవర్గం కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా కూనంనేని హాజరైన మాట్లాడారు. శత వసంత ఉత్సవాలకు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు తరలిరాను న్నారని తెలిపారు. ఖమ్మం వేదికగా జరిగే ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఇందుకోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని చెప్పారు. సిపిఐ పోరాటాలను ఉద్యమాలను ప్రజ ల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ చరిత్రను వివరించాలని సూచించారు. కమ్యూనిస్టుల పని అయిపో యింది అని అంటున్న వారి నోళ్లు మూతపడేలా ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ వేడుక ఉండబోతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు రాజ్యాలు వస్తున్నాయని, ప్రజలు పాలకులు సైతం కమ్యూనిస్టులను కోరుకుంటున్నారని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ముందుకు సాగితే రాజ్యాధికారం చేపడతామని అన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కులాలు, మతాల పేరుతో ప్రజలను విడదీస్తూ రాజకీయపబ్బం గడుపుకుంటుందని, ప్రశ్నించే వారిని జైల్లకు పంపుతూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఆపరేషన్ కగార్ పేరుతో 2025 మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టు పార్టీ లేకుండా చేస్తామని బిజెపి ప్రభుత్వం నరహత్యలకు పాల్పడుతోందని, పరిస్థితులకు అనుగుణంగా మావోయిస్టు అగ్రనేతలు తుపాకులు అప్పగించి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ ఉద్యమ స్వరూపాన్ని మార్చి ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తామని మావోయిస్టు అగ్రనేతలు చెప్పటం విశేషమని, కమ్యూనిస్టు పార్టీలు అంతా ఏకమై ప్రజా సంటక పాలకుల చేతుల నుండి అధికారాన్ని చేజిక్కించుకునేందుకుపనిచేయాల్సిన అవసరం ఆసన్నమైందని చెప్పారు. శతవసంతాల ముగింపు సభ వేదికగా కమ్యూనిస్టు పార్టీ మరింత పురోగమన దిశగా ముందుకు సాగాలని, యువత పెద్ద ఎత్తున రాజకీయాలకు వచ్చి నూతన శకానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే సమ సమాజ స్థాపన జరుగుతుందని చెప్పారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా జిల్లా రాజకీయ పరిస్థితులను వివరించి శత వసంత ఉత్సవాల జయప్రదంకోసం లక్ష్యాలను సభ్యులకు నిర్దేశించారు. సిపిఐ నూరేళ్ల ముగింపు ఉత్సవం విశేషాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, వై ఉదయ్ భాస్కర్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, రావులపల్లి రవికుమార్, చంద్ర నరేంద్రకుమార్, జి వీరస్వామి, కమటం వెంకటేశ్వర రావు, రేసు ఎల్లయ్య, దేవరకొండ శంకర్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్య దాస్రు, బంధం నాగయ్య, ఉప్పు శెట్టి రాహుల్, ఎస్ కె ఫహీం, మండల పట్టణ కార్యదర్శులు జిల్లా సమితి సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నియోజకవర్గ ప్రజలకు దీపావళి**

## శుభాకాంక్షలు ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, అక్టోబర్ 19(నినాదం):** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని దీపావళి నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కోటికాంతులు నింపాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడుపై మంచి, దుష్ట శకులపై దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషాలతో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. బాణాసంచా కాల్చేసమయంలో అప్రమత్తంగాఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేట ప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతో పాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హానికలిగించే టపాసులు ఉపయోగిం చకుండా హరిత దీపావళి జరు పుకోవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపు నిచ్చారు.

## రాజన్నను దర్శించుకున్న పీఠాధిపతి



**వేములవాడ, అక్టోబర్ 19(నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామివారిని శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి దర్శించుకున్నారు. ధర్మ విజయ యాత్రలో భాగం గా రాజన్న ఆలయానికి చేరుకున్న స్వామి వారికి ఆలయఅర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.స్వామివారికి కోడెమొక్కు చెల్లించుకున్నఅనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలుచేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఈవో రమాదేవి స్వామివారికి స్వామివారి ప్రసాదం, ఫలాలు అందించగా అనుగ్రహ భాషణం చేశారు.



## శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్పలకు అన్నదానం



**ఖమ్మం, అక్టోబర్ 19(నినాదం ):** శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు ఘనంగా అన్నదానం నిర్వహించారు. ఆదివారం అయ్యప్ప మాల ధరించి 41 రోజులపాటు దీక్ష చేపడుతున్న అయ్యప్ప స్వాములకు వెంకటేశ్వర స్వామి ఆల యంలో నిత్యం అన్నదానం నిర్వహిస్తు న్నారు. దీనిలో భాగంగా దాతలు అయిన (మల్లంపాటి రవి, శైలజ, (త్రివేణు, పృధ్వి) మల్లంపాటి కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మహాగొప్పతనం, అదేవిధంగా మాల దరించిన అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించడం మాకు దేవుడిచ్చిన వరమని అన్నారు. అనంతరం



ఆలయ నిరాహాకులు మాట్లాడుతూ శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నవంబర్ 17 వరకు అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పా టు చేయడం



జరుగుతుందని అన్నారు.అన్నదానం చేయుటకు ముందుకు వచ్చే దాతలు ఆలయ కమిటీ సభ్యులును కలవాలని ఆలయ కమిటీలు సభ్యులు తెలిపారు.

## సెంటర్ లైటింగ్ వ్యవస్థ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మణుగూరు అక్టోబర్ 19 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణ సుందరీకరణ వ్యవస్థలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో 25 లక్షల రూపాయల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ సుందరీకరణ పనులకు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. లైటింగ్ వ్యవస్థతోపాటు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ పై మొక్కలు నా టే పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మణుగూరు పట్టణంలో సుందరీకరణ కోసం సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను సరిగ్గా నిర్వహించలేక గత పాలకులు వదిలివేయడం జరిగిందని అని పేర్కొన్నారు. కనీసం మణుగూరు పట్టణం అభివృద్ధికి కూడా గత ప్రభుత్వము గత పాలకులు నిధులు కూడా కేటాయించకపోవడం తో మణుగూరు సుందరీకరణ పనులు మరుగున పడ్డాయని అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మణుగూరు పట్టణంలో ప్రధాన రహదారిపై ఉన్న డివైడర్ పై పర్యావరణానికి ప్రజా జీవనానికి హాని కలిగించే మోనో కార్పస్ మొక్కలను నాటి ప్రజా జీవనానికి హాని కలిగించే పనులు చేశారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే మణుగూరు పట్టణ అభివృద్ధి కోసం మున్సిపాలిటీకి భారీగా నిధులు కేటాయించి డివైడర్ పై ఉన్న మొక్కలను తొలగించేసి పర్యావరణానికి హాని జరగకుండా మరియు ఆహ్లాదకరంగా ఉండే విధంగా మొక్కలు నాటడం జరిగిందని అని పేర్కొన్నారు. సెంట్రల్ లైటింగ్ వైరింగ్ సంబంధిత




బోర్డులు నూతన లైట్లు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అలాగే మణుగూరు పట్టణ అభివృద్ధి కోసం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కాలువలు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వలన రెండు సంవత్సరాల క్రితం మణుగూరులో వరదలు బీభత్సం సృష్టించి కట్టువాగు మట్టి వాగు కోడిపుంజులు వారు పొంగిపొర్లి మణుగూరు పట్టణంలో వరద బీభత్సం సృష్టించి ఎన్నో ఇల్లు కూడా కూలిపోవడం జరిగిందని పేర్కొన్నారు. అప్పుడు ఈ సంఘటనతో పెద్ద నష్టమే



జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆ పరిస్థితి నుంచి మణుగూరు ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించి ఈ డ్రైనేజీ వ్యవస్థను కాలువలను ముంచుకొచ్చే వరద ప్రవాహానికి పొంగిపొర్లేమట్టి వాగు, కట్టువాగు, కోడిపుంజులు వాగు పూడికతీత పనులు నిర్వహించి వరద ప్రభావం నుంచి మణుగూరు ప్రజలను కాపాడటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాదు, స్థానిక ఎస్సై నగేష్, డి శ్రీనివాస్, ఏ ఈ కే సత్య, శ్యామ్ అనిల్ రత్నాకర్ నరేందర్లు భక్తులు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి బాబు మండల అధ్యక్షుడు పీర్నాక్ నవీన్ గాండ్ల సురేష్ చింతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో టెట్ నోటిఫికేషన్‌పై సందిగ్ధత..!




**అమరావతి, అక్టోబర్ 19( నినాదం):** వచ్చే నెల (నవంబర్)లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ ఇచ్చేందుకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో 2011కు ముందు చేరిన టీచర్లకు టెట్ రాసేందుకు అవకాశం కల్పించాలా? వద్దా? అనే అంశంపై సందిగ్ధత నెలకొంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఏటా రెండు పర్యాయాలు టెట్ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడాదికి రెండోసారి నోటిఫికేషన్ జారీ చేసి నవంబరు చివరి వారంలో టెట్ పరీక్షలు నిర్వహించేందుకు ప్రకటన ఇచ్చేందుకు సిద్ధమవుతుంది. టెట్ పూర్తయిన తర్వాత జనవరిలో డీఎస్సీ ప్రకటన విడుదల చేయాలని భావిస్తుంది. అయితే ఈలోపు టెట్ పూర్తి చేయాలని భావిస్తోంది. ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ పాస్ కావాల్సిందేనని సుప్రీంకోర్టు ఈ ఏడాది సెప్టెంబరు 1న తీర్పు వెలువరించింది. అప్పటి నుంచి రెండేళ్లల్లో ఉత్తీర్ణులు కావాలని, పదోన్నతి పొందాలన్నా పాస్ కావాలని స్పష్టం చేసింది. అయితే ఐదేళ్లల్లో పదవీవిరమణ చేయబోయేవారికి మాత్రం టెట్ అర్హత అవసరం లేదని పేర్కొంది. కానీ వీరు కూడా పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ పాసవ్వాల్సిందేనని పేర్కొంది. ఈ నేపథ్యంలో నవంబరులో నిర్వహించే టెట్‌కు ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న టీచర్లకు అవకాశం కల్పించాలా? వద్దా? అనేదానిపై అధికారులు ఆలోచన చేస్తున్నారు. ఒకవేళ టీచర్లకు టెట్ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తే జీఓలోనూ సవరణలు చేయాల్సి ఉంటుంది.

**రివ్యూ పిటిషన్‌పై తర్జనభర్జనలు**

మరోవైపు సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేసే అంశంపై కూడా ప్రభుత్వం సమాలోచనలు చేస్తుంది. ఇప్పటికే పలు ఉపాధ్యాయ సంఘాలు రివ్యూ పిటిషన్ వేయాలని విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు సైతం సమర్పించాయి. విద్యా హక్కు చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 2011 నుంచి టెట్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అంతకంటే ముందు డీఎస్సీ పరీక్షలు రాసి ఉద్యోగాలు పొందిన టీచర్లకు టెట్ పరీక్ష లేదు. అయితే సుప్రీంకోర్టు వీరందరికీ రెండేళ్ల సమయం ఇచ్చి, ఆలోపు టెట్‌లో అర్హత సాధించాలని డెడ్‌లైన్ పెట్టింది. దీంతో రివ్యూ పిటిషన్ వేసినా పెద్దగా ప్రయోజనం ఉండదని, టీచర్లంతా పరీక్ష రాయవల్సిందేనని మరికొందరు ఉపాధ్యాయులు అంటున్నారు. 2011కు ముందు చేరిన టీచర్లకు ప్రత్యేకంగా టెట్ నిర్వహిస్తే బాగుంటుందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది.

## లక్ష్మీనాయుడు హత్య కేసుపై
# హోం మంత్రికి సీఎం కీలక ఆదేశం



**అమరావతి, అక్టోబర్ 19( నినాదం):** నెల్లూరు జిల్లా దారకానిపాడుకు మంత్రులు పి. నారాయణ, వంగలపూడి అనిత వెళ్లారు. సీఎం చంద్రబాబు నాయుడుఆదేశాల మేరకు మంత్రులు నెల్లూరులో పర్యటించారు. తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్యకేసు ఘటనపై చంద్రబాబు..హోంమంత్రి అనితను నివేదిక కోరారు. కూటమి నేతలతో దారకానిపాడు వెళ్లి ఘటనపై సమీక్షించాలని మంత్రులను సీఎం ఆదేశించారు. అక్టోబర్ 2, దసరా పండుగ నాడు తిరుమల శెట్టి లక్ష్మీనాయుడును కారుతో ఢీకొట్టి హరిశ్చంద్ర ప్రసాద్ అనే వ్యక్తి హత్య చేశాడు. ఈ హత్య కేసు నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ తరలించారు. ఈ ఘటనపై రాజకీయ దుమారం లేవడంతో సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. కూటమికి చెందిన మూడు పార్టీల నేతలను బాధిత కుటుంబం దగ్గరకు వెళ్లాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆయన ఆదేశాలతో మంత్రులు నారాయణ, అనిత నెల్లూరులో పర్యటిస్తున్నారు. హత్యకు కారణాలు, పోలీస్ విచారణ, తీసుకున్న చర్యలు, బాధిత కుటుంబానికి సాయంపై సమగ్ర నివేదిక మంత్రులు,నేతలు సీఎంకు ఇవ్వనున్నారు.

# ఇంత మోసమా చంద్రబాబు: వెంకట్రామిరెడ్డి



**విజయవాడ, అక్టోబర్ 19(నినాదం):** ఉద్యోగులను చంద్రబాబు దారుణంగా మోసం చేశా రని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లా యీస్ ఫెడరేషన్ చైర్మన్ వెంకట్రా మిరెడ్డి మండిపడ్డారు. ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వాలనే ఉద్దే శం ప్రభుత్వా నికి లేదని.. ఇప్పటి వరకు పీఆర్సీ కమిషన్ అపాయింట్ చేయలేదంటూ ఆయన దుయ్యబట్టారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు రూ.34 వేల కోట్లు ఉన్నాయి. ఆ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? అంటూ నిలదీశారు. “ఉద్యోగుల సమస్య లను పట్టించుకోవడం లేదు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులను ఎందుకు రెగ్యులర్ చేయ డం లేదు. ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదు. మాకు ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు ఇవ్వకపోగా పని ఒత్తిడి పెంచారు. ఇంటింటి సర్వేల పేరుతో ఉద్యోగులను ప్రభుత్వం వేధిస్తోంది. ఉద్యోగులను మోసం చేయడమే పనిగా ప్రభుత్వం పెట్టుకుంది” అని వెంకట్రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఒక డీఏ ఇవ్వడానికి ప్రభుత్వానికి 16 నెలలు సమయం పట్టింది. తక్షణమే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి” అని వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు.

# నాడు అరచేతిలో వైకుంఠం.. నేడు మోసం

**-చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ నేతలు కాకాణి**
**-గోవర్ధన్‌రెడ్డి, మేరుగ నాగార్జున ధ్వజం**



**తాడేపల్లి, అక్టోబర్ 19( నినాదం):** అధికారంలోకి వచ్చిన దాదాపు ఏడాదిన్నర తర్వాత ఉద్యోగులకు కేవలం ఒకే ఒక్క డీఏ ప్రకటించి, ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం ఒక్క చంద్రబాబుకే చెల్లిందని మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మేరుగ నాగార్జున మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమిటి.. ఇప్పుడు మీరు చేస్తున్నదేమిటని నిలదీశారు. తీపి తీపి మాటలతో అరచేతిలో నాడు వైకుంఠం చూపి, తీరా ఇప్పుడు వారిని మోసం చేయడం దుర్మార్గం అని ధ్వజమెత్తారు. ఇందుకేనా మీరు అధికారంలోకి వచ్చిందని నిలదీశారు. ఉద్యోగులను నిలువునా ముంచారన్నారు. కేబినెట్ సమావేశాల్లో మీ శ్రద్ధ అంతా భూ పందేరం మీద తప్ప, ప్రజల మీద, ఉద్యోగస్తుల మీద ఇసుమంత కూడా లేదున్నారు. ‘అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా ప్రజల మీద, ఉద్యోగుల మీద మీకున్నది కపట ప్రేమే. వారిని నమ్మించి వెన్నుపోటు పొడవటం, మీకు అలవాటే. ఉద్యోగులకు మీరిచ్చిన హామీలు ఏమిటో ఒక్కసారి మీ మేనిఫెస్టో చూడండి. అందులో ఒక్కటైనా నెరవేర్చారా? అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఆర్ అన్నారు. మరి ఇచ్చారా? మెరుగైన పీఆర్సీ అంటూ ఊదరగొట్టారు. మరి ఆ సంగతి ఏమైంది? మేము నియమించిన పీఆర్సీ చైర్మన్‌ను వెళ్లగొట్టారు. ఆ తర్వాత కొత్తగా ఎవ్వరినీ నియమించ లేదు. సీపీఎస్, జీపీఎస్ రెండింటినీ సమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం అంటూ ఎన్నికల ముందు కబుర్లు చెప్పారు. కానీ, వాటిపై ఒక్కసారి కూడా సమీక్షించలేదు. బకాయిలు, పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ మాటెత్తడం లేదు. మొత్తంగా రూ.31 వేల కోట్లు బకాయి పడ్డారు. ఇప్పుడు ప్రకటించిన డీఏను గత ఏడాది జనవరి 1 నుంచి ఇవ్వాలి. మరి ఆ బకాయిల చెల్లింపుపై మీ నోటి నుంచి ఏ మాటా రాలేదు. ఇది మరో మోసం. వలంటీర్ల జీతాలు రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి, ఏకంగా వారి పొట్టకొట్టి రోడ్డు మీద పడేశారు. ఆర్టీసీలో పని చేస్తున్న దాదాపు 52 వేల మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేయడాన్ని తప్పున్నట్లు మాట్లాడటం దారుణం’ అని మండిపడుతూ శనివారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు.

# ముంచుకొస్తున్న మరో అల్పపీడనం..!

**ఆ జిల్లాలకు భారీ వర్షాలు**



**అమరావతి, అక్టోబర్ 19( నినాదం):** ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. ఇది మంగళవారం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆ తదుపరి 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ, దక్షిణ మధ్య పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దీని ప్రభావంతో ఈ నెల 22వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. దీని ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆదివారం పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం అక్టోబర్ 21 మధ్యాహ్నం నుండి దక్షిణ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాతావరణం పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. అల్పపీడనం నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని అంబేద్కర్ కోసం జిల్లా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ సూచించారు. సముద్రంలో ఉన్నవారు 21వ తేదీ లోపు తీరానికి రావాలని, వాతావరణ మార్పులు గమనించి జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మత్స్యశాఖ లేదా రెవెన్యూ అధికారులను సంప్రదించాలని బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ సూచించారు.

తెలంగాణలో నేటి వాతావరణం..

ఈ రోజు తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో అక్కడక్కడ మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రేపు (సోమవారం) తెలంగాణలోని పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో అక్కడక్కడ మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ రోజు, రేపు తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ తేలికపాటి ఉరుములతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది.

# పొదుపు మహిళలకు శుభవార్త చెప్పిన ప్రభుత్వం



**అమరావతి, అక్టోబర్ 19( నినాదం):** ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పిన మాటను మరోసారి నొక్కి చెబుతోంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. పట్టణాల్లో నివసించే మధ్య తరగతి మహిళల ఆరోగ్య పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని తాజా సర్వేలు వెల్లడించాయి. దాంతో మహిళల ఆరోగ్య సంరక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రభుత్వం ‘సఖి సురక్ష హెల్త్‌కేర్ స్క్రీనింగ్’ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. శ్రీకాకుళం జిల్లాలో ఈ ప్రాజెక్టు మొదటి దశగా అమలుకానుంది. అక్టోబర్ 28 నుంచి నవంబర్ 19 వరకు వివిధ పట్టణాల్లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా 35 ఏళ్లు దాటిన పొదుపు మహిళలకు 16 రకాల ఆరోగ్య పరీక్షలు చేయబో తున్నారు. మధుమేహం, బీపీ, గుండె జబ్బులు, థైరాయిడ్, రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స చేయించుకునే అవకాశం ఉంటుంది. ఇటీవల నగరాల్లో నివసించే మహిళల్లో జీవనశైలి కారణంగా పెరుగుతున్న వ్యాధులు ప్రభుత్వానికి ఆందోళన కలిగించాయి. దీంతో స్వయం సహాయక సంఘాల మహిళలు ఆరోగ్యపరంగా బలంగా ఉండాలన్న ఉద్దేశంతోనే సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. శ్రీకాకుళం, ఆమదాల వలస, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం ప్రాంతాల్లో సుమారు రెండు వేల మంది మహిళలు ఈ సేవల ద్వారా ప్రయోజనం పొందనున్నారు. స్థానిక వైద్య బృందాలు, మునిసిపల్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించను న్నారు. ఇక షెడ్యూల్ ప్రకారం .. శ్రీకాకుళంలో అక్టోబర్ 28, 29, నవంబర్ 1, 2 తేదీల్లో.. ఆమదాలవలసలో నవంబర్ 3, 4న.. పలాస-కాశీబుగ్గలో నవంబర్ 14, 15, 17న , ఇచ్ఛాపురంలో నవంబర్ 18, 19న వైద్య పరీక్షలు జరుగుతాయి.

# ఒక్క డీఏ ప్రకటించి పండగ చేసుకోమంటున్నారు’




**కాకినాడ, అక్టోబర్ 19( నినాదం):** ఏపీ ప్రభుత్వ ఉద్యోగులను డీఏ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసం చేశారని ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు విమర్శించారు. ఉద్యోగులకు డీఏ పేరుతో ప్రచారం సాగిందని, అయితే చివరకు ఒక్క డీఏని ప్రక టించి పండుగ చేసుకోమంటున్నారని కురసాల మండిపడ్డారు. ‘ఉద్యోగులను కూడా చంద్రబాబు మోసం చేశారు. ఒక్క డీఏ ప్రకటించారు. దీంతో పండుగ చేసుకోమంటున్నారు. లెక్కప్రకారం నాలుగు డీఏలు ఇవ్వాలి,. ఒక్కసారి క్షేత్ర స్థాయిలోకి వచ్చి ఉద్యోగులతో మాట్లాడితే తెలుస్తోంది. రైతులకు పెట్టుబడి సాయం అందించడంలో మోసం చేసి ముంచేశాడు. ఫీజు రియింబర్మెంట్ చెల్లించకుండా విద్యార్థులను మోసం చేశాడు. వైఎస్ జగన్ తీసుకువచ్చిన నాడు-నేడును చంద్రబాబు నీరుగార్చేశారు. వారం రోజులుగా ఆరోగ్య శ్రీ సేవలను బంద్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్ని ప్రైవేటీకరణ చేస్తున్నారు. పీహెచ్‌సీ వైద్యులు సమ్మె చేస్తున్నా...వారితో చర్చించేందుకు ప్రభుత్వం ముందుకు రావాడం లేదు. చంద్రబాబు మారేదేమో అని ఉద్యోగులు అనుకున్నారు. ఉద్యోగుల డిఏ విషయంలో పెద్ద హైడ్రామా చేసే ప్రభుత్వం ఏదీ ఉండదేమో.. 16 నెలల్లో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగులకు మేలు చేసే ఒక్క నిర్ణయం తీసుకోలేదు. మసిబూసి మారేడు కాయ చేసి రాష్ట్రంలో ఏదో గొప్పగా జరిగిపోతుందని ప్రచారం చేసుకుంటున్నారు. ఓపిఎస్ నే అమలు చేస్తానని చంద్రబాబు గతంలో చెప్పారు. ఇప్పుడు ఈ విషయం సుప్రీంకోర్టు లో ఉందంటున్నారు. ఇప్పటి వరకు ఉద్యోగులకు ఏలాంటి అలవెన్సులు, బకాయిలు చెల్లించారు. పెన్షనర్ల కోసం ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామన్న చంద్రబాబు.. ఆ కార్పోరేషన్ ఎక్కడ ఏర్పాటు చేశారు. ఉద్యోగ. ఉపాధ్య వర్గాలు ఆగ్రహంగా ఉన్నాయని... ఉద్యోగ సంఘాలను పిలిచి ఒక్క డిఏతో మమ అనిపించారు కూటమీ పాలనలో ఉద్యోగం ఉన్నవాడు..ఉద్యోగం లేని వాడు సంతోషంగా లేడు. 2.70 లక్షల వాలంటీర్లను పది వేలు ఇస్తానని మోసం చేశారు. ఆర్టీసిని ప్రభుత్వంలో వీలీనం వల్ల ఖర్చు పెరిగిపో యిందని చంద్రబాబు మాట్లాడుతున్నారు. బేవ రేజెస్‌లో 18 వేల ఉద్యోగులను తొలగించారు. ఫైబర్ నెట్ లో 2 వేల మంది ఉద్యోగులను తొలగించారు. ఎండియూ వాహనాల వ్యవస్థను రద్దు చేసి ఆనందం పొందుతు న్నారు. అబ్కాస్‌ను రద్దు చేసే కార్యక్రమం చేస్తున్నారు.. చివరకు సచివాల ఉద్యోగులను కూడా మోసం చేశారు. చంద్రబాబు గతంలో బకాయిలు పెట్టిన రెండు డిఎలను వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చెల్లించారు. ఆఖ వర్కర్లు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచారు. వైఎస్ జగన్ వ్యవస్థలను విస్తృత పరిచారు. ఉద్యోగులకు బకాయిలను మనస్పూర్తిగా చెల్లించేందుకు వైఎస్ జగన్ ప్రయత్నించారు.’ అని కురసాల తెలిపారు.

# కుల కట్టుబాట్ల పేరుతో కుటుంబాన్ని వెలేసిన పెద్దలు



**అనంతరం, అక్టోబర్ 19( నినాదం):** కుల కట్టుబాటును కాదంటూ వేరే ఊరు అమ్మాయితో పెళ్లి సంబంధం కుదుర్చుకుని నిశ్చితార్థం చేసుకున్నందుకు ఒక కుటుంబాన్ని కులం నుంచి వెలి వేశారు. ఈ అమానుష ఘటన అనంతపురం జిల్లా ఉరవకొండలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. ఉరవకొండ శివరామిరెడ్డి కాలనీకి చెందిన జోగి వెంకటేష్ కుమారుడు జోగి మణికుమార్‌కు కర్ణాటకలోని శివమొగ్గ ప్రాంతానికి చెందిన ఓ అమ్మాయితో వివాహ నిశ్చితార్థం చేయడానికి ఇరు కుటుంబాల పెద్దలు నిర్ణయించారు. అమ్మాయి, అబ్బాయి ఉన్నత చదువులు చదువుకోవడంతో వారి భవిష్యత్తు బాగుంటుందని పెళ్లికి సిద్ధపడ్డారు. ఈ ఏడాది ఆగస్టు మూడో తేదీ శివమొగ్గలో ఘనంగా నిశ్చితార్థం చేశారు. ఈ విషయం సంచార జాతుల కులపెద్దలకు తెలియడంతో వారు పంచాయితీ ఏర్పాటుచేశారు. కులస్తులకు కర్ణాటక వారితో ఇప్పటివరకు ఎలాంటి వివాహ సంబంధాల్లేవని, మీరెలా చేసుకుంటారని ప్రశ్నించారు. ఇందుకు అబ్బాయి తండ్రి వెంకటేష్ స్పందిస్తూ.. సమాజం ఇంత అభివృద్ధి చెందుతున్నా మీరు కట్టుబాట్లు అంటూ ఇంకా ఎంతకాలం హింసిస్తారని కులపెద్దలను ప్రశ్నించారు. దీంతో కులపెద్దలు ఆగ్రహిస్తూ ‘మీరు నిశ్చితార్థం తెంచుకుని.. మేం చెప్పిన విధంగా నడుచుకోవాలి. లేదంటే మీ కుటుంబాన్ని 30 ఏళ్ల పాటు కులం నుంచి వెలివేస్తాం. దీంతో పాటు ఉరవకొండ నుంచి నిశ్చితార్థానికి వెళ్లిన వారు ఒక్కొక్కరు రూ.1,200 చొప్పున సంఘానికి రుసుం చెల్లించాలి’.. అని హుకుం జారీచేశారు. కులపెద్దల అనాగరిక ఆచారాన్ని నిరసిస్తూ జోగి వెంకటేష్, కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్, ఎస్పీకి మౌఖికంగా ఫిర్యాదు చేశారు. దీపావళి పండుగ తర్వాత కుల పెద్దలకు అధికారులు కౌన్సెలింగ్ ఇచ్చే అవకాశముంది.

# ఎమ్మెల్యేని కూడా వదల్లేదు.. ఏకంగా 1.07 కోట్ల కుచ్చుటోపి



**అమరావతి, అక్టోబర్ 19( నినాదం):** ఈ డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు అంతకంతకూ పెరుగుతు న్నాయి. ఫేక్ లింక్స్, డిజిటల్ అరెస్టులతో కేటు గాళ్లు అందినకాడికి దోచుకుంటున్నారు. వీఐపీల నుంచి మొదలు సామాన్యుల వరకు అందరినీ సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేస్తున్నారు. తాజాగా ఓ టీడీపీ ఎమ్మెల్యే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నారు. టీడీపీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి భారీగా నగదు దోచుకున్నారు. మైదుకూరు ఎమ్మెల్యే అయిన సుధాకర్ యాదవ్ నుంచి సైబర్ ముఠా రూ. 1.07 కోట్లు కొల్లగొట్టింది.

**అసలేం జరిగింది..?**

ఈ నెల 10న ఉదయం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు బంజారా హిల్స్ నివాసంలో ఉండగా ఒక నంబర్ నుంచి ఫోన్ వచ్చింది. ఫోన్ చేసిన వ్యక్తి తాను ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారి గౌరవ్ శుక్లాగా పరిచయం చేసుకున్నాడు. కొద్దిసేపటి తర్వాత మరొక నంబర్ నుంచి వీడి యో కాల్ వచ్చింది. ఆ వ్యక్తి ముంబై సైబర్ క్రైమ్ బ్రాంచ్ అధికారి విక్రమ్‌గా పరిచయం చేసుకున్నాడు. ఉగ్రవాదుల బ్యాంకు లావాదేవీల కేసులో ఎమ్మెల్యేకు ప్రమేయం ఉందని, మనీ లాండరింగ్ జరిగిందని ఆరోపించారు. ఒక ఉగ్రవాది ఖాతా నుంచి రూ. 3 కోట్లు ఎమ్మెల్యే ఖాతాకు బదిలీ అయ్యాయని నకిలీ పత్రాలు, అరెస్ట్ వారెంట్లు చూపించి బెదిరించారు.

**రూ. 1.07 కోట్లు బదిలీ**

“మీ బ్యాంకు అకౌంట్‌ను పరిశీలించాల్సి ఉంది. సహకరించకపోతే ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేస్తాం” అంటూ బెదిరించి.. పలు దఫాలుగా ఎమ్మెల్యే నుంచి రూ. 1.07 కోట్లు తమ ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు. ఆ తర్వాత కూడా మరో రూ. 60 లక్షలు డిమాండ్ చేయడంతో తాను మోసపోయానని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ గ్రహించారు. వెంటనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సామాన్యులే కాదు ఎమ్మెల్యేను సైతం లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# ఎంపీ కేశినేని చిన్నిపై ఎమ్మెల్యే కొలికపూడి సంచలన ఆరోపణలు



**ఎన్టీఆర్ జిల్లా, అక్టోబర్ 19( నినాదం):** బెజవాడ ఎంపీ కేశినేని చిన్నిపై తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సంచలన ఆరోపణలు చేశారు. ఎంపీ చిన్ని పార్టీ పదవులు అమ్ముకుంటున్నారంటూ వ్యాఖ్యానిం చారు. ఎంపీ కార్యాలయంలో కూర్చుని పార్టీ కమిటీలు వేస్తారు. గతంలో సూరపనేని రాజా తిరువూరులో పార్టీ పదవులను అమ్మేశాడు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులకు డబ్బులు వసూలు చేశాడు. ఇప్పుడు ఎంపీ పీఏ కిషోర్ మొత్తం దందా నడిపిస్తున్నాడు” అంటూ కొలికపూడి మండిపడ్డారు. తిరువూరులో కిషోర్ ఇసుక, రేషన్ మాఫియా నడిపిస్తున్నాడు. పార్టీ పదవులను సైతం కిషోర్ అమ్ముకుంటున్నాడు. అన్ని విషయాలను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళదాం. ఈ నెల 24న అందరం కలిసి పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళదాం. తాడోపేడో తేల్చుకుంటా” అంటూ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## కొత్త బట్టల్లో
# హీరోలా ఉన్నారని భర్తకు చెప్పింది

**ఆయన ఆఫీసుకు వెళ్లిన కాసేపటికే**



**అమరావతి, అక్టోబర్ 19(నినాదం):** అన్యోన్యంగా ఉన్న ఓ కుటుంబంలో పెళ్లిరోజు నాడే తీరని విషాదం చోటుచేసుకుంది. భర్త చిన్నపాటి మందలింపుతో మనస్తాపం చెందిన భార్య ఆత్మహత్యకు పాల్పడింది. ఈ దయనీయ ఘటన అనపర్తిలో జరిగింది. ధవళేశ్వరంకు చెందిన శిరీష, రాజమహేంద్రవరానికి చెందిన సంతోష్‌కుమార్ ఎనిమిదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక బాబు ఉన్నారు. సంతోష్‌కుమార్ ప్రైవేట్ ఉద్యోగి కాగా వీరు గత నాలుగేళ్లుగా అనపర్తిలో ఉంటున్నారు. సంతోష్‌కుమార్ తల్లి కూడా వీరితోనే కొన్ని నెలలుగా నివసిస్తున్నారు.

**పెళ్లిరోజు సంబరం.. చిన్నపాటి గొడవ**

పెళ్లిరోజు కావడంతో శిరీష ఉదయం నుంచి చాలా సంతోషంగా ఉన్నారు. భర్త స్టేటస్‌కు ప్రేమగా బదులిచ్చారు. ఆఫీసులో ప్రత్యేక కార్యక్రమం ఉందంటే, భర్తకు స్వయంగా కొత్త దుస్తులు ఇస్త్రీ చేసి ఇచ్చి.. హీరోలా ఉన్నారు అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. పిల్లలను బడికి పంపించారు. అంతా సవ్యంగానే ఉంది. అయితే జండూబామ్ కనిపించకపోవడంతో భర్త సంతోష్‌కుమార్ శిరీషను కాస్త మందలించి ఉద్యోగానికి వెళ్లిపోయాడు. ఆ చిన్న మాటకు శిరీష తీవ్ర మనస్తాపం చెందారు. భర్త వెళ్లిన వెంటనే వంటింట్లోకి వెళ్లి శిరీష తలుపులు వేసుకుంది. ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన అత్త.. స్థానికుల సాయంతో తలుపులు తెరిచి చూడగా, శిరీష ఉరికి వేలాడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. తమ కూతురు ఆత్మహత్యకు భర్త, అత్త, ఆడపడుచుల వేధింపులే కారణమని మృతురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముచ్చటైన కుటుంబంలో పెళ్లిరోజు నాడే ఈ విషాదం చోటుచేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది.

# లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధం..
# ఎక్కడికి రమ్మన్నా వస్తా’



**అమరావతి, అక్టోబర్ 19( నినాదం):** నకిలీ మద్యం, నకిలీ సారాలో చంద్రబాబు సర్కార్ మునిగిపోయిందని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్. ఫేక్ ప్రభుత్వం,. ఫేక్ బాబు, ఫేక్ లోకేష్.. కట్టు కథలు, పచ్చి అబద్ధాలు ఇవే టీడీపీ ప్రభుత్వం చేస్తుందని ధ్వజమెత్తారు. ఈరోజు(ఆదివారం, అక్టోబర్ 19వ తేదీ) హైదరాబాద్‌లోని సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన జోగి రమేష్.. చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ‘బాబు చేసిన కల్తీని వైఎస్సార్‌సీపీపై రుద్దే యత్నం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవీఆర్ఎస్ కాల్స్ ను నకిలీ మద్యం కోసం టీడీపీ వాడుతుంది. నకిలీ మద్యం ఎక్కడ తయారయింది... ఎక్కడకు సరఫరా అయిందో ఎందుకు ఎంక్వరీ చేయడం లేదు. డైవర్షన్ కోసం చంద్రబాబు ప్రభుత్వం మాపై విమర్శలు చేస్తుంది. అద్దెపల్లి జనార్దన్‌కు రెడ్ కార్పెట్ వేసింది టీడీపీ ప్రభుత్వమే. అద్దెపల్లి జనార్దన్, టీడీపీ కుమ్మక్కయ్యాయి. ఏ విచారణకైనా సిద్ధమని చెప్పినా ప్రభుత్వం నంచి స్పందనలేదు. జైలుకు పంపించి రాక్షసానందం పొందడం బాబుకు అలవాటు. దమ్ముంటే నాకు లై డిటెక్టర్ టెస్ట్ చేయండి. ప్రభుత్వం ఎక్కడికి రమ్మన్నా.. వస్తా. ఏపీలో మంచినీటి కుళాయిల కన్నా.. బెల్ట్ షాపులే ఎక్కువ. నారా వారి సారా పాలనను డోర్ డెలివరీ చేస్తున్నారు’ అని మండిపడ్డారు.

## దీపావళి జీవితాల్లో వెలుగు నింపాలి...

**అజాగ్రత్తతో జీవితాన్ని ఆగం చేసుకోకండి...**

కోట్ల కాంతులతో విరాజిల్లే పండగ దీపావళి, చిన్న పెద్ద అందరూ కేరింతలు కొడుతూ సరదాగా జరుపుకొనే సంబరాల పండుగ దీపావళి, ఈ దీపావళి రోజున కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకొంటే మరింత ముచ్చటగా, మురిపెంగా, సంబరంగా ఆత్మీయుల నడుమ జీవితకాల మాధుర్యంగా మిగిలిపోతుంది. దీపావళి టపాసులసరంజామా, కాల్చేందుకు, పేల్చేందుకు అందరూ సిద్దమే, మరి జాగ్రత్తలు పాటించడం కూడా ముఖ్యమే, చిన్న చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలనుచి కాపాడుతాయి. ప్రమాదం ఎలా అయినా రావొచ్చు, అన్నిటికి సిద్ధంగా ఉండే సంబరాలు చేసుకోవాలి, టపాసులు కాల్చే తప్పుడు ఏదైనా పొరపాటున ఎలాంటి అగ్ని ప్రమాదం సంభవించినా వెంటనే మంటలను అదుపు చేసేందుకు బకెట్‌లతో నిండుగా నీళ్ళు పక్కన ఉంచుకోండి, టపాసులు కాల్చేవరకే మీ సంబరం, తర్వాత ఆ నిప్పురవ్వలు ఎటు వెళ్తాయి అనేది టపాసుల ఇష్టంతో ఉంటుంది, అలంటి నిప్పు రవ్వలు ఒంటిపైని దుస్తులపై పడితే అవి త్వరగా వ్యాపించకుండా ఉండేందుకు పిల్లలతో పాటు పెద్దలు కూడా కాటన్ దుస్తులనే (పాలిస్టర్ కాకుండా) ధరించండి, పొరపాటున మీరు ధరించిన దుస్తులపై పడిన నిప్పురవ్వలు మరింత రాజుకొని మంటలు వ్యాపి చెందే అవకాశం ఉంటుంది, వెంటనే ఒంటిపై దుప్పట్లు లేదా రగ్గులను కప్పుకోవడం ద్వారా మంటలను, అగ్నికీలలలను నియత్రించవచ్చు, . దుప్పట్లు కప్పడం వల్ల నిప్పుకు ఆక్సిజన్ అందక పైకి వ్యాపించదు. మీరు ఉండే ప్రాంతంలో, మీరు టపాసులు కాల్చే ప్రాంతంలో టపాసులు కాల్చే సమయానికి ఇంటి పక్కన ఉన్న ఏ గుడిసె పైనో నిప్పులు పడి ప్రమాదం పెద్దదయ్యే సూచనలు కనబడితే తక్షణం ఫైర్ సర్వీసెస్‌కు ఫోను చేసేందుకు ఆ సంస్థ టెలిఫోన్ నెంబరు జ్ఞాపకం పెట్టుకోవడం మర్చిపోవద్దు, నిప్పురవ్వలు పడి చిన్నచిన్న గాయాలు ఏర్పడినా సెప్టిక్ కాకుండా నిరోధించేందుకు బర్నాల్, దూది, అయోడిన్, టించర్, డెట్టాల్ తదితరాలతో కూడిన ప్రథమ చికిత్సను చేయాండి, ముందుగా ప్రాధమిక వైద్యం చేసిన%ఔ% తరువాత కొంత ఉపశమనం పొందినప్పటికీ తప్పక వైద్యుని వద్దకు వెళ్ళి పూర్తి చికిత్స చేయించుకోవడం చాల అవసరం, అజాగ్రత్త చేస్తే ఎప్పుడైనా జరిగిన ప్రమాదం ఇతర వ్యాదులపైనా ప్రభావం చూపుతుంది, ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు పెద్దవారు టపాసులు కాలచకుండా చిన్నారులు ఎలా కలుస్తున్నారు, ఎలా ప్రవర్తిస్తున్నారు అనే వాటిమీద శ్రద్ధ ఉంచితే అటు పిల్లల ఆనందాన్ని తనివితీరా ఆస్వాదించవచ్చు, వాళ్ళను జాగ్రత్తగా చూసుకోవడానికి అవకాశం ఉంటుంది. పెద్ద పెద్ద శబ్దాలు చేసే టపాసులు ఎన్నో రకాలు ఉంటాయి, వాటిని కాల్చేటప్పుడు, లేదా పక్క ఇంట్లో వాళ్ళు, విధుల్లో వాళ్ళు టపాసులను కాల్చే సమయంలో మాత్రం ఇంట్లో ఉండే చిన్నారులు, పసి బిడ్డలా చెవులలో దూదిని ఉంచండి, చిన్నారులకు కర్ణభేరి చాల ముఖ్యమైనది, సున్నితమైనది, చిన్న జాగ్రత్తలు, పెద్ద ప్రమాదాలను నివారించవచ్చు, పెద్ద శబ్దాలు, లేదా సీరియల్ గా సబాదాలు వచ్చే వాటికి దూరంగా లేదా, ఖాళీ స్థలంలో కాల్చడం అందరికి శ్రేయస్కరముగా ఉంటుంది, రోడ్లమీద వాహనాలు అటు ఇటు వెళ్తుంటాయి, ప్రజలు నడుస్తూ వెళ్తుంటారు వారికి ఇబ్బంది కలిగించేలా ఎట్టి పరిస్థితులలో టపాసులను పేల్చవద్దు, పిలల్లు మారం చేస్తున్నారని, ఏడుస్తున్నారని వారి చేతులకు రాకెట్, తారాజువ్వ తరహా వస్తువులను ఇవ్వొద్దు, చిన్నారులు కాల్చే టపాసులను మాత్రమే వాళ్ళతో కల్పించాలి, టపాసులలో ఎన్నో రకాలు అందులో భూ చక్రాలు ఒక భాగం, ఇవి కాల్చేటప్పుడు కచ్చితంగా పాదరక్షలను ధరించడం మరచి పోవద్దు. ఆ సమయంలో చిన్నారులు, పసిబిడ్డలు కాల్చే ప్రాంతంలో నేలపైన ఉంచకండి. టపాసులు కాల్చేటప్పుడు చాల మంది కొవ్వొత్తులను, అగరు వత్తులను ఉంచుతారు, అవి పెనుప్రమాదాలను సృష్టిస్తుంది, వెలిగే క్రొవ్వొత్తి, లేదా అంటించిన అగర్బత్తి టపాసులమీద పడిపోతే విపత్కర పరిస్థితులు ఎదురవుతాయి. ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనాలపై కవర్లు వేసి ఉంచండి. పండుగ సమయంలో మీ వాహనాలకు దూరంగా టపాసులను కాల్చండి, ఎదో గొప్పగా ఉంటుంది అని, అందరిముందు గొప్పతనం కోసం ఎక్కువగా టపాసులను కొనుక్కొని దుబారా చేయకండి, అప్పులపాలు అవ్వకండి, ఇంకా ముఖ్యంగా వాయుకాలుష్యానికి పెంచకండి, ఎక్కువ ధ్వని టపాసుల వలన శబ్ద కాలుష్యం కూడా ఉంటుంది, తక్కువ ధ్వనితో ఉన్న టపాసులు పేల్చడం, కాల్చడం, అందరికి మంచిది, దీపావళి అంటే వెలుగువెదజల్లేది, చిన్న టపాసు కాల్చిన పండుగనే అనే విషయాన్ని గుర్తించండి, టపాసులకన్నా ఇంటి చుట్టూ నూనె దీపాలు వెలిగిస్తే రాత్రి మొత్తం దీపావళే. మీ జాగ్రత్తలే మీ నిజమైన దీపావళి...

ఎడిటోరియల్

**డాక్టర్.వై,సంజీవ కుమార్,**
**ఫౌండర్ , ప్రెసిడెంట్,**
**స్కై ఫౌండేషన్,**
**9393613555,**
**9493613555**



## ముసలవ్వ

బుర బుర పండిన పండు
పిల్లకాయల కోసం పరితపిస్తున్నది
ఎండిన ఆకు
వెన్నుపూస వంగి పోయి
బొక్కలు చీకిపోయి
నరాలు తేలినా
కన్న బిడ్డల కడుపు విచారిస్తున్నది

వయసు భారమై
కడుపుల పేగులు కాటికైనా
నొప్పుల రాగాలు పలికినా
బిడ్డల మీదే పానమంతా

ఆకాశమంత ప్రేమను
కోడిగుడ్డంత అన్నంగా కలిపి
గోరు ముద్దలు పెట్టిన అవ్వ
గోటితో విసిరే నాలుగు గింజల
కోసం ఎదురుచూస్తున్నది

అవ్వంటే....
ఇంటి పెద్ద దర్వాజా
కూరాటి కుండ
పెద తాంబాలం
అవ్వను మరిస్తే
ఇల్లు మబ్బుమబ్బే..



**- బొల్లం బాలకృష్ణ, కరీంనగర్,**
**9989735216**

# ఇండియాలో స్వావలంబన దిశగాబి హరిత విప్లవ ఫలితాలు

1968 మార్చి నెలలో అంతర్జాతీయ సంఘంలో ఉపన్యసిస్తూ విలియం ఎస్. గాండ్ హరిత విప్లవ పదాన్ని ఉపయోగించాడు. అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను నవ కల్పన చేసి ఒకవైపు వ్యవసాయదారులలో నూతన ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని రెండేవైపు వర్ధమాన దేశాలలోని వ్యవసాయ రంగంలో సుప్రసిద్ధమైన మార్పులు తీసుకురావాలని సంకల్పమే కొందరు వ్యవసాయక విప్లవంగా మరికొందరు హెచ్చు దిగుబడి ఇచ్చే విత్తనాలు రసాయన ఎరువుల విప్లవంగాను అభివర్ణించారు. భారతదేశంలో 1965 అక్టోబర్ నెలలో ప్రారంభించిన సాంద్ర వ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం అంత విజయవంతం కానప్పటికీ హరిత విప్లవానికి దారి చూపేటట్లు సహాయపడిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆచార్య పార్థసారథి గతంలో గ్రామీణ ప్రాంతాలలో వివిధ స్వరూపాలలో జరిగిన పెట్టుబడులు వాటి వల్ల వ్యవసాయ రంగంలో ఏర్పడిన ప్రభావాన్ని ప్రస్తావనకు తీసుకురాకుండా సస్య విప్లవం గురించి తెలపడం సరికాదని తెలిపారు. అందువల్ల సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం హరిత విప్లవానికి దారితీసిందనీ చెప్పవచ్చు. హరిత విప్లవం పరిమాణాన్ని ప్రభావాన్ని దేశంలోని నీటి పారదల సౌకర్యాల ఆధారంగా కూడా పరిశీలించడానికి అవకాశం ఉంది. హరిత విప్లవం ఫలితంగా అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను ఉపయోగించే భూమి అధిక శాతం కావడంవల్ల పంపుసెట్ల వినియోగం కూడా అధికమైంది. విద్యుత్ పంపుసెట్ల విషయంలో కూడా అత్యధిక అభివృద్ధి సాధించడం జరిగింది. వ్యవసాయ ఉత్పత్తిని పెంపొందించడానికి అవసరమైన పంపుసెట్లకు శక్తిని సమకూర్చడం గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధికి విద్యుత్ అందించడం విద్యుదీకరణం లక్ష్యం. దీనిద్వారా హరిత విప్లవానికి ముందు గ్రామీణ ప్రాంతాల్లో సాగు చేసే భూమిలో విద్యుత్ శక్తి వినియోగం తక్కువగా ఉండగా ఆ తర్వాత దీని వినియోగం ఎక్కువైందని భారతదేశంలోని స్థూల సాగుబడి చేసే భూమిలో సాగుబడి కోసం వినియోగించే విద్యుత్ శక్తి పెరిగిందని చెప్పవచ్చు. జీవశాస్త్ర మార్పులు రసాయనిక మార్పులు యాంత్రికరణ మార్పులు నీటి సౌకర్యాలు విద్యుత్ శక్తి వినియోగం హరిత విప్లవం తర్వాత గణనీయమైన మార్పులు సంభవించాయి. దీని ద్వారా ప్రపంచ మార్కెట్లో అత్యధికంగా ట్రాక్టర్లను ఉత్పత్తి చేస్తున్న దేశంలో భారతదేశ మూడో స్థానాన్ని ఆక్రమించడం జరిగింది.



భారత్ లో హరిత విప్లవం వ్యవసాయ అభివృద్ధి: భారత్ లో హారత విప్లవం ఫలితంగా అనేక ఆర్థిక ప్రయోజనాలను ఫలితాలను పొందడం జరిగింది. వ్యవసాయ ఉత్పత్తిలో పెరుగుదల, వ్యవసాయ ఉత్పాదనలో పెరుగుదల, ఆదాయం పెరుగుదల, ఉపాధి అవకాశాల కల్పన పెరుగుదల, గ్రామీణ అభివృద్ధి ప్రభావం జీవన ప్రమాణ స్థాయిలో పెరుగుదల ఉద్యోగ అవకాశాలు పారిశ్రామికీకరణ ప్రోత్సాహం విదేశీ మార్గద్రవ్యం ఆదా చేయడం. నూతన వ్యవసాయ వ్యూహం భారతదేశ వ్యవసాయ రంగంలో హారత విప్లవ ఫలితాల వల్ల జరిగినవే ఇది కొన్ని పంటలకు కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైంది. నూతన వ్యవసాయ వ్యూహాన్ని అనుసరించి ఉత్పత్తిలో పెరుగుదలను సాధించడానికి వ్యవసాయదారులు కొన్ని నిబంధనలు ఆర్థిక వనరులను కలిగి ఉండాలి. నూతన వ్యవసాయ వ్యూహాన్ని ఆచరణలో పెట్టాలంటే రైతులకు పెద్ద మొత్తంలో పరపతి అందించవలసి ఉంటుంది. విద్యావంతులు కానీ రైతులకంటే విద్యావంతులైన రైతులు సమర్థవంతంగా తమ పంట పొలాలను పర్యవేక్షణ చేసుకొని అధిక దిగబడిని పొందగలుగుతారు. హరిత విప్లవం వల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి ఘనంగా పెరినప్పటికీ అదే సమయంలో హరిత విప్లవ ఫలితాలు గ్రామీణ ప్రాంతాలలో అనేక సమస్యలకు దారి తీయడమే కాకుండా అప్పటికే ఉన్న సమస్యలకు తీవ్రతరం చేశాయి. హరిత విప్లవం గురించి డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సస్య విప్లవ ఫలితాలు సక్రమంగా ఉండాలంటే కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఎనిమిది రకాలైనఈ సూచనలు చేశారు. నూతన వ్యవసాయ వ్యూహంలో భాగంగానే హరిత విప్లవానికి సంబంధించి అనేక పరిమితులు ఉన్నప్పటికీ ఈ వ్యూహం అనేక సమస్య సృష్టికి దారి తీసినప్పటికీ ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచి భారత ఆర్థిక వ్యవస్థను ఆహార ధాన్యాల విషయంలో స్వయం సమృద్ధి%అఆ% సాధించే స్థితికి చేర్చడంలో హరిత విప్లవ పాత్ర మరువలేం. భారత ప్రభుత్వం 2000 సంవత్సరం జూలై 28 నూతన వ్యవసాయ విధానాన్ని ప్రకటించింది. 1995 సంవత్సరంలో జిఎటిటి పై సంతకం పెట్టడం డబ్ల్యూటీవో అమలులోకి వచ్చినందువల్ల రానున్న కాలంలో కొన్ని లక్ష్యాలు పెట్టుకొని వ్యవసాయ విధానాన్ని ప్రకటించారు. హరిత విప్లవం తర్వాత కూడా గోధుమ వరి అవకాశం ఉన్న ఉత్పాదనలో వాస్తవక ఉత్పాదక సగం కంటే తక్కువగా ఉందని లెక్కలు చెబుతున్నాయి. 1991 తర్వాత సరళీకృత విధానాల వల్ల 1995లో డబ్ల్యూటీవో ఏర్పాటు తర్వాత వేగంగా ఆర్థిక సంస్కరణలు జరిగాయి. మనదేశంలో వ్యవసాయదారులకు ఉన్న రక్షణ ఒక్కొక్కటి తొలగిపోవడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులకు ఇతర దేశాలలో తీవ్ర పోటీ ఎదురయింది. 1999బి2,000 సంవత్సరాలలో వచ్చిన నూతన వ్యవసాయ పరపతి విధానం ఎగుమతి వ్యవసాయం వాణిజ్య వ్యవసాయం అభివృద్ధి చెందుతాయోనని కానీ వాటి వల్ల అంతర్జాతీయ ధరల పోటీలో సామాన్య వ్యవసాయదారులకు లభించే ధరలు పడిపోతాయని వ్యవసాయం నిరుత్సాహంగా మారి ఆహార భద్రతకు ప్రమాదం ఏర్పడుతుందని కొంతమంది విమర్శకులు అభిప్రాయం.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హరిత విప్లవం: వ్యవసాయ రంగంలో సమగ్రమైన ఖచ్చితమైన ప్రణాళిక రూపొందిస్తూ శాస్త్రీయ విధానాలను అమలు చేస్తూ పంటల ఉత్పత్తులు రైతులకు లాభదాయకంగా మార్చగలిగిన రోజే రైతు ఆనందంగా ఉంటాడని ప్రముఖ వ్యవసాయ శాస్త్రజ్ఞులు ఎంఎస్ స్వామినాథన్ అభిప్రాయపడ్డాడు . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల మరో హరత విప్లవం వైపు వేగంగా పరుగులు తీస్తున్న సూచనలైతే కనిపిస్తున్నాయి. అన్నపూర్ణ లాంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పది పదిహేను సంవత్సరాల నుంచి ఆహార ధాన్యాల కోసం ఇతర రాష్ట్రాలపై ఆధార పరిస్థితి వచ్చేది. వ్యవసాయ రంగానికి సరైన ఆదరణ లేకపోవడం ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు లేకపోవడం పంటల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించకపోవడం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల వ్యవసాయ రంగం నష్టపోయింది. వ్యవసాయం కోసం పెట్టిన పెట్టుబడి చేతికి రాక అప్పులు చేసి విధి లేని పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పంటలను ఉత్పత్తి చేసే రైతులు అప్పుల బారిన పడుతుంటే అవే పంటల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే దళారులు వ్యాపారులు మాత్రం బాగా సంపాదించుకున్నారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడానికి సలహాలు సూచనలు ఇచ్చేందుకు అప్పటి ప్రభుత్వం 2004లో నియమించిన గోష్ కమిటీ అనేక సిఫారసులను చేస్తూ నివేదికను ఇచ్చింది. అలాగే రైతుల ఆత్మహత్యలపై అధ్యయనం చేసి వాటిపై నివారణకు తగిన సూచనలు సలహాలు ఇచ్చేందుకు ఏర్పాటైన రామచంద్రారెడ్డి కమిషన్ కూడా అనేక సూచనలు సలహాలను ఇస్తూ సమగ్రమైన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. జెపి గోష్ కమిటీ రామచంద్రారెడ్డి కమిషన్ ఇచ్చిన నివేదికలో సారూప్యం కలిగిన సిఫార్సులు ఉన్నాయి. రాష్ట్రం మొత్తం విస్తీర్ణం 686 లక్షల ఎకరాలు కాగా ఇందులో 38% అంటే దాదాపుగా 260 లక్షల ఎకరాలు సాగయింది. 2005బి 2006వ సంవత్సరంలో 1086 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేయడం జరిగింది. అంతకు ముందు సంవత్సరం 134 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి రెండు సంవత్సరాల్లో పంటల ఉత్పత్తి గననీయంగా పెరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అధిక దిగుబడి వంగడాలకు ఉపయోగిస్తున్న సాగుభూమి మెరుగయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాల వల్ల కూడా రాష్ట్ర వ్యవసాయ రంగంలో అనేక మార్పులు వచ్చాయి. ట్రాన్స్కో రైతులు చెల్లించవలసిన విద్యుత్ బకాయిలను సుమారు 1250 కోట్ల రూపాయలను రద్దు చేశారు. వ్యవసాయ రంగానికి చిన్న సన్నకారుల రైతులందరికీ ఉచితంగానే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. రైతులకు మౌలిక సలహాలను కల్పించడంలో ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. వ్యవసాయ అభివృద్ధిలో మౌలికమైన మార్పుల ద్వారా గ్రామీణ సౌభాగ్యానికి నూతన మార్గాలను నిర్మిస్తూ వ్యవసాయంగం పట్ల నూతన దృక్పథం ఏర్పరిచే బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. దీని ద్వారా గ్రామీణ పట్టణ వ్యత్యాసాలు తగ్గుతాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు గ్రామాల నుండి పట్టణాలకు వలస నివారించడానికి ప్రజలకు గ్రామాల్లోని ఉపాధి కల్పించే దిశగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరచడానికి సుస్థిరమైన ఆదికాభివృద్ధికి సామాజిక రాజకీయ స్థిరత్వానికి పట్టణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సమతుల్య అభివృద్ధి చెందడం అనేది ఎంతో కీలకం. దీనివల్ల మనం అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు. ఫలితంగా హరిత విప్లవంలో ముందడుగు ద్వారా భారతదేశమే కాక తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు స్వావలంబన విషయంలో ముందు వరసలో ఉన్నాయనడంలో సందేహం లేదు.

**పందిరి. శ్రీనివాసులు. ఎంఏ (జాగ్రఫీ),**
**బిఈడి, ఎంసీజె ( జర్నలిజం),**
**పిజిడిసిజె (జర్నలిజం), (ఉస్మానియా యూనివర్సిటీ).**



# కాలుష్యం ఎవరు ఎక్కువ చేశారో, వారే ఎక్కువ తగ్గించాలి'

ప్రపంచ వాతావరణ సంస్థ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం గాలిలో ఉండే కార్బన్ డయాక్సైడ్ పరిమాణం రికార్డు స్థాయిలో పెరిగింది. ఈ పెరుగుదల గ్లోబల్ వార్మింగ్ ప్రధాన కారణాలలో ఒకటిగా మారింది. 2023 నుండి 2024 మధ్య ప్రపంచ సగటు కార్బన్ డయాక్సైడ్ స్థాయి రికార్డు స్థాయిలో 3.5 పీపీఎం పెరిగింది. 1957లో కొలవడం మొదలుపెట్టిన తర్వాత ఇంత భారీ పెరుగుదల ఇదే తొలిసారి. దీనితో 2024లో గాలిలోని కార్బన్ డయాక్సైడ్ వాయువు స్థాయి గత 8 లక్షల సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా 423.9 పీపీఎంకు చేరుకుంది. 1960ల నుంచి కాలుష్యం పెరిగే వేగం దాదాపు మూడు రెట్లు ఎక్కువైంది. గతంలో నెమ్మదిగా పెరిగేది కానీ ఇప్పుడు ఒక్కసారిగా 3.5 పీపీఎంకు పెరగడం మరింత భయాన్ని కలిగిస్తోంది. దీనికి తోడు, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి ఇతర వేడిని పెంచే వాయువులు కూడా రికార్డు స్థాయికి చేరాయి. ఈ వాయువులన్నీ కలిసి 1990 నుంచి భూమిపై వేడిని నిల్వ చేసే శక్తిని 54 శాతం పెంచాయి.



**మానవ తప్పిదాలు – ప్రకృతి బలహీనత:**
?ఈ అతిపెద్ద పెరుగుదలకు ముఖ్యంగా రెండు ప్రమాదకరమైన కారణాలు ఒకటి మనం చేసే పనుల వల్ల విడుదలయ్యే కాలుష్యం, రెండు ప్రకృతిలో కాలుష్యాన్ని పీల్చుకునే శక్తి తగ్గడం. ఇది భూమిపై ఉన్న కార్బన్ చక్రంలో ఒక పెద్ద సమస్య ఏర్పడిందని సూచిస్తుంది. బొగ్గు, పెట్రోల్, గ్యాస్ వంటి శిలాజ ఇంధనా లను వాడకాన్ని తగ్గిస్తామని ప్రపంచ దేశాలు ప్రమాణాలు చేసినప్పటికీ వాటిని మండించడం ఆగలేదు. కార్బన్ డయాక్సైడ్ వాయువు పెరుగుదలలో ఎక్కువ భాగం ఇంకా ఈ శిలాజ ఇంధనాల నుంచే వస్తుంది. సాధారణంగా సముద్రాలు, అడవుల వంటి ప్రకృతి వ్యవస్థలను 'కార్బన్ సింక్‌లు' అంటారు. ప్రతి సంవత్సరం మనం విడుదల చేసే కాలుష్యంలో దాదాపు 50 శాతం వరకు ఇవి పీల్చుకుంటాయి. అయితే 2024లో వీటి కాలుష్యాన్ని పీల్చుకునే సామర్థ్యం తగ్గిందని ప్రపంచ వాతావరణ సంస్థ చెబుతోంది. వీటికి తోడుగా తీవ్రమైన వాతావరణ మార్పులు ప్రకృతి వైపరీత్యాలు కూడా ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి. 2024లో రికార్డు స్థాయి వేడి, ఎల్ నినో ప్రభావం వల్ల అమెజాన్, ఆఫ్రికా వంటి ప్రాంతాల్లో భయంకరమైన కరువులు, పెద్ద అటవీ మంటలు వచ్చాయి. ఈ మంటల ద్వారా అడవుల్లో నిల్వ ఉన్న భారీ మొత్తంలో కార్బన్ డయాక్సైడ్ వాయువు తిరిగి గాలిలోకి విడుదలవ్వడం ఈ పెరుగుదలను మరింత వేగవంతం చేసింది.

**ప్రకృతి సహకారం ఇవ్వట్లేదు – ప్రమాదకరమైన 'వలయం'**
?ఈ రికార్డు పెరుగుదల చూస్తుంటే, వాతావరణ సంక్షోభం నెమ్మదిగా జరగడం లేదు, ఇది తనకై తాను వేగాన్ని పెంచే ప్రమాదకరమైన వలయం లోకి మారుతోందనే హెచ్చరిక ఇస్తుంది. ముఖ్యంగా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే కాలుష్యాన్ని పీల్చుకునే కార్బన్ సింక్‌లు బలహీనపడటం. ఉష్ణోగ్రత పెరిగిన సముద్రాలు తక్కువ కార్బన్ డయాక్సైడ్ వాయువును పీల్చుకుంటాయి. అదే సమయంలో అవి ఆమ్లంగా మారి సముద్రంలోని జీవులకు ప్రమాదంగా మారుతాయి. భూమిపై కూడా, విపరీతమైన వేడి, కరువుల వల్ల మొక్కలు ఒత్తిడికి గురై కాలుష్యాన్ని తక్కువగా పీల్చుకుంటాయి. ఈ ఒత్తిడి తీవ్రమైతే భారీగా చెట్లు చనిపోతాయి, అరణ్యాలు కాలిపోతాయి. దీనివల్ల నిల్వ ఉన్న కార్బన్ తిరిగి గాలిలో కలిసి, ఆ అటవీ ప్రాంతం కాలుష్యాన్ని పీల్చుకోవడం మానేసి, కాలుష్యాన్ని విడుదల చేసే ప్రాంతంగా మారుతుంది. ఈ వలయం మనకు ఏం చెబుతోందంటే మనం కాలుష్యాన్ని తగ్గించినా లేదా ఆపినా, ప్రకృతి కూడా తన శక్తిని కోల్పోయి నిల్వ ఉన్న కార్బన్‌ను విడుదల చేయడం మొదలుపెడితే మొత్తం వాతావరణ వ్యవస్థ మరింత వేగంగా వేడెక్కుతుంది.

**దీర్ఘకాలిక ప్రభావం – ప్రపంచ దేశాలకు హెచ్చరిక**
?కార్బన్ డయాక్సైడ్ వాయువు చాలాకాలం వాతావరణంలో ఉండే కాలుష్య వాయువు, ఇది గాలిలో శతాబ్దాల పాటు ఉంటుంది. అందుకే 423.9 పీపీఎం స్థాయి అనేది తాత్కాలికం కాదు. ఇది రాబోయే తరాలకు కూడా అధిక ప్రపంచ ఉష్ణోగ్రతలకు దీర్ఘకాలిక కట్టుబాటును సూచిస్తుంది. ఈ వాయువులు పట్టి ఉంచే వేడి, మనం ఉద్గారాలను వెంటనే తగ్గించినా కూడా, భవిష్యత్తులో కరువులు, వరదలు లాంటి వాతావరణ మార్పులను, తీవ్రమైన విపత్తులను పెంచుతూనే ఉంటుంది. ఈ డేటా ప్రకారం పారిస్ ఒప్పందంలో నిర్ణయించిన 1.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత పరిమితిని చేరుకోవడం మరింత కష్టమని తెలుస్తోంది. ప్రపంచ వాతావరణ సంస్థ నివేదిక అంతర్జాతీయ విధానాలకు 'రెడ్ అలర్ట్'గా పనిచేస్తుంది. కాలుష్యాన్ని కేవలం 'తగ్గిస్తాం' అనే మాటలు చాలవు. శిలాజ ఇంధనాలను తక్షణమే పూర్తిగా విడిచిపెట్టాల్సిన అవసరాన్ని ఈ నివేదిక స్పష్టం చేస్తుంది. ప్రపంచ లక్ష్యాలను పెంచడంతో పాటు, కాలుష్యాన్ని పీల్చుకునే అడవులు, సముద్రాలను కాపాడడానికి కూడా ప్రయత్నాలు చేయాలి.

భారతదేశానికి సవాల్:
?ఈ రికార్డు స్థాయి బొగ్గుపులుసు వాయువు పెరుగుదల మన దేశానికి చాలా పెద్ద ప్రమాద ఘంటిక. ప్రపంచ దేశాలు కలిసి కాలుష్యాన్ని తగ్గించడంలో విఫలం కావడం వల్ల, వాతావరణం మరింత వేడెక్కి, తీవ్రమైన వాతావరణ మార్పులు మొదలయ్యాయి. ఈ మార్పుల వల్ల మన దేశంలోనే ఎక్కువ నష్టం జరుగుతుంది. ఊహించని వరదలు, భరించలేని ఎండలు, రుతుపవనాలలో మార్పులు వంటివి పెరిగి మన వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటాయి. ఇది పేద ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. వాతావరణ న్యాయం కోణంలో చూస్తే ఈ పెరుగుదల మనకు అన్యాయం. మన దేశంలో ఒక్కొక్క మనిషి చేసే కాలుష్యం అంటే తలసరి కాలుష్యం ధనిక దేశాల కంటే చాలా తక్కువ. కానీ పాత కాలం నుండి ఎక్కువ కాలుష్యం చేసిన ధనిక దేశాల తప్పుల వల్ల, ఇప్పుడు ఈ మార్పుల కష్టాన్ని మాత్రం మనమే ఎక్కువ భరించాల్సి వస్తోంది. ?ఈ పరిస్థితి మన ముందు ఒక పెద్ద సవాలును ఉంచుతోంది. అభివృద్ధి చెందుతున్న దేశంగా మనకు విద్యుత్, పరిశ్రమల కోసం శక్తి చాలా అవసరం. అందుకే మన మొత్తం కాలుష్యం పెరుగుతోంది. దీనిని తగ్గించడానికి మనం 2030 నాటికి 50 శాతం విద్యుత్తును సోలార్, పవన శక్తి వంటి కాలుష్యం లేని వనరుల నుండి పొందాలని అలాగే 2070 నాటికి పూర్తిగా కాలుష్యం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ ప్రయత్నాలు గొప్పవే. కానీ ప్రపంచ స్థాయిలో కాలుష్యం చాలా వేగంగా పెరుగుతోంది. కాబట్టి ధనిక దేశాలు తమ చారిత్రక తప్పులకు పరిహారంగా, మనకు వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి నిధులు, కొత్త టెక్నాలజీ వెంటనే ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేయాల్సిన సమయం ఇది. ఇకపై భారతదేశం వీటిని ఎదుర్కోడానికి చాలా గట్టిగా చేయాలి. కాలుష్యం లేకుండా వేగంగా కొత్త ఇంధన వనరులకు మారాలి. ప్రజలను కాపాడడానికి కరవును తట్టుకునే విత్తనాలు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు వంటివి నిర్మించాలి. వాతావరణ మార్పులకు ప్రపంచ వేదికపై పోరాడాలి. ధనిక దేశాలను బాధ్యులను చేయాలి. 'కాలుష్యం ఎవరు ఎక్కువ చేశారో, వారే ఎక్కువ తగ్గించాలి' అనే సిద్ధాంతాన్ని గట్టిగా నిలబెట్టాలి. ఈ రికార్డు కాలుష్యం పెరుగుదల అనేది మనమందరం మారాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

# అలనాటి మేటి చిత్ర రాజం దీపావళి

దీపావళి అనగానే వెంటనే స్ఫురణకు వచ్చేది ఆరు దశాబ్దాల క్రితం నాటి చిత్ర రాజం. ఈ చలనచిత్రంలో నందమూరి తారక రామారావు, సావిత్రి, కృష్ణకుమారి, ఎస్. వరలక్ష్మి, రమణారెడ్డి, ఎస్వీ రంగారావు, కాంతరావు తదితరులు నటించారు. ఈ చిత్రానికి ఎస్. రజనీకాంత్ దర్శకత్వం వహించగా, 1960లో ఈ సినిమా విడుదలైంది.

కార్తీకమాసం ప్రారంభానికి ముందు వచ్చే ఆశ్వయుజ కృష్ణ అమావాస్య దీపావళి అమావాస్యగా అంతకుముందు రోజు నరకపీడ వదిలిన నరక చతుర్దశి దినంగా జరుపుకుంటాం. దీపావళి పండుగ రావడానికి కారణం నరకవధ ప్రధాన మైనది. నరకు డు విష్ణు భక్తులను పెట్టే బాధలను, శ్రీకృష్ణుడి లీలను చూపుతూ ఈ సినిమా సాగుతుంది. సమయా సమయాలు పాటించక, సమయం కాని సమయంలో సంగమిస్తే, దేవతలకు కూడా దుష్ట స్వభావులైన పిల్లలే పుడతారని దీపావళి సినిమా ద్వారా గ్రహించ వచ్చును. హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహమూర్తి ఆగ్రహం చల్లారకుం డా ఉన్న స్థితిలో వరహామూర్తికి, భూదేవికి పుట్టిన సంతానమే నరకుడు. నరకుడు జన్మించిన సమయంలోనే భూదేవికి, శ్రీమహావిష్ణువు , తన చేతులతో నరకుని వధించనని మాట ఇస్తాడు.

దీపావళి సినిమా ప్రారంభంలో నరకుడు (ఎస్వీ రంగారావు) ఘోర తపస్సుకు మెచ్చి పరమ శివుడు సాక్షాత్కరిస్తాడు. నరకుడు పరమశివుని భక్తితో స్తుతి చేసి, అమరులపై విజయం, మరణం లేకుండా చిరంజీవిగా రెండు వరాలు కోరుతాడు. పరమశివుడు నీ తల్లి తప్ప నిన్ను ఎవరూ వధించలేరని చెప్పి అంతర్ధానం అవుతాడు.




కన్నతల్లి కొడుకుపై కత్తి దూయటం అసంభవం కాబట్టి, తనకు మరణం లేదని భావించిన నరకుడు, తన బలంతో రెచ్చిపోతాడు. దేవేంద్రుని పదవిని బలవంతంగా ఆక్రమిస్తాడు. ఇంకా దేవమాత అయిన అదితి దగ్గర నుండి చెవి కుండళాలు చేజిక్కుంచు కుంటాడు. సాధు జనులను భాదిస్తూ, తాను ఆనందిస్తూ ఉంటాడు. కృష్ణ భక్తులను బాధిస్తూ ఉంటాడు. పేరుకు తగ్గట్టుగానే ప్రజలకు భూలోకంలోనే నరకలోక యాతనలను చూపిస్తాడు.

ద్వారకలో, శ్రీకృష్ణుని (ఎన్టీ.రామారావు) ఆశ్రయంలో ఉన్న నాగదత్తుడి (గుమ్మడి) కూతురు అయిన వసుమతి (ఎస్.వరలక్ష్మి)ని నరకుడు వంచించి తన భార్యగా చేసుకుంటాడు. నారదుని (కాంతారావు) ద్వారా నరకుడి వంచన సత్యభామ (సావిత్రి), శ్రీకృష్ణులకు తెలుస్తుంది. నరకుడిని భర్తగా అంగీకరించిన వసుమతిని, నాగదత్తుడు నరకుని వధించమని చెబుతాడు. దానికి వసుమతి భర్తే తన దైవమని, తాను తన భర్తను చంపలేనని తేల్చి చెప్పడంతో నాగదత్తుడు నిష్క్రమిస్తాడు. కానీ తానే నరకుని చంపబోయి, నరకునికి చిక్కి చెరసాల పాలవుతాడు.

అజేయ బలపరాక్రమాలు కలిగిన నరకుడు తన బలగంతో సాధువులను యజయాగాదుల లోని హవిస్సులను తనకే అర్పించాలంటూ, వారిని హింసిస్తూ ఉంటాడు. నరకుడి చావు తన చేతిలో లేకపోవడంతో శ్రీకృష్ణుడు, నారదునితో నరకునికి హితవు చెప్పిస్తాడు. నారదుని హితవుని నరకుడు లెక్కపెట్టడు. ఇంకా రెచ్చిపోయి సాధు జనులను హింసించడం పెంచుతాడు, వారు చేస్తున్న యజ యాగాదులను ధ్వంసం చేయిస్తూ ఉంటాడు.

నారదుడి సలహామేరకు వసుమతి తన కొడుకుని, చెరసాలలో ఉన్న తన తండ్రి నాగదత్తుడి దగ్గరకు తీసుకు వెళుతుంది. ఈ విషయం గమనించిన నరకుడు తన కుమారుని వసుమతి దగ్గర నుండి తీసుకుని, వసుమతిని కూడా చెరసాలలో పెడతాడు. ఇంకా నరకుడు శ్రీకృష్ణుని వేషంలో వచ్చి లోకంలో ఉన్న పడచులను అపహరించుకు పోతాడు. ఈ విషయం సత్యభామకు తెలిసి, శ్రీకృష్ణుని నిలదీస్తుంది. కానీ కృష్ణుని మాటలచేత ఆపని కృష్ణుడు చేయలేదని గ్రహిస్తుంది. అయితే ఆపని నరకుడే చేసాడని, నారదునిచేత తెలుసుకున్న సత్యభామ, ఆ నరకుడిని అంతం చేస్తానని నారదుడుకి మాట ఇస్తుంది. ఇక నరకుడు, నాగదత్తుడి కనుగుడ్లు పీకించేస్తాడు. సాధు జనులను హింసించడం కొనసాగిస్తూ ఉంటాడు. శ్రీకృష్ణ సభకు నాగదత్తుడు, అదితి కూడా వచ్చి శ్రీకృష్ణ పరమాత్మతో నరకుని ఆకృత్యాలను మొరపెట్టు కుంటారు. దానితో శ్రీకృష్ణ పరమాత్మ, సత్యభామతో కలిసి నరకునితో యుద్ధానికి వెళతాడు. భూదేవి పుత్రుడైన నరకుడు, భూదేవి అవతారం అయిన సత్యభామ చేతిలో మరణిస్తాడు. నరక బాధలనుండి విముక్తి పొందిన ప్రజలు దీపాలు వెలిగించి, దీపావళి పండుగ చేసుకుంటారు.


వర గర్వితుడై, పీడిత బుద్ధితో ప్రజలను నరకయాతన పెట్టిన దుర్మార్గుడు నరకుడు. అందుకే భగవానుడు కన్నతల్లి చేతుతోనే మరణించేలా చేస్తాడు. లోక పీడితంగా మారితే, ప్రకృతిలోని మాతృ స్వభావం సహించదు, ఊరుకోదు. అలాగే నరకుని ఆకృత్యాలు విన్న సత్యభామ అతనిపై యుద్ధం చేస్తుంది. లోకాన్ని రక్షిస్తుంది.

అలుకా మానవయా జాలి బూనవయా నరకాధీశ్వరా త్రిలోకజీవ పాలాబీ ఓ దేవా కనలేవా మొర వినవా ఓ దేవా కనలేవా మొర వినవాబీ కరుణా చూడవయా వరమూ జూపవయా మురలీ మోహనా వినీల మేఘశ్యామాబీ

కూరిమి గొనుమా ఓ రాజశేఖర కూరిమి తీరకబీ జయ విజయీభవ గోపాలా ప్రతివీర భయంకర బాహుబలాబీ యదుమౌళి ప్రియసతి నేనే నాగీటు దాటి చనజాలడుగాబీ

సరియా మాతో సమరాన నిలువగలడాబీ దీనుల పాలీ దైవమందురే మౌనము నీకెల ఓ దేవా లాంటి ఈ సినిమా లోని పాటలు పాతతరం వారికి నిత్య జ్ఞాపకాలే. అలనాటి ఆపాత మధురాలలో దీపావళి తెలుగు పౌరాణిక సినిమా ఒకటి.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**



అలనాటి మేటి చిత్ర
రాజం దీపావళి

దీపావళి అనగానే వెంటనే స్ఫురణకు వచ్చేది ఆరు దశాబ్దాల క్రితం నాటి చిత్ర రాజం. ఈ చలనచిత్రంలో నందమూరి తారక రామారావు, సావిత్రి, కృష్ణకుమారి, ఎస్. వరలక్ష్మి, రమణారెడ్డి, ఎస్వీ రంగారావు, కాంతరావు తదితరులు నటించారు. ఈ చిత్రానికి ఎస్. రజనీకాంత్ దర్శకత్వం వహించగా, 1960లో ఈ సినిమా విడుదలైంది.

కార్తీకమాసం ప్రారంభానికి ముందు వచ్చే ఆశ్వయుజ కృష్ణ అమావాస్య దీపావళి అమావాస్యగా అంతకుముందు రోజు నరకపీడ వదిలిన నరక చతుర్దశి దినంగా జరుపుకుంటాం. దీపావళి పండుగ రావడానికి కారణం నరకవధ ప్రధాన మైనది. నరకు డు విష్ణు భక్తులను పెట్టే బాధలను, శ్రీకృష్ణుడి లీలను చూపుతూ ఈ సినిమా సాగుతుంది. సమయా సమయాలు పాటించక, సమయం కాని సమయంలో సంగమిస్తే, దేవతలకు కూడా దుష్ట స్వభావులైన పిల్లలే పుడతారని దీపావళి సినిమా ద్వారా గ్రహించ వచ్చును. హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహమూర్తి ఆగ్రహం చల్లారకుం డా ఉన్న స్థితిలో వరహామూర్తికి, భూదేవికి పుట్టిన సంతానమే నరకుడు. నరకుడు జన్మించిన సమయంలోనే భూదేవికి, శ్రీమహావిష్ణువు , తన చేతులతో నరకుని వధించనని మాట ఇస్తాడు.

దీపావళి సినిమా ప్రారంభంలో నరకుడు (ఎస్వీ రంగారావు) ఘోర తపస్సుకు మెచ్చి పరమ శివుడు సాక్షాత్కరిస్తాడు. నరకుడు పరమశివుని భక్తితో స్తుతి చేసి, అమరులపై విజయం, మరణం లేకుండా చిరంజీవిగా రెండు వరాలు కోరుతాడు. పరమశివుడు నీ తల్లి తప్ప నిన్ను ఎవరూ వధించలేరని చెప్పి అంతర్ధానం అవుతాడు.

కన్నతల్లి కొడుకుపై కత్తి దూయటం అసంభవం కాబట్టి, తనకు మరణం లేదని భావించిన నరకుడు, తన బలంతో రెచ్చిపోతాడు. దేవేంద్రుని పదవిని బలవంతంగా ఆక్రమిస్తాడు. ఇంకా దేవమాత అయిన అదితి దగ్గర నుండి చెవి కుండళాలు చేజిక్కుంచు కుంటాడు. సాధు జనులను భాదిస్తూ, తాను ఆనందిస్తూ ఉంటాడు. కృష్ణ భక్తులను బాధిస్తూ ఉంటాడు. పేరుకు తగ్గట్టుగానే ప్రజలకు భూలోకంలోనే నరకలోక యాతనలను చూపిస్తాడు.

ద్వారకలో, శ్రీకృష్ణుని (ఎన్టీ.రామారావు) ఆశ్రయంలో ఉన్న నాగదత్తుడి (గుమ్మడి) కూతురు అయిన వసుమతి (ఎస్.వరలక్ష్మి)ని నరకుడు వంచించి తన భార్యగా చేసుకుంటాడు. నారదుని (కాంతారావు) ద్వారా నరకుడి వంచన సత్యభామ (సావిత్రి), శ్రీకృష్ణులకు తెలుస్తుంది. నరకుడిని భర్తగా అంగీకరించిన వసుమతిని, నాగదత్తుడు నరకుని వధించమని చెబుతాడు. దానికి వసుమతి భర్తే తన దైవమని, తాను తన భర్తను చంపలేనని తేల్చి చెప్పడంతో నాగదత్తుడు నిష్క్రమిస్తాడు. కానీ తానే నరకుని చంపబోయి, నరకునికి చిక్కి చెరసాల పాలవుతాడు.

అజేయ బలపరాక్రమాలు కలిగిన నరకుడు తన బలగంతో సాధువులను యజయాగాదుల లోని హవిస్సులను తనకే అర్పించాలంటూ, వారిని హింసిస్తూ ఉంటాడు. నరకుడి చావు తన చేతిలో లేకపోవడంతో శ్రీకృష్ణుడు, నారదునితో నరకునికి హితవు చెప్పిస్తాడు. నారదుని హితవుని నరకుడు లెక్కపెట్టడు. ఇంకా రెచ్చిపోయి సాధు జనులను హింసించడం పెంచుతాడు, వారు చేస్తున్న యజ యాగాదులను ధ్వంసం చేయిస్తూ ఉంటాడు.

నారదుడి సలహామేరకు వసుమతి తన కొడుకుని, చెరసాలలో ఉన్న తన తండ్రి నాగదత్తుడి దగ్గరకు తీసుకు వెళుతుంది. ఈ విషయం గమనించిన నరకుడు తన కుమారుని వసుమతి దగ్గర నుండి తీసుకుని, వసుమతిని కూడా చెరసాలలో పెడతాడు. ఇంకా నరకుడు శ్రీకృష్ణుని వేషంలో వచ్చి లోకంలో ఉన్న పడచులను అపహరించుకు పోతాడు. ఈ విషయం సత్యభామకు తెలిసి, శ్రీకృష్ణుని నిలదీస్తుంది. కానీ కృష్ణుని మాటలచేత ఆపని కృష్ణుడు చేయలేదని గ్రహిస్తుంది. అయితే ఆపని నరకుడే చేసాడని, నారదునిచేత తెలుసుకున్న సత్యభామ, ఆ నరకుడిని అంతం చేస్తానని నారదుడుకి మాట ఇస్తుంది. ఇక నరకుడు, నాగదత్తుడి కనుగుడ్లు పీకించేస్తాడు. సాధు జనులను హింసించడం కొనసాగిస్తూ ఉంటాడు. శ్రీకృష్ణ సభకు నాగదత్తుడు, అదితి కూడా వచ్చి శ్రీకృష్ణ పరమాత్మతో నరకుని ఆకృత్యాలను మొరపెట్టు కుంటారు. దానితో శ్రీకృష్ణ పరమాత్మ, సత్యభామతో కలిసి నరకునితో యుద్ధానికి వెళతాడు. భూదేవి పుత్రుడైన నరకుడు, భూదేవి అవతారం అయిన సత్యభామ చేతిలో మరణిస్తాడు. నరక బాధలనుండి విముక్తి పొందిన ప్రజలు దీపాలు వెలిగించి, దీపావళి పండుగ చేసుకుంటారు.

వర గర్వితుడై, పీడిత బుద్ధితో ప్రజలను నరకయాతన పెట్టిన దుర్మార్గుడు నరకుడు. అందుకే భగవానుడు కన్నతల్లి చేతుతోనే మరణించేలా చేస్తాడు. లోక పీడితంగా మారితే, ప్రకృతిలోని మాతృ స్వభావం సహించదు, ఊరుకోదు. అలాగే నరకుని ఆకృత్యాలు విన్న సత్యభామ అతనిపై యుద్ధం చేస్తుంది. లోకాన్ని రక్షిస్తుంది.

- రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494



# మధురాక్షరాల... మృదుభాషి

## కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. విజయ్ కుమార్‌కు 'సాహితీ పరిశోధక రత్న' పురస్కారం

హైదరాబాద్, (నినాదం): తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్, దీపావళి సందర్భంగా రవీంద్ర భారతి వేదికగా ఆదివారం జాతీయ లెజెండరీ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ప్రముఖ కవి, భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ చైర్మన్, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు, కళారత్న, డా. బిక్కి కృష్ణ సభాధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎం నరసింహప్ప ఐఆర్ఎస్, గౌరవ అతిథిగా ప్రముఖ భాషా పరిశోధకులు, సాహితీవేత్త, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్‌గా నియమితులైన ఆచార్య డి.మునిరత్నం నాయుడు, విశిష్ట అతిథిగా తెలుగువన్ వ్యవస్థాపకులు, 'రాజధాని ఫైల్స్' చిత్ర నిర్మాత కంఠమనేని రవిశంకర్, ప్రత్యేక అతిథిగా ఆంధ్రప్రభ ఎడిటర్ వై. యస్. ర్. శర్మ, ఆత్మీయ అతిథులుగా విశ్వ పుత్రిక, గజల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పి. విజయలక్ష్మి పండిట్, విమల సాహితీ సమితి అధ్యక్షులు డా. జల్దీ విద్యాధర్ ఐఆర్ఎస్, రాజా వాసిరెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అతిథులు అందరి చేత జాతీయ లెజెండరీ పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ పి విజయ్ కుమార్ 23 వసంతాలుగా తెలుగుభాషా బోధన, సాహిత్య రంగంలో చేసిన విశేష కృషికి గాను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య డి.మునిరత్నం నాయుడు, కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ, అతిధులందరూ "సాహితీ పరి శోధక రత్న" పురస్కారం ప్రదానం చేశారు.



ఈ కార్యక్ర మంలో కొందరికికొందరికి జీవన సాఫల్య పురస్కారాలు కూడా ప్రదానం జీవన సాఫల్య పురస్కారాలు కూడా ప్రదానం చేశారు. పలువురు సాహితీ వేత్తలు, పరిశోధ కులు, డాక్టర్ పి. విజయ్ కుమార్‌ను అభినం దించడం జరిగింది.

### విజయీభవ! దిగ్విజయీభవ!

శ్రీకృష్ణుడు లాంటి బోధ
అర్జునుడి లాంటి విజయ కాంక్ష
పోతన లాంటి సహజ
పాండిత్యపు మధురిమ
విదురుడి లాంటి విజ్ఞాన కోవిదుడు
విద్యార్థుల పాలిటి గురు ద్రోణుడు
పాటలతో పాఠాలు
బోధించే గాయకుడు
తన నవ్వుతో అక్షరాలను
పండించగల నేర్పరి
విజ్ఞాన కాంతులు
విరజిమ్ముతున్న జ్ఞాన జ్యోతి
మధురాక్షరాల మృదుభాషి
విజయకుమార్.

కాలం ఆగిపోయిన చోట
నడిపించే అక్షరం అవుతాడు
లోకాన్ని నిద్రలేపేది సూర్యుడు అయితే
వెన్నెల కాంతుల్ని విరజిల్లేది చంద్రుడైతే
విద్యార్థుల పాలిట ప్రతిభను
జ్వలింప చేసే భానుడు విజయుడు.
ఎలాంటి అపజయాల హస్తమున
చిక్కని వాడు పాలల్లో నీళ్ల వలె
అందరితో కలిసిపోయేవాడు
పాల బుగ్గల చిన్నారుల నవ్వులకు
ముగ్ధుడయ్యేవాడు
కేంద్రీయ విశ్వవిద్యాలయంలో
విద్యార్థి దశలో బంగారు పతకమై
ఈనాడు తెలుగు భారతికి స్వర్ణాభరణమై
విరాజిల్లే విజ్ఞుడు విజయుడు.
విజయుడు ప్రసంగిస్తే
అద్భుతమే ఆశ్చర్య పోతుంది.
చమత్కారమే చలించిపోయి
సలాం కొడుతుంది.
విజయం అంటే ఎదురుచూస్తూ
కూర్చోవడం కాదు
ఎదురు నడుస్తూ పోవటమే
విజయ రహస్యమని
నమ్మి అడుగులు వేస్తున్న వాడు.
సక్సెస్ అంటే తాను విజయవంతం
కావటం కాదని
ఎందరినో విజేతలుగా మలచటమే
నిజమైన సక్సెస్ అని భావించేవాడు.
అతని మాటలో, పాఠంలో
కంఠంలో, కవిత్వంలో
విజయచైతన్యం
శంఖారావమై ప్రతిధ్వనిస్తుంది.

వి.. విజ్ఞానానికి వికాసానికి
జ.. జయానికి, జన్మ సార్థకతకి
య.. యశస్సుకి
కు.. కురిపించే కరుణకి, కటాక్షానికి
మా.. మానవత్వానికి, మంచితనానికి,
ర్.. రాజసానికి రియాలిటీకి
రారాజు మనసున్న మహారాజు
డా. పి. విజయకుమార్

### సాహిత్య సేవలు:-

- ఆజాదీకా అమృత్ మహోత్సవ్, ఏక్‌భారత్ శ్రేష్ఠభారత్ కార్యక్రమాలకు సమన్వయకర్తగా వ్యవహరించడం
- 7 జాతీయ సదస్సుల నిర్వహణ
- 41 అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణ
- 106 జాతీయ సదస్సులలో పత్ర సమర్పణ
- 72 పరిశోధన, సాహిత్య వ్యాసాల ప్రచురణ
- వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో 105 ఎక్స్‌టెన్షన్ ఉపన్యాసాలివ్వడం
- పి.జి. తెలుగు ప్రాజెక్టుల పర్యవేక్షణ.
- పరిశోధన మార్గదర్శకునిగా (రీసెర్చి గైడ్‌గా) వ్యవహరించడం
- 12 సంవత్సరాలకు పైగా ఆయా పత్రికలకు ఎడ్యుకేషన్ కాలమిస్ట్‌గా వ్యవహరించడం
- "తెలుగు వెలుగు" పత్రికలలో అనేక వ్యాసాలు ప్రచురితం
- 21 రేడియో ప్రసంగాలు
- ఇంటర్మీడియట్ ప్రభుత్వ తెలుగు పాఠ్యపుస్తకాలకి సంపాదకులుగా, రచయితగా వ్యవహరించడం
- విశ్వవిద్యాలయ నిధుల సంఘం (యు.జి.సి.) మైనర్ రీసెర్చి ప్రాజెక్టు పూర్తి చేయడం
- కళాశాల విద్యాశాఖ మన టి.వి. ప్రత్యక్ష ప్రసారాల ద్వారా పాఠ్యాంశాల బోధన
- "రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్" తెలుగు శాఖలో వీడియో పాఠ్యాంశాల రూపకల్పన.
- పి.జి.యు.జి. ఇంటర్మీడియట్ పాఠ్యాంశాల పాఠ్య ప్రణాళికా సంఘ సభ్యునిగా వ్యవహరించడం
- 'భావవీణ' మాసపత్రికకు సంపాదకవర్గ సభ్యునిగా వ్యవహరించడం
- నాక్ కో-ఆర్డినేటర్‌గావ్యవహరించడం
- అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా వ్యవహరించడం
- ఎన్.సి.సి. కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించడం


### విశిష్ట పురస్కారాలు :-

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది సాహిత్య పురస్కారం - 2018
- ఆటా పురస్కారం 2017 - గురజాడ సాహిత్య పురస్కారం 2017
- వెన్నెల సాహిత్య పురస్కారం 2017 - తెలుగుభాషాసేవ విశిష్ట పురస్కారం.
- కర్నూలు జిల్లా యువజన ప్రభుత్వ యువజన సాహిత్య పురస్కారం 2017
- అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఉత్తమ అధ్యాపక పురస్కారం
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖలో భాగంగా కళాశాల విద్యాశాఖచే "రాష్ట్రస్థాయి ఉత్తమ తెలుగు అధ్యాపక పురస్కారం (2014)"
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖచే "ఇంటర్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఫోరంలో భాగంగా "ఉత్తమ పరిశోధన పత్ర ప్రశంసా పత్రం" (2014)
- జిల్లాస్థాయి ఉత్తమ తెలుగు అధ్యాపక పురస్కారం.
- కర్నూలు జిల్లా కలెక్టర్ గారిచే ఉత్తమ తెలుగు భాషా సేవ విశిష్ట పురస్కారం
- కర్నూలు జిల్లా ఉగాది కవితా పురస్కారం.

### ముద్రిత గ్రంథాలు:-

- సమాజ పరిణామ క్రమంలో ఆధునిక కవిత్వ పాత్ర • వ్యాస విపంచి • ఆధునిక కవిత్వానుశీలనం
- అనేక • శతజయంతి సాహితీమూర్తులు • మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ సాహితీ వైభవం
- మన సంప్రదాయ తెలుగు సాహిత్యం • పర్యాలోచనం • తెలుగు భాషాశాస్త్రం-మౌలిక భావనలు
- పెదపాటి జగ్గన ప్రబంధ రత్నాకరం-పరిశీలన • నేటి తెలుగు సినిమా భాష సాహిత్యం -విభిన్న ధోరణులు
- తెలుగు బోధన పద్ధతులు • అమరావతి • ప్రాచీన సాహిత్యదీపిక • ఆధునిక సాహిత్య దీపిక
- తెలుగు విజయం • అమరధామం • సాహితీ • నైతికత, మానవీయ విలువలు
- ఎథిక్స్ & హ్యూమన్ వాల్యూస్ ప్రభుత్వ ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలకు సంపాదకులుగా, రచయితగా వ్యవహరించారు

# థైరాయిడ్ ఉన్నవారు ఏయే ఆహారాలను తినాలి..? వేటిని తినకూడదు..?



థైరాయిడ్ అనేది ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఒకప్పుడు ఈ వ్యాధి అంటేనే ఎవరికీ తెలిసేది కాదు. కానీ ఇప్పుడు చిన్నారులు సైతం థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్నారు. అందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. పోషకాహార లోపం, వంశ పారంపర్యత ఇందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. అయితే థైరాయిడ్‌లో రెండు రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. హైపో, హైపర్ థైరాయిడిజం అని రెండు రకాల థైరాయిడ్ సమస్యలు ఉంటాయి. వీటిల్లో ఏది ఉన్నా సరే డాక్టర్ సూచించిన మేరకు మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా థైరాయిడ్ ఉన్నవారు కొన్ని రకాల ఆహారాలను మాత్రమే తినాల్సి ఉంటుంది. కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండాలి.

**అయోడిన్ ఉండే ఆహారాలు..**

థైరాయిడ్ ఉన్నవారు అయోడిన్ ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. అలా అని చెప్పి అయోడైజ్డ్ సాల్ట్‌ను అధికంగా తినకూ డదు. ఉప్పును మోతాదులోనే తినాలి. కానీ అయోడిన్ అధికంగా ఉండే ఇతర ఆహారాలను తినాల్సి ఉంటుంది. అలాగే కోడిగుడ్లు, పెరుగు, చేపలు వంటి ఆహారాలను తింటే మేలు జరుగుతుంది. థైరాయిడ్ సమస్య ఉన్నవారు సెలీనియం ఉన్న ఆహారాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. బ్రెజిల్ నట్స్ లో సెలీనియం అధికంగా ఉంటుంది. రోజుకు 2 బ్రెజిల్ నట్స్‌ను తింటున్నా ఉపయోగం ఉంటుంది. కోడిగుడ్లు, పొద్దు తిరుగుడు విత్తనాల్లోనూ సెలీనియం అధికంగా ఉంటుంది. కనుక ఈ ఆహారాలను కూడా తినవచ్చు. అలాగే జింక్ ఎక్కువగా ఉండే మటన్, చికెన్, గుమ్మడికాయ విత్తనాలు, శనగలు, జీడిపప్పు, పెరుగును తింటే మేలు జరుగుతుంది.

**వీటిని తినకూడదు..**

థైరాయిడ్ ఉన్నవారు బ్రోకలీ, కాలిఫ్లవర్, క్యాబేజీ వంటి కూరగాయలకు దూరంగా ఉండాలి. లేదంటే సమస్య మరింత ఎక్కువవుతుంది. ఫైబర్ అధికంగా ఉండే తృణ ధాన్యాలు, పండ్లు, ఇతర కూరగాయలు, పప్పు దినుసులను తినవచ్చు. ఆలివ్ ఆయిల్, అవకాడోలు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే చేపలు, అవిసె గింజలు, వాల్ నట్స్‌ను తింటున్నా ఉపయోగం ఉంటుంది. సోయా ఉత్పత్తులైన టోఫు, సోయా పాలకు దూరంగా ఉండాలి. థైరాయిడ్ ఉన్నవారు సోయా ఉత్పత్తులను అసలు తీసుకోకూడదు. లేదంటే అవి థైరాయిడ్ మందుల పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి. దీంతో సమస్య మరింత ఎక్కువవుతుంది. అలాగే ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, చక్కెరలు, మద్యం వంటి ఆహారాలకు దూరంగా ఉండాలి.

**వీటిని కూడా తీసుకోవచ్చు..**

థైరాయిడ్ ఉన్నవారు అయోడిన్ లేని ఉప్పును తినకూడదు. కేవలం అయోడిన్ ఉన్న ఉప్పునే తినాల్సి ఉంటుంది. అధిక కొలెస్ట్రాల్ ఉంటే కోడిగుడ్డు లోపలి సొన తీసేసి కేవలం తెల్ల సొనను తినవచ్చు. అలాగే పాలు, చీజ్, పెరుగులోనూ అయోడిన్ ఉంటుంది. వీటిని కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. కానీ కొవ్వు తీసిన పాలు అయితే మంచిది. అలాగే నారింజ పండ్లను తింటుండాలి. థైరాయిడ్ ఉన్నవారికి ఇవి మేలు చేస్తాయి. ఐరన్ అధికంగా ఉండే పాలకూరను, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కలిగిన పసుపును కూడా తీసుకోవాలి. తృణ ధాన్యాలను రోజూ తింటుంటే మేలు జరుగుతుంది. టీ, కాఫీ, సోడా, చాకొలెట్ వంటి వాటికి దూరంగా ఉండాలి. బ్లాక్ కాఫీ లేదా బ్లాక్ టీ, గ్రీన్ టీ, హెర్బల్ టీలను సేవించవచ్చు. థైరాయిడ్ ఉన్న వారికి కొందరికి గ్లూటెన్ సెన్సిటివిటీ ఉంటుంది. అలాంటి వారు గోధుమ పిండి తినకూడదు. చిరు ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇలా థైరాయిడ్ ఉన్నవారు ఆయా ఆహారాలను తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఆరోగ్యంగా ఉండవచ్చు.

## మార్కెట్



### స్కోడా ఒక్టావియా నయా మాడల్

**ధర రూ.49.99 లక్షలు**

దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను పరిచయం చేసింది స్కోడా ఇండియా. ఒక్టావియా పరిధిని మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను తీసుకొచ్చింది. కేవలం 100 యూనిట్లు మాత్రమే విక్రయించనున్న ఈ కారు ధర రూ.49.99 లక్షలుగా నిర్ణయించింది. రెండు లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో తయారైన ఈ కారు 6.4 సెకండ్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్నది. గంటకు 250 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది.

# జీఎస్‌టీ ధమాకా - అమ్మకాల మోత




జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో పండగ సీజన్‌లో దేశవ్యాప్తంగా అమ్మకాల మోత మోగిందని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. దీపావళి వెలుగుల కంటే అమ్మకాల వృద్ధే దేదీప్యమానంగా వెలిగిపోయినట్లు పేర్కొంది. వాహన రంగం నుంచి ఇ-కామర్స్ వరకు ప్రతి రంగంలో ఈ వెలుగులు స్పష్టంగా కనిపించాయని వెల్లడించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేవలం జీఎస్‌టీ రేట్లు తగ్గించడమే కాకుండా వినియోగదారుల నైతిక స్థైర్యాన్ని పెంచారని, దీనివల్ల నవరాత్రుల్లో దేశంలో అతిపెద్ద వినియోగతరంగాలను సృష్టించిందని పేర్కొంది. పండగలు, వివాహాల సీజన్ టర్నోవర్ రూ.7 లక్షల కోట్లను మించిపోయింది. దేశీయంగా ఇటీవలి కాలంలో వినియోగదారులు పెద్దఎత్తున చేసిన ఖర్చు ఇదే. పాత జీఎస్‌టీ రేట్ల చివరి రోజైన సెప్టెంబర్ 21న రూ.1.18 లక్షల కోట్ల మేర ఉన్న డిజిటల్ చెల్లింపులు, 22వ తేదీకల్లా అవి పది రెట్లు పెరిగి రూ.11.31 లక్షల కోట్లకు ఎగబాకాయి. దిల్లీలో పండుగ విక్రయాలు రూ.75 వేల కోట్లమేర జరిగినట్లు అంచనా. రూ.2,500లోపు దుస్తులపై రేట్లు తగ్గించడం వల్ల అహమ్మదాబాద్ నూలు వస్త్ర డిమాండ్ సుమారు 10% పెరిగింది.

ప్రీమియం ఉత్పత్తుల హుషారు వినియోగవస్తువుల అమ్మకాలు 40-45% పెరిగాయి. ఇందులో ప్రీమియం ఉత్పత్తులు ముందు వరుసలో ఉన్నాయి. హేయర్ సంస్థ 85% వృద్ధిని ప్రకటించింది. రూ.2.5 లక్షలకుపైబడిన ధరలున్న 85, 100 అంగుళాల టీవీలు దాదాపు అన్నీ అమ్ముడుపోయాయి. రిలయన్స్ రిటైల్ అమ్మకాలు గత ఏడాదితో పోలిస్తే 20-25% పెరిగాయి. ఇందులో భారీ తెరల టీవీలు, స్మార్ట్‌ఫోన్లు అధికంగా ఉన్నాయి. విజయ్‌సేల్స్, ఎల్‌జీ, గోద్రెస్ అప్లయిన్సెన్ అన్నీ రెండంకెల వృద్ధిని ప్రకటించాయి.

**ఇ-కామర్స్ జోరు..**

అమెజాన్ ఇండియాను ఈ పండగల సీజన్‌లో 276 కోట్ల సార్లు వినియోగదారులు సందర్శించారు. ఇందులో 70% మంది ద్వితీయ, తృతీయశ్రేణి నగరాల వారే. మెట్రోనగరాల్లో అమెజాన్‌కు అదే రోజు, మరుసటి రోజు డెలివరీలు 29% పెరిగాయి. ద్వితీయ, తృతీయ శ్రేణినగరాల్లో రెండు రోజుల్లో చేసే డెలివరీలు 37% ఎగబాకాయి. తద్వారా ఇ-కామర్స్ గ్రామీణ, పట్టణ శివారుప్రాంతాల్లోకి వెళ్లినట్లు స్పష్టమవుతోంది. మీషో ప్లాట్‌ఫామ్‌నూ 206 కోట్ల సార్లు వినియోగదారులు సందర్శించారు. దసరా వారంలోనే 117 మిలియన్ గంటలు షాపింగ్ చేశారు.

**ధన్‌తేరస్ వాహన విక్రయాలు...**

మారుతీ సుజుకీ ఇండియా ధన్‌తేరస్ సందర్భంగా 50,000 కార్లకు పైగా విక్రయిస్తామని అంచనా వేసింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా గత ఏడాది 14,000 కార్లను విక్రయించగా, ఈసారి 20 శాతానికి పైగా వృద్ధి నమోదు చేస్తామని తెలిపింది. 'సుమారు 41,000 డెలివరీలు చేశాం. మరో 10,000 మంది ఆదివారం డెలివరీలు తీసుకుంటామని తెలిపార'ని మారుతీ సుజుకీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మార్కెటింగ్ అండ్ సేల్స్) పార్థో బెనర్జీ వెల్లడించారు.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో ఏఐ వల్ల ఉద్యోగాల కోత ఉండదు: సీఈవో

ప్రైవేటు రంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తమ సంస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా ఉద్యోగ కోతలు ఉండబోవని స్పష్టం చేసింది. బ్యాంకు ప్రస్తుతం జెనరేటివ్ ఏఐ సహా పలు సాంకేతిక రంగాల్లో ప్రయోగాలు చేపడుతోందని, వాటి ఫలితాలు వచ్చే 18-24 నెలల్లో కనిపిస్తాయని హెచ్‌డీఎఫ్‌సీ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ శశిధర్ జగదీశ్ తెలిపారు. తమ బ్యాంక్‌లో ఏఐ వల్ల ఎటువంటి ఉద్యోగాల కోత ఉండదని, ఏఐ వినియోగం ద్వారా బ్యాక్‌ఎండ్ సిబ్బందిని ఫ్రంట్‌ఎండ్ లేదా టెక్నాలజీ వైపు మళ్లించే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఏఐ ప్రభావంతో పలు రంగాల్లో ఉద్యోగాలు తగ్గిపోతాయన్న ఆందోళనల నడుమ ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గత ఆరు నెలల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 5,000 మందిని నియమించుకుందని, దీంతో సెప్టెంబర్ చివరి నాటికి సిబ్బంది సంఖ్య 2.20 లక్షలకు చేరిందని శశిధర్ జగదీశ్ తెలిపారు. భారత మార్కెట్లో ఫైనాన్షియల్ సర్వీసులకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయని, వినియోగదారులతో నేరుగా కనెక్ట్ అయ్యే ఫ్రంట్‌లైన్ సిబ్బంది అవసరం మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి, వినూత్న ఆవిష్కరణల ద్వారా ముందుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం సాంకేతిక రంగంలో బ్యాంకు ప్రయత్నాలు కొనసాగిస్తోందని, సరైన సమయం వచ్చినప్పుడు




వాటిని వెల్లడిస్తామని ఆయన అన్నారు. బ్యాక్‌ఎండ్ సిబ్బందిని తగ్గించి వారినే ఫ్రంట్‌ఎండ్‌లో వినియోగించుకుంటామన్నారు.

# ఫాస్టాగ్ వార్షిక పాస్‌నూ గిఫ్ట్‌గా ఇవ్వొచ్చు

దేశ జాతీయ రహదారులపై అతి తక్కువ ఖర్చుతో ప్రయాణించేందుకు వీలుగా కేంద్రం తీసుకొచ్చిన ఫాస్టాగ్ వార్షిక టోల్‌పాస్‌ను మీకు నచ్చిన వారికి గిఫ్ట్‌గానూ ఇవ్వొచ్చని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ పేర్కొంది. దీపావళి పండగ వేళ ఈ కొత్త ఆప్షన్‌ను తీసుకొచ్చింది. రాజమార్గ ద్వారా ఈ పాస్‌ను బహూకరించొచ్చని పేర్కొంది. యాప్‌లోని యాడ్ పాస్ విభాగంలోకి వెళ్లి మీరు గిఫ్ట్‌గా ఇవ్వాలనుకుంటున్న వ్యక్తి వాహన నంబర్, కాంటాక్ట్ వివరాలు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంది. ఓటీపీ వెరిఫికేషన్ తర్వాత వార్షిక పాస్ యాక్టివేట్ అవుతుందని ఎన్‌హెచ్‌ఏఐ ఓ ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా 1150 టోల్‌ప్లాజాల వద్ద టోల్ ప్లాజాల వద్ద ఈ ఫాస్టాగ్ వార్షిక పాస్ చెల్లుబాటు అవుతుంది. ఒక్కసారి రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకుంటే ఏడాది పాటు లేదా 200 సార్లు (ఏదిముందైతే అది) టోల్‌ప్లాజాలు దాటొచ్చు. ఇది కేవలం ప్రైవేటు నాన్ కమర్షియల్ వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది. రాజమార్గ యాప్‌లో యాక్టివేట్ చేసుకన్న రెండు గంటల్లో ఈ పాస్ యాక్టివేట్ అవుతుంది. ఈ ఏడాది ఆగస్టు 15న ఈ పాస్‌ను తీసుకురాగా.. రెండు నెలల్లో 25 లక్షల మంది ఎంపిక చేసుకున్నారు. 5.67 కోట్ల లావాదేవీలు జరిగాయని ఎన్‌హెచ్‌ఏఐ వెల్లడించింది. టోల్‌ప్లాజాల్లో అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లపై ఫిర్యాదు చేసే వాహనదారుల ఫాస్టాగ్ అకౌంట్లకు రూ.1,000 బహుమతి రూపంలో జమచేస్తామని ఇటీవల ఎన్‌హెచ్‌ఏఐ ప్రకటించింది. ఈ రివార్డు అక్టోబరు 31 వరకు మాత్రమే అమలులో ఉంటుందని స్పష్టంచేసింది. జాతీయ రహదారుల వాడకందారులు 'రాజమార్గ్ యాత్ర' యాప్‌ను ఉపయోగించి తమ యూజర్‌నేమ్, లొకేషన్, వాహన రిజిస్ట్రేషన్ నంబర్, మొబైల్ నంబర్ వంటి వివరాలతో పాటు అపరిశుభ్రంగా ఉన్న టోల్‌ప్లాజా శౌచాలయాల చిత్రాలను అప్‌లోడ్ చేయవచ్చని అధికారిక ప్రకటన తెలియజేసింది. టోల్ ప్లాజా టాయిలెట్ల అపరిశుభ్రతపై ఈ పద్ధతిలో ఫిర్యాదుచేసే అర్హత గల వాహనదారులకు రూ.1,000 ఫాస్టాగ్ రీఛార్జి రూపంలో అందిస్తామని ప్రకటన తెలిపింది.



## మోదీ దీపావళి కానుక జీఎస్టీ తగ్గింపు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**

**లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు పటాసులు పంపిణీ**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్19, (నినాదం):** దీపావళి పండుగ సందర్భంగా మల్కాజిగిరి నియోజక వర్గం యాప్రాల్ సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు పటాకులు పంపిణి చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి అద్యక్ష్యుడు రాంచందర్ రావు ముఖ్య అతిధిగా హాజరై ఆయన చేతుల మీదుగా పిల్లలకు పటాకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పండుగ కానుకగా జి ఎస్ టి తగ్గించింది అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి ఈ సందర్భంగా వారు కృతజ్ఞులు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అద్యక్ష్యుడు ఆదిత్య, కార్పొరేటర్ మీనా ఉపేందర్, ధనలక్ష్మి, సీనియర్ నాయకులు ఆర్కె శ్రీనివాస్, భానుప్రకాష్, రమణారెడ్డి, రమేష్ యాదవ్, పర్వతాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరాన్ని ప్రారంభించిన మోహన్ రెడ్డి



**కాప్రా, అక్టోబర్ 19 ( నినాదం) :** నాచారం డివిజన్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ భవనంలో ఉచిత కంటి శిబిరాన్ని మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కా ప్రకాష్, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, గద్ద కాంతి కిషోర్, అమరేందర్ సాయిబాబా చారి, నాగేశ్వర్, శ్రీశైలం, జగన్నాథం ఎల్లేష్, యాదగిరి, సావిత్రి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**అల్వాల్, అక్టోబర్ 19 (నినాదం):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల విజయపురి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు గత 45 సంవత్సరాలు తర్వాతభాస్కర్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఒక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. దాదాపు 45 సంవత్సరముల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 50 పూర్వ విద్యార్థులు కలిసి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికి ఒకరు ఆప్యాయతగా పలకరించుకున్నారు. ఎన్నో రోజులుగా ఎదురుచూసిన ఈ కలయిక అందరిని ఒకచోట కలిపి నందుకు ఎంతో సంతోషపడ్డారు.

# సమాన పనికి సమాన జీతం

**పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ**

**స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి**

**జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ రేవతి కళ్యాణి**




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్19,(నినాదం):** సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శ్రామిక మహిళ సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా కన్వీనర్ ఎం రేవతి కళ్యాణి మాట్లాడుతూ శ్రామిక మహిళలకు పని ప్రదేశాలలో రక్షణ కల్పించాలని, మహిళలకు సమాన పనికి సమాన వేతనం, మున్సిపల్ ,ఆశా కార్మికులకు మాస్కులు ఇవ్వాలని అన్నారు. స్కీం వర్కర్లను కార్మికులు కార్మికులుగా గుర్తించి కనీస వేతనం26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ డబ్ల్యూ కార్మికులకు వెల్ఫేర్ బోర్డ్ నుండి మహిళలకు సౌకర్యాలు పెంచాలి అని డిమాండ్ చేశారు మహిళా కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ కల్పించాలని అంగనవాడి మధ్యాహ్న భోజనం కార్మికులకు రావాల్సిన బిల్లులు ప్రతి నెలకి చెల్లించాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు శ్రామిక మహిళలపై వివక్ష ఆర్థిక భారాలు మోపుతున్నామని ఇది సరైన పద్ధతి కాదని వారికి ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే ఇచ్చి ప్రతినిలా బిల్లులు చెల్లించాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు మున్సిపల్ కార్మికులకు ఆదివారం సెలవులు పండగ సెలవులు ఇవ్వకపోతే పోరాటం చేస్తామని హెచ్చరించారు. జిల్లా శ్రామిక మహిళ కో కన్వీనర్ బి.శోభరాణి మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లకు 26000 కనీస వేతనం ఇవ్వాలని మహిళల పట్ల వివక్ష చూపకూడదని మహిళలకు పని ప్రదేశాలలో భద్రత కల్పించాలని కోరారు. సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ కరువైందని శ్రామిక మహిళలపై జరుగుతున్న అరాచకాల్ని ప్రభుత్వం చూసి నిలబెడుతుందని ఇది సరైన పద్ధతి కాదని కేంద్ర ప్రభుత్వ వెంటనే శ్రామిక మహిళ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పనిగంటలు పెంచుతూ మహిళలను దోపిడీ చేసేవారికి మద్దతు తెలుపుతున్నారు పార్లమెంట్లో మహిళలపై అసభ్యంగా మాట్లాడుతున్న సభ్యులని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ బి శోభారాణి అల్వాల్ ప్రాజెక్ట్ కార్యదర్శి శివరాణి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అనిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇండస్ట్రియల్ మున్సిపల్ ఆశా వర్కర్ అంగన్వాడి మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**కాప్రా, అక్టోబర్ 19 ( నినాదం) :** కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనివాస్ నగర్ హౌసింగ్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. దశలవారీగా అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఎ.ఎస్.రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ ను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధిలో కాలనీ సంక్షేమ సంఘం కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నగర్ హౌసింగ్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వివిఎస్ఎన్ సత్యనారాయణ (నాగు), ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్. రాజిరెడ్డి, జి. రమేష్, ప్రధాన కార్యదర్శి జి. సద్గుణ చారి, సంయుక్త కార్యదర్శిగా కె. చంద్ర రెడ్డి, ఎం. శశిధర్ రావు, బి. నరసింహారెడ్డి, కోశాధికారిగా సిహెచ్. కృష్ణారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షుడు గూడూరు సుదర్శన్ రెడ్డి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు దుడక దశరథ, తల్లాప్రగడ మహేష్, పంజాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**కాప్రా, అక్టోబర్ 19 (నినాదం) :** మీర్పేట్ – హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ నగర్ బస్తీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కమాన్ నిర్మాణం చేయుటకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘం ఈ కార్యక్రమం బస్తీ కోసం చేపట్టారని, మంచి శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు పోలేపాక అంజయ్య, బీజేపీ డివిజన్ అధ్యక్షులు మునుగంటి రాంప్రదీప్, బస్తీ అధ్యక్షులు సింగపాక లింగం, తాళ్లపల్లి లింగం, కొయ్యడ జైపాల్, జమలయ్య, అనోక్, నాగరాజు మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..





**కొలను హనుమంత రెడ్డి**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రాంతి నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు సమావేశమై తమ కాలనీలో గత ప్రభుత్వంలో నోచుకోని మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నాయకత్వంలో వేగంగా జరుగుతుండటాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి ని క్రాంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ "ప్రజల సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మొత్తం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రతి కాలనీకి మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్ వంటి పనులను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కుత్బుల్లాపూర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొలన్ జీవన్ రెడ్డి, 1వ డివిజన్ అధ్యక్షులు రాజి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు, సిద్ధనోళ్ళ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాషిని బుగ్గారెడ్డి, గంజి కోటేశ్వరరావు, గొల్ల నరసింహులు, రాఘవేంద్ర రెడ్డి, కృష్ణ చైతన్య కోటగిరి, గంజి ప్రభాకర్, హరిబాబు తోట, సుర రాజా సామయ్య (రాజ సుర), నరేష్ కుమార్, భీమ్ రెడ్డి, వంశి రెడ్డి, శ్రీధర్, మంతటి ప్రకాష్, విజయ్ సింహ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధిలో పూర్తి సహకారం అందిస్తా..

**కేఎం ప్రతాప్ గౌడ్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, 132 జీడిమెట్ల డివిజన్ బీరప్ప నగర్ లో, బస్తీ వాసులు నూతన సంక్షేమ సంఘ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన సంక్షేమ సంఘం సభ్యులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ను మర్యాదపూర్వగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులకు కే యం ప్రతాప్ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సాహూ, కోశాధికారి మధుసూదన్, సంయుక్త కార్యదర్శి నరేంద్ర, సలహాదారులు కోటేశ్వరరావు, కృష్ణారెడ్డి, లక్ష్మయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి స్టేడియానికి శ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19 (నినాదం):** క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి, జీవిత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ, జట్టుకృషి క్రమశిక్షణ వంటి లక్షణాలను అలవర్చుకోవడానికి ఎంతో దోహదపడతాయని శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. క్రీడల వలన శరీరానికి శక్తినివ్వడంతో పాటు, మానసిక ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంచుతాయన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ ను వీక్షించడానికి శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం శనివారం తమ పాఠశాల విద్యార్థులను తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి జీవితం లో క్రీడలు ఎంతో ప్రాముఖ్యమని, క్రీడలు చిన్నారుల మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అందుకే మా పాఠశాల లో క్రీడలకు పెద్ద పీట వేస్తామని తెలిపారు. బుధవారం జరిగిన టోర్నమెంట్ లో సొంటిరెడ్డి పున్నారెడ్డి, వైస్ చైర్మన్ చైతన్యా పున్నారెడ్డిలు విజేతలకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, ఇతర బహుమతులు అందచేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**భరత్ సింహారెడ్డి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ బీరప్ప నగర్ కాలనీలో రోడ్డు డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి దృష్టికి కాలనీ వాసులు తీసుకువచ్చారు. కాలనీ వాసులతో కలిసి ఆదివారం ఆయన కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే జయంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సంతోష్,కృష్ణా రెడ్డి,నార్లకంటి ప్రతాప్, వెంకటేష్, కోటేశ్వరరావు, పి.వెంకటేష్, సాహు, బాల్ రెడ్డి, మధుసూదన్,మంగయ్య, సురేష్,నరేందర్, కుమార్,రాజు, శ్రీకాంత్, తిరుపతి, కొండయ్య పటేల్, మురళీధర్ రావు, రాకేష్,నాగి రెడ్డి,ఎస్.ఎన్.రాజు, సాల్మోహన్ రావు, రాము తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక కార్యక్రమాలకు, ఉత్సవాలకు కేంద్రంగా..

## కురుమ సంఘం భవనాన్ని నిర్మింపజేస్తాం

**ఎమ్మెల్యే కెపి వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19 (నినాదం):** ఈ 132 – కుత్బుల్లాపూర్ డివిజన్ బీరప్ప నగర్ లో కామరాతి బీరప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో నూతనంగా ఎమ్మెల్యే తన సొంత ఖర్చుతో నిర్మించేస్తున్న కమ్యూనిటీ హాల్ భవనాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు, సామాజిక కార్యక్రమాలకు కేంద్రంగా కురుమ సంఘం భవనాన్ని నిర్మింపచేస్తామన్నారు. భవన నిర్మాణం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఎన్ని నిధులైనా వెచ్చించి భవనాన్ని నిర్మింపచేస్తామన్నారు. అంతకముందు కామరాతి బీరప్ప దేవాలయంలో ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీరప్ప దేవాలయం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కు పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం చైర్మన్ నార్లకంటి నాగేష్, ప్రెసిడెంట్ చంద్రయ్య నార్లకంటి, ప్రధాన కార్యదర్శి చెవ్వ మహేందర్, కోశాధికారి నార్లకంటి విష్ణు, పెద్ద కుర్మ గౌరిగె యాదయ్య, షెల్లోజి గౌరిగె సత్తయ్య, నార్లకంటి పెంటయ్య, ఉలిపి మల్లేష్, నార్లకంటి దుర్గయ్య, ఉలిపి సత్తయ్య, నరసింహ, దుర్గయ్య, నార్లకంటి బాలయ్య, ప్రసాద్, బాల మల్లేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మోసపూరిత హామీలను వివరించాలి

**బీఆర్ఎస్ విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి**

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**




**అల్వాల్, అక్టోబర్ 19(నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజయం కోసము ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగాశ్రీనగర్ కాలనీలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 304 మరియు 305 పరిధిలో ఉన్న శాలివాహన నగర్ విష్ణు స్పెండర్ అపార్ట్‌మెంట్‌లో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కీర్తిశేషులు మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ ప్రజల కోసం చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. ఆయన సేవలను కొనసాగించేందుకు, గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారని గుర్తుచేస్తూ, ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణు స్పెండర్ అపార్ట్‌మెంట్ వాసులు ధీరజ్, సురేంద్రనాథ్, మురళి, అమరేష్, రోహిత్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, జనార్ధన్, నవీన్ యాదవ్, పిట్టల శ్రీనివాస్, రాజు, ప్రసన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మల కొలువులు



**అల్వాల్, అక్టోబర్ 19 (నినాదం):** దీపావళి సందర్భంగాతోట సుజాత రెడ్డి ఇంటిలో బొమ్మల కొలువు అపురూపంగా తీర్చిదిద్దారు. చూపరులను ఆకట్టుకున్నాయి

## చికిత్స నిమిత్తం ఎల్ఓసీ అందజేత



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మల్లుల చంద్ర శేఖర్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో మరింత మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక స్తోమత లేకపోవడంతో మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలం గౌడ్ ను కలిసి పరిస్థితినీ వివరించారు. మల్లుల చంద్రశేఖర్ పరిస్థితిని అర్థం చేసుకున్న కూన శ్రీశైలం గౌడ్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయాన్ని పథకం ద్వారా 1.5 లక్షల మంజూరు చేయించి ఆదివారం ఎల్ఓసి పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకమును అరుపులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, గుబ్బల రమణ, పాటిల్, సతీష్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ కోసం ఫ్రీ షుగర్ టెస్ట్

**ఏర్పాటు చేసిన డాక్టర్ ఉడుగుల సురేష్...**



**జమ్మికుంట, అక్టోబర్ 19 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ ఉడుగుల సురేష్ ఎండి ఆదివారం ఉదయం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వాకింగ్ చేసే వారికోసం ఉచిత షుగర్ టెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ, ప్రతిరోజు వందలాదిమంది ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానానికి వాకింగ్ కొరకు రావడం జరుగుతుందని వారికోసం ఉచిత షుగర్ పరీక్ష నిర్వహించాలని ఆదివారం ఉచిత షుగర్ టెస్ట్ పరీక్ష ఏర్పాటు చేసి పరీక్షించడం జరిగిందని తెలిపారు. ఉదయం పూట ప్రతి ఒక్కరు ఖాళీ కడుపుతో వాకింగ్కు వస్తారు కాబట్టి వారికి షుగర్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. షుగర్ టెస్ట్ లో ఎక్కువగా వచ్చిన వారిని మందులు తీసుకోవాల్సి వస్తుందని వారికి షుగర్ కంట్రోల్ ఎలా చేసుకోవాలో సూచించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ తో పాటు సంజీవని ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

**ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు విశేష స్పందన.**

**జిల్లా ఖో ఖో సంఘం అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.**



**కరీంనగర్,అక్టోబర్19 (నినా దం):** ఖోఖో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కరీంనగర్ జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్య క్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం లో జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ మహిళలు పురుషుల ఖోఖో జట్ల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్ క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు. గతంలో జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ చాటి జిల్లా క్రీడ పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించారని మున్ముందు మరింత మంది అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు. నిత్య శిక్షణతోనే క్రీడల్లో రాణించేందుకు అవకాశాలు ఉంటాయని అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడల్లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేయాలన్నారు. ఖో ఖో క్రీడలో కరీంనగర్ కు మంచి పేరు ఉందని గుర్తు చేశారు. ఈ పోటీల్లో కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల నుంచి 225 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరికి ఖో ఖో క్రీడను నిర్వహించి రాష్ట్రస్థాయిలో పాల్గొనే శిక్షణ శిబిరానికి 20 మంది మహిళలను, 20 మంది పురుషులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి భాషా బోయిన వేణుగోపాల్, జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై మహేందర్ రావు, సంఘ ఉపాధ్యక్షులు కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, కోశాధికారి చిట్టి తిరుపతిరెడ్డి, జగిత్యాల జిల్లా సంఘ ప్రతినిధి డాక్టర్ ఏ రవీందర్, సిరిసిల్ల జిల్లా సంఘ ప్రతినిధి ఎస్కే మోహినిద్దీన్, కరీంనగర్ జిల్లా సంఘ సభ్యులు వి సూర్యప్రకాష్, కట్ట సంతోష్, వి.శ్రీలత, రేణుక, యోగేష్, కరుణాకర్, అశోక్, రాజబాబు, అంతర్జాతీయ ఖో ఖో క్రీడాకారులు పండుగ ఆనంద్, వెంకటేష్, రాజు, జలంధర్, కోచ్ ఈ నరేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. పోటీల ముగింపు సమావేశానికి పెద్దపల్లి జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి ఏ సురేష్ ,సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు ఏ లక్ష్మణ్, మానకొండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ టి రమేష్ లు హాజరై ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

## సమాజ, దేశహితం కోసమే ఆర్ఎస్ఎస్

**వ్యక్తి నిర్మాణం ద్వారా మెరుగైన సమాజం,**

**దేశ నిర్మాణం జరగాలన్నదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం**



**కరీంనగర్, అక్టోబర్ 19( నినాదం):** సమాజ దేశహితం కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లుగా పని చేస్తుం దని, వ్యక్తి నిర్మాణం ద్వారా మెరుగైన సమాజం, దేశ నిర్మా ణం జరగాలన్నదే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ ఉచ్చిడి పద్మారెడ్డి తెలిపారు. . ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆదివారం రోజున ఆర్ఎస్ ఎస్ మానకొండూర్ ఖండ ఆధ్వర్యంలో పథసంచలన్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈకార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖ లతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుం దని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొం దిస్తుందన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాం తికి ఆధా రం, ప్రపంచంలోని వివిధ మతా లను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాల న్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సర్రఫ్. రామకృష్ణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ .నీటిపారుదల శాఖ. తో పాటు మొగిలి సంపత్ జిల్లా సేవా ప్రముక్ మల్లికార్జున స్వామి, జిల్లా వ్యవస్థ ప్రముక్ గీకూరు శ్రీనివాస్ జిల్లా ప్రచార ప్రముక్ మానకొండూరు ఖండ స్వయంసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ ఎన్నికల బరిలో బీజేపీ ప్యానల్

**పోటీకి దింపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్పై ఒత్తిడి తెస్తున్న బీజేపీ శ్రేణులు**

**బాస సత్యనారాయణ ఛాంబర్లో బీజేపీ జిల్లా నేతల సమావేశం**

**రేపో ఎల్లుండో తుది నిర్ణయం తీసుకోనున్న సంజయ్**



కరీంనగర్, అక్టోబర్ 19(నినాదం): కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. రేపటి నుండి నామినేషన్ల పర్వం మొదలు కానుంది. నవంబర్ 1న ఎన్నికలు జరగబోతున్నాయి. కాంగ్రెస్ తరపున ప్యానెల్ ను నిలబెట్టేందుకు ఆ పార్టీ సిద్ధం కావడంతో భారతీయ జనతా పార్టీ సైతం ప్యానల్ ను బరిలోకి దింపాలని ఆ పార్టీ శ్రేణుల నుండి ఒత్తిళ్లు వస్తున్నాయి. ఈ మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై ఆయ శ్రేణులు ఒత్తిడి తెస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా ముఖ్య నేతలు ఈరోజు పార్టీ మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ నివాసంలో సమావేశమై అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో ప్యానెల్ ను బరిలో దింపే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. గంగాడి క్రిష్ణారెడ్డి, బాస సత్యనారాయణతోపాటు మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, వాసాల రమేశ్, కోమాల ఆంజనేయులు, ఓదెలు, బోయినిపల్లి ప్రవీణ్ రావు. కన్నె క్రిష్ణ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల్లో బీజేపీ పక్షాన ఇండిపెండెంట్ ప్యానెల్ ను బరిలో దించేతేనే బాగుంటుందనే అభిప్రాయాన్ని మెజారిటీ నేతలు వ్యక్తం చేశారు. ఈ విషయంలో బండి సంజయ్ పట్ల అర్బన్ బ్యాంక్ ఓటర్లకు సానుకూలత ఉందని, ఎన్నికల్లో ప్యానెల్ గెలుపుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

వాస్తవానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాల్లోకి వచ్చాక తొలిసారి ప్రజాప్రతినిధిగా చేపట్టిన పదవి కరీంనగర్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ మాత్రమే. అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా ఉన్న సమయంలోనే కరీంనగర్ కోఆపరేటివ్ బ్యాంకు సహా పలు బ్యాంకులను నష్టాల సాకుతో మూసివేసేందుకు రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపట్టింది. ఆ సమయంలో బ్యాంకు ఛైర్మన్ గా ఉన్న డి.శంకర్ తో కలిసి డైరెక్టర్ బండి సంజయ్ అర్బన్ బ్యాంకును కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. రుణాల రికవరీలో ముందంజలో నిలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా బ్యాంకు సేవలు కొనసాగించడంలో కీలక పాత్ర పోషించారు. అర్హులైన వారందరికీ రుణాలు వచ్చేలా చేశారు. సంజయ్ డైరెక్టర్ గా ఉన్న సమయంలోనే అత్యధికంగా అర్బన్ బ్యాంకు సభ్యత్వం ఇప్పించారు. ప్రస్తుతం కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో 9,600 మంది ఓటర్లున్నారు. వీరిలో అత్యధిక మంది ఓటర్ల బండి సంజయ్ పట్ల అభిమానం ఉన్నవారేనని అర్బన్ బ్యాంకు ఓటర్లు చెబుతున్నారు. అర్బన్ బ్యాంకు లో అవినీతి, అక్రమాలు తగ్గాలంటే బీజేపీ పక్షాన ప్యానెల్ ను బరిలోకి దింపాలని కోరుతున్నారు. ఈ మేరకు బండి సంజయ్ కు, బీజేపీ నాయకులకు ఫోన్లు చేసి ఒత్తిళ్లు తెస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లా బీజేపీ నాయకులు ఈరోజు సమావేశమై పోటీ చేసే అంశంపై చర్చించారు. బీజేపీ శ్రేణులు, అర్బన్ బ్యాంకు ఓటర్ల మనోభావాలను సైతం కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు. బీజేపీ పక్షాన ప్యానెల్ ను బరిలో దింపాలనే భావనను వారు వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే ఈ విషయంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. రేపు లేదా ఎల్లుండి ఈ విషయంపై తుది నిర్ణయం ప్రకటించే అవకాశాలున్నాయి.

## 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేసేంతవరకు పోరాటము ఆగదు

**బీసీ ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీందర్, రాజ్ కుమార్**



**జమ్మికుంట, అక్టోబర్ 19 (నినాదం):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేసేంతవరకు పోరాటము ఆగదని బీసీ ఉద్యోగస్తుల సంఘము రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేట రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన జమ్మికుంట బంద్ స్వచ్ఛందంగా, సంపూర్ణంగా జరిగిందని వారు తెలిపారు. ఈ బందుకు సహకరించిన వ్యాపార, వాణిజ్య సంస్థల, ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు, పట్టణ, మండల ప్రజలకు, కాంగ్రెస్, బిజెపి, సీపీఎం, సిపిఐ ,ఎస్సీ కుల సంఘ నాయకులకు, సహకరించిన ఇతర సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ ను అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతుతో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ కు పంపించడం చాలా సంతోషం అన్నారు. సుప్రీంకోర్టుకు అగ్రకులాలకు చెందిన ఒక వ్యక్తి బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వరాదని పిటిషన్ వేయడంతో కోర్టు కొట్టి వేయడం బాధాకరమన్నారు. అయితే అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నందున, కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని మోడీని ఒప్పించి పార్లమెంటులో బిల్లు పాస్ అయ్యే విధంగా చూడాలని కోరారు. లేనియెడల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని ఇంకా ఉధృతం చేస్తామని వారు తెలిపారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలతో సహా అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నామని ప్రకటించారన్నారు. మరి ఈ పోరాటము ఏ పార్టీ పైన చేస్తున్నారని కొంతమంది మేధావులు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని వారు తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు 19 శాతం, బీసీలకు 50 శాతము మొత్తము 69 శాతం రిజర్వేషన్ అమలు జరుగుతుందన్నారు. అవసరమైతే ఆ రాష్ట్రంలో రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తున్నారో ప్రత్యేకమైన కమిటీ వేసి ,దానిపై అధ్యయనం చేసి, తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సమ్మెటసదానందం, దాసరి రామ్మూర్తి గౌడ్,ధర్మల శంకర్ ,రావుల తిరుపతి,గండి రంజిత్ కుమార్, కైలాసకోటి సమ్మయ్య,రా చమల్ల రవి,బూరుగుపల్లి రాము,పసునూటీమల్లికార్జున్,బూరుగుపల్లినాగరాజు,షన గొండ శ్రీనివాస్, రావుల రాజేందర్, రావుల అంజి తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా**

**రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**



**కరీంనగర్, అక్టోబర్ 19(నినాదం)** పరిపాలన ప్రకారమే.ప్రజా సమస్యలపై ఉద్య మం చేస్తుందని ప్రజల కోసం ఏర్పడింది రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా. పార్టీనిరంతరం ప్రజల కోసమే పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు. కరీంనగర్ లో రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో. మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ముఖ్య కార్య కర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా పాల న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు అసలైన నిరుపేదలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్పిఐ పార్టీ ప్రజల కోసం పనిచేయాలని పార్టీ కార్యకర్తలు ప్రజల వద్దనే ఉండి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిజమైన నిరుపేదలకు పథ కాలు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రిపబ్లికన్ పార్టీని బలపతం చేయాలని ముఖ్యకార్యకర్తలకు ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీద్వారా సమస్యలను పరిష్కరించాలని పార్టీ ముఖ్యకార్యకర్తలకు సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురంమీరి యా., కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్, పెద్దల్లి చంద్రకాంత్ యాదవ్. మంచి ర్యాల మహిళా జిల్లా అధ్యక్షురాలు జగదంబల లలిత. వరంగల్ జిల్లా అధ్యక్షుడు ముత్యం అశోక్ రెడ్డి. గందే కొమురయ్య ముదిరాజ్. తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన టపాసుల కొనుగోలు సందడి

**ప్రభుత్వ కళాశాల మైదానంలో టపాసుల దుకాణాల ఏర్పాటు**

**దీపావళి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి..జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్**





**జమ్మికుంట, అక్టోబర్ 19 (నినాదం) :** దీపావళి పండుగను పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో టపాసుల దుకాణాలను లైసెన్సు పొందిన వ్యాపారులు ఏర్పాటు చేశారు. గత సంవత్సరం 16 షాపులు ఏర్పాటు చేయగా ఈ సంవత్సరం18 షాపులను వ్యాపారులు ఏర్పాటు చేశారు. ఒక కిలో టపాకాయలు 600 రూపాయల చొప్పున వ్యాపారులు అమ్ముతున్నారు.ఆదివారం నుండి కొనుగోలు ప్రారంభమైనప్పటి కి సోమ మంగళవారాల్లో భారీ ఎత్తున టపాసులు అమ్ముడు పోతాయని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేశారు. గత సంవత్సరం దీపావళి పండుగకు రెండు రోజుల ముందు నుండి వర్షాలు పడడంతో వ్యాపారం దెబ్బతిని టపాకాయల వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. ఈసారి వరుణ దేవుడు కరుణించి వర్షాలు లేకుండా ఉంటే టపాకాయలు అమ్ముడు పోతాయని లేకపోతే నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా టపాకాయల వ్యాపారులు మాట్లాడుతూ, అన్ని రకాల ప్రభుత్వ అనుమతులు తీసుకొని షాపులు ఏర్పాటు చేశామని నాణ్యమైన టపాకాయలు విక్రయిస్తున్నామని ప్రజలు నిర్భయంగా టపాసులు కొనుగోలు చేసుకొని పేల్చుకోవచ్చునని వారు తెలిపారు. కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన దుకాణాల వద్ద వాటర్ డ్రమ్ములతోపాటు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు..

**ప్రశాంతంగా దీపావళి పండుగ జరుపుకోవాలి.. సిఐ రామకృష్ణ గౌడ్**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వ్యాపారులు అనుమతులు తీసుకొని టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేశారని వాటిని కొనుగోలు చేసిన ప్రజలు ప్రమాదాలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకొని పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు పడాలని ముఖ్యంగా పిల్లల విషయంలో పెద్దలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే మా దృష్టికి తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. జమ్మికుంట పట్టణ మండల ప్రజలకు సిఐ రామకృష్ణ గౌడ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**దీపావళి పండుగ మీ జీవితాల్లో వెలుగులు నింపాలి: నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్**



**జమ్మికుంట, అక్టోబర్ 19 (నినాదం):** దీపావళి పండుగ మీ జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో దీపావళి పండుగ జరుపుకో వాలని హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ కూడా దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించుకుని ప్రశాంతంగా జరుపుకోవాలని ముఖ్యంగా దీపావళి పండుగ అంటేనే టపాసుల మోతలు ఉంటాయని అలాంటి టపాసులను జాగ్రత్తగా కాల్చుకోవాలని సూచించారు. చిన్నపిల్లల విషయంలో పెద్దలు జాగ్రత్త వహించాలని ఏమాత్రం పొరపాటు జరిగిన భారీ నష్టం పొందాల్సి ఉంటుందని పిల్లలను గమనిస్తూ పెద్దలు పండుగను కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మహిళలకు ప్రణవ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## మార్చాలలో గ్యార్మి షరీఫ్ పండుగ





**కల్వకుర్తి,అక్టోబర్19 (నినాదం) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో గ్యార్మి షరీఫ్ పండుగ సందర్భంగా ఆదివారం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి గ్యార్మి పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ కుల మతలకు అతీతంగా గ్యార్మి పండుగ జరు పుకోవడం చాలా సంతోషం అన్నారు. కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు సునీత వెంకట్ రెడ్డి, వెట్టేపు కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ నిజాము ద్దీన్, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖజమైనోద్దీన్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, నిజాముద్దీన్, తాంద్ర తిరుపతయ్య, తాజుద్దీన్,మాజీవార్డు సభ్యులు గౌసుద్దీన్, ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆత్మబంధువు మాజీ ఎమ్మెల్యే జగపతిరావు



**కరీంనగర్, అక్టోబర్ 19(నినాదం):** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు యువసేన ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ తెలంగాణ ఉద్యమ కారుడు వెలిచాల జగపతిరావు తృతీయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, జగపతిరావు అభిమానులు, సన్నిహితులు, వెలిచాల రాజేందర్రావు యువసేన ప్రతినిధులు వెలిచాల జగపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జగపతిరావు చేసిన సేవ లనువారు స్మరించుకున్నారు. పేదల ఆత్మ బంధువుగా పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు.ఈసందర్భంగా పలువురు మాటాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో జగపతిరావు కీలక పాత్ర పోషించా రని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్య మంలో అగ్రగన్యుడు జగపతిరావు అనీ, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులోనూ ప్రముఖ పాత్ర వహించిన ఘనత జగపతిరావుకే దక్కుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేసి ప్రజల మన్ననలు పొందిన ఏకైక నాయకుడు జగపతిరావు అని కొనియాడారు. పేదల పక్షపాతిగా పేదల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ వారికి ఎల్లవేళలా అండదండలు అందించిన మహానేత జగపతిరావు అని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఒక మాడల్గా తీర్చిదిద్దారనీ, కరీంనగర్ ప్రజలు ఇప్పటికీ వాటిని గుర్తుపెట్టు కుంటున్నారని తెలిపారు. అనేకమంది నిరుద్యోగ యువకులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించిన నేత జగపతిరావు అని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా ఎమ్మె ల్సీగా మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఏ పదవి చేపట్టినా పేదల పక్షపాతిగా వ్యవహరిం చారని పేర్కొన్నారు. నీతి నిజాయితీగా ప్రజలకు సేవలందించి వారి గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఏకైక నేత జగపతి రావు మాత్ర మేనని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, జగపతి రావు అభిమానులు, వెలిచాల రాజేందర్రావు యువసేన ప్రతినిధులు, వెలిచాల ప్రజా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

**సేవాభావానికి ముందుంటాం: కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీవన్ రెడ్డి**





**కోరుట్ల, అక్టోబర్ 19,(నినాదం):** సేవాభావానికి ముందుంటాం, ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తామని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. కోరుట్ల పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తంలో చక్కెర పరీక్షల ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. దీపా వళి పండుగ పురస్కరిం చుకుని కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో Thyrocare వారి సహకారంతో,అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రెండు రోజుల ఉచిత రక్తంలో చక్కెర పరీక్షల శిబిరం నిర్వహిం చి132 మంది నుండి రక్త నమూనాలను పరీక్షించారు. “ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ప్రజలకు అత్యంత ఉపయోగకరంగా ఉంటాయని వక్తలు పేర్కొన్నారు. పండుగలు ఆనందం కోసమే ఆరోగ్యాన్ని కాపాడుకునే సమయమని గుర్తు చేస్తాయని అభిప్రాయ పడ్డారు.“సేవే లక్ష్యం అన్న సిద్ధాంతంతో లయ న్స్ క్లబ్ ఎప్పుడూ ముందుండి పనిచేస్తుం దన్నా రు. ప్రజారోగ్యంపై దృష్టి పెట్టేలా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమ విజయానికి సంపూర్ణ సహకరించిన Thyrocare ప్రతినిధులు, అరుణోదయ డిగ్రీ కళాశాల యాజమాన్యం, సమన్వయం చేసిన లయన్స్ క్లబ్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి యువతకు ఆదర్శం 'కోట అరుణ్ కుమార్'

**పంచాయతీ సెక్రెటరీ నుండి ఎక్సైజ్ ఎస్ఐ ఉద్యోగం.. గ్రూప్ వన్ సాధించడమే నా లక్ష్యం: అరుణ్**



**జమ్మికుంట, అక్టోబర్ 19 (నినాదం):** పట్టుదల, అకుంఠిత దీక్ష, ఆత్మవిశ్వాసం ఉంటే చాలు.. అనుకున్న లక్ష్యాన్ని ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సాధించొచ్చని నిరూపించారు ఓ యువ కుడు. అతనే జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం పూర్వ విద్యార్థి కోట అరుణ్ కుమార్. పువ్వు పుట్టగానే పరమళిస్తుందనే రీతిలో.. తొలి నుంచి చదువులో కోట అరుణ్ రాణించారు. తను పుట్టి పెరిగిన ఊరుతో పాటు కుటుంబం,స్నేహితులు, తనకు విద్యనేర్పిన పాఠశాల గర్వించేలా జీవితంలో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నాడు. అందుకు అనుక్షణం శ్రమిస్తూ.. లక్ష్యాన్ని నిర్దేశిం చుకుని ముందుకు సాగి విజేతయ్యాడు. కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ కి చెందిన కోట అరుణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి నుండి గ్రూప్ 2 ద్వారా ఎక్సైజ్ సబ్ఇన్స్పెక్టర్ ఉద్యోగం సాధించడంతో పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కోట అరుణ్ కుమార్ బాల్య , విద్యాభ్యాసం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సరస్వతి విద్యాపీఠం, శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం,జమ్మికుంటలో కొనసాగింది. తదనంతరం ఉన్నత విద్యాభ్యాసం, బి.టెక్ పూర్తి చేసి,పోటీపరీక్షలకు సన్నదం అయి మొదటగా 2018 లో వెలువడిన పంచాయతీ కార్యదర్శి ఫలితాల్లో ఉద్యోగం సాధించారు. ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి, మళ్ళీ 202లో నుండి ప్రిపరేషన్ సాగిస్తూ ..ఈ మధ్యలో వెలువడిన గ్రూప్ 2 లో 161 ర్యాంక్ తో ఎక్సైజ్ సబ్ఇన్స్పెక్టర్గా కొలువు సంపాదించారు.గ్రూప్ 3 లో 468 ర్యాంక్ తో, గ్రూప్ 4 లో జూనియర్ అసిస్టెంట్ గానూ ఉద్యోగాలు సాధించారు. గ్రూప్ 1లో ప్రిలిమినరీ అర్హత సాధించినప్పటికీ, మెయిన్స్ లో ఆశించిన ఫలితాలు రాలేదు.

**గ్రూప్ వన్ సాధించడమే లక్ష్యం: అరుణ్ కుమార్**

రానున్న రోజుల్లో గ్రూప్ 1,సివిల్స్లో ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా కోట అరుణ్ కుమార్ కృషి చేస్తున్నారు. “ఈ విజయం సాధించడంలో నా తల్లిదండ్రులు,నా కుటుంబ సభ్యులు,శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం జమ్మికుంట లో అలవర్చి న క్రమశిక్షణ, దేశభక్తితో, సమాజానికి సేవ చేయాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు కొనసాగుతున్నానని” కోట అరుణ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేర్చడమే నా లక్ష్యం**

**యువత అన్ని రంగాల్లో ఎదిగేందుకు ప్రోత్సాహం**

**బిఆర్ఎస్‌లో చేరిన యువతకు**

**స్వాగతం పలికిన మాజీ మంత్రి**





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 19 (నినాదం):** రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేర్చడమే నా లక్ష్యం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో సునీల్ వాల్మీకి ఆధ్వర్యంలో పట్టణంలోని 20వ వార్డు నుండి 50 మంది యువకులు బిజెపి, కాంగ్రెస్ పార్టీల యువకులు స్వచ్ఛందంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీకి అపూర్వ స్పందన లభిస్తుందని, రాబోవు కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానుందని ఆయన స్పష్టం చేశారు. నా హయాంలో పట్టణాన్ని ప్రగతిపథంలో నడిపించానని, దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న రోడ్ల విస్తరణ పూర్తి చేశానని, నేడు రోడ్లు ఆక్రమించుకుంటున్న పట్టించుకున్న నాథుడు లేకుండా పోయాడని విమర్శించారు. మౌలిక వసతులు మంచినీరు, డ్రైనేజీ, విద్యుత్తు, అంతర్గత రోడ్లు, పార్కులు, చెరువులు అభివృద్ధి చేశామని, వాటిని పరిరక్షించుకోలేని స్థితిలో నేటి పాలకులు ఉన్నారని అన్నారు. రాబోయే మన ప్రభుత్వంలో జాగలేని, ఇల్లు లేని పేదవారు ఉండకుండా కృషి చేస్తామని అన్నారు. 3200 డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మిస్తే అందులో 1500 బెడ్రూం లు పట్టణంలో నిర్మించామని గుర్తు చేశారు. యువతకు స్వయం ఉపాధి, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఎదిగేందుకు ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచి కేసీఆర్ సామాన్యులను హీరోలుగా చేస్తే రేవంత్ రెడ్డి విధ్వంస పాలనలో సామాన్యులు జీరోలుగా మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. మళ్ళీ కెసిఆర్ సంక్షేమ పాలన కొనసాగుతుందని అన్నారు. పార్టీలో కోమరి రాజశేఖర్ నాయుడు, శ్రీనివాసులు, అరుణ్, ఉందేకోటి పరుష రాము, నాగరాజు, గోపి తదితరులతో పాటు 50మంది యువకులు చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, నాగన్న యాదవ్, సూర్య వంశం గిరి, హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి నూతన ప్రెస్‌క్లబ్ ఎన్నిక...

**అధ్యక్షుడిగా గుడిమెట్ల రామకృష్ణ,**

**ప్రధాన కార్యదర్శిగా ఇరుగు వెంకటేశ్వర్లు**

**అనంతగిరి మండల చరిత్రలో అధ్యక్షునిగా**

**వరుసగా మూడోసారి ఎన్నిక**



**కోదాడ, అక్టోబర్ 19(నినాదం):** జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిమెట్ల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఇరుగు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జర్నలిస్టుల సంఘం యూనియన్ నాయకులు,జిల్లా మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఆదేశాలతో,టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ కోదాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్ సూచనలతో మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా రామకృష్ణ,వెంకటేశ్వర్లకు మద్దతు తెలిపారు. వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన రామకృష్ణకు, రెండవసారి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వెంకటేశ్వర్లకు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిరువురూ మాట్లాడుతూ...సమాజ సేవలో నాలుగో స్తంభంగా పిలువబడే జర్నలిస్టుల సేవలను గుర్తించాలని నిత్యం వార్తా సేకరణతో ప్రజలకు అవగాహన కల్పించి వారిని మేల్కొల్పే విధంగా జర్నలిస్టులు వ్యవహరిస్తున్న తీరు అమోఘం అని అన్నారు. అలాంటి జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పాటుపడాలని కోరారు. నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ తమ సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొలిచలం శ్రీను,బూరా సత్యనారాయణ,మట్టపల్లి ఉపేందర్,గద్దె రాంబాబు, బెల్లంకొండ సతీష్, బానోత్ రవి,శ్రీరామ్ రవి,కొలిచలం హరిబాబు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడి వివాహ వేడుకల్లో మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 19 (నినాదం):** బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఖాదర్న వివాహం ఆదివారం కొత్తకోట పట్టణంలో జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వరుడు ఖాదర్నాకు ఆయన వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, సమద్, షేక్ జహంగీర్, సూర్యవంశం గిరి తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో అన్నదానం



**కోదాడ, అక్టోబర్ 19(నినాదం):** తెలంగాణ శబరిమల పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 13 వ రోజు శుక్రవారం సుమారుగా 430 మంది అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి, గాదం లింగయ్య, ఎర్రసాని మన్మధ కుమార్, ఆశీర్వాదం , వెంకటేశ్వరరావు, నరసింహారావు, గాదం శ్రీను, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడికి మాజీ మంత్రి నివాళులు



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 19 (నినాదం):** వనపర్తి మండలం రాజపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌడుగు లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కె. మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, నాయకులు సుదర్శన్ రెడ్డి, మాధవరెడ్డి, అశోక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### గాలి కుంటువ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని..

# సద్వినియోగించుకోండి

**వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ శ్రీలక్ష్మి**



**వరంగల్ అక్టోబర్ 19 (నినాదం):** ఉచిత గాలి కుంటువ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ఖానాపురం మండల వెటర్నరీ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎస్ .శ్రీలక్ష్మి తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో బాగంగా కేంద్ర , రాష్ట్రప్రభుత్వాల సహకారంతో పశువైద్య ,పశు సంవర్ధక శాఖల అధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం గ్రామ గ్రామన ఈనెల 15 నుంచి నవంబర్ 14 వరకు కొనసాగుతుందన్నారు. గ్రామాలలో పశువైద్య బృందాలు ప్రతీ గ్రామాన్ని సందర్శించి, 3 నెలల వయస్సు దాటిన గేదె జాతి మరియు గోజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతుసోదరులు తమ పశువులకు టీకాలు వేయించి గుర్తింపు కొరకు చెవిపోగు వేయించి వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. పాడి రైతులకు ఈసందర్భంగా గాలికుంటు వ్యాధి నివారణ మార్గాలను వివరించారు.

**గాలి కుంటు వ్యాధి:**
పశువులలో గాలి కుంటు వ్యాధి ఒక అంటువ్యాధి. ఇది పికార్నో వైరస్ వలన సోకుతుంది. మన రాష్ట్రంలో ఎక్కువగా ఓ, ఏ, ఏఎస్ ఐఏ -1 అనే స్ట్రెయిన్స్ వలన సంభవిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి సోకడం వలన మరణాల శాతం తక్కువ అయినప్పటికీ, పశువుల్లో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి శక్తి సామర్థ్యం కుంటుపడుతుంది. ఈ వ్యాధి తీవ్రత దేశవాళి పశువుల్లో కంటే సంకరజాతి పశువుల్లో ఎక్కువగా ఉంటుంది. మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో ఎక్కువగా వస్తుంది. ఈ వ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం వస్తుందన్నారు.



**గాలికుంటు వ్యాధి లక్షణాలు:**
గాలికుంటు వ్యాధి సోకిన పశువులలో శరీర ఉష్ణోగ్రత 104ఢీ- 106ఢీ ఫారెన్ హిట్ పెరిగి పశువులు నీరసించిపోతాయి. నోరు మరియు గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి, అవి 24 గంటల్లో చితికిపోయి పొక్కులు మరియు పుండ్లుగా మారి నొప్పి వలన పశువులు మేత మరియు నీరు తీసుకోక నీరసించి చనిపోతాయి. నోటినుంచి చొంగ కారుతుంది. పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది. గిట్టలలో పుండ్ల వలన ఎద్దులు వ్యవసాయ పనులు చేయలేవు. వ్యాధి సోకిన ఆవుల, గేదెల పాలు త్రాగిన దూడలు మరణించే అవకాశం ఉందన్నారు.

**గాలికుంటు వ్యాధి నివారణ మార్గాలు:**
గాలికుంటు వ్యాధి నివారణ మార్గాలను పాటించాలి
పశువుల పాకలను శుభ్రంగా ఉంచాలి. 4 నెలల వయస్సు దాటిన దూడలకు మరియు పెద్ద పశువులకు చూడి పశువులకు ఏడాదికి రెండుసార్లు అనగా 6 నెలలకోసారి వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి ఇప్పించాలి.

**గాలికుంటు వ్యాధి చికిత్స :**
గాలికుంటు వ్యాధి సోకిన పశువులను వేరుచేసి పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో కడిగి నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ పూయాలి. వెంటనే సమీప పశువైద్యున్ని సంప్రదించి చికిత్స అందించాలి.

## జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

**జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కారంగుల అంజన్ గౌడ్**



**కోదాడ, అక్టోబర్ 19(నినాదం):** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జర్నలిస్టులకు, జిల్లా ప్రజలందరికీ ,జర్నలిస్టుల సంఘం యూనియన్ నాయకులు, టి డబ్ల్యూ జే హెచ్ 143 యూనియన్ జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కారంగుల అంజన్ గౌడ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ....టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరిసంపదల రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని అభిలాషించారు.. కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. జిల్లా ప్రజలు చీకట్లను చెరిపేసే దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని అన్నారు. ఈ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు.

## ఘనంగా శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలు



**అల్వాల్, అక్టోబర్ 19(నినాదం):** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతోత్సవమును మన రెండు తెలుగు రాష్ట్రములలో ప్రభుత్వములు రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని. ఆదివారం అల్వాల్ లోని సత్య సాయి కేంద్రంలో నిర్వహించిన సత్య సాయి జయంతోత్సవాలకు సందర్భంగా విద్యార్థులకు "మన భవిష్యత్తు వర్తమానంలో మనం చేసే పనులపై ఆధారపడి ఉంటుంది." అనే విషయము పై వ్యాస రచన పోటీలు నిర్వహించగా సుమారు ముప్పై వేల మంది విద్యార్థులు పాల్గొనగా.. ఈ పోటీ వ్రాత పరీక్షలో ఉన్నతంగా వ్రాసిన విద్యార్థులకు ప్రశంశ పత్రాన్ని ఆమె చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్య సాయి సేవా సంస్థల అధ్యక్షులు పి. వెంకట్రావు, శ్రీ సత్య సాయి సేవ సంస్థల రాష్ట్ర ప్రధాన పదాధికారుల పాల్గొని మన మునిసిపల్ పరశుద్య కార్మికులకు ఫెసిలిటేషన్ కార్యక్రమము, బాలవికాస్ చిన్నారులకు ప్రొత్సాహకాలు అందజేసారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమం

**బీసీ రిజర్వేషన్లు మా హక్కు**

**బీసీ ఉద్యోగులు ఐక్యంగా ముందుకు సాగాలి**

**బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్**

**డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 19 (నినాదం):** రిజర్వేషన్లు మా హక్కు అని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండుతో వనపర్తి జిల్లా కేంద్రంలో బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 200 ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల నుంచి శంకర్ గంజ్, పాతబజార్, రాజీవ్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా మర్రికుంట వరకు సాగింది. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు ఎనమల కుర్మయ్య యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాచాల మాట్లాడారు. రాజ్యాంగ సవరణ ద్వారా బీసీల రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బీసీ రిజర్వేషన్లను యధావిధిగా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర బంద్ చారిత్రాత్మకంగా విజయవంతంగా జరిగిందని, ఈ బంధు ద్వారనైనా బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లను చేర్చి రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమం సాగిద్దామని, బీసీల రాజ్యాంగ బద్ధమైన హక్కుల కోసం ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష బీసీ నాయకులు సతీష్ యాదవ్, డాక్టర్ పగిడాల శ్రీనివాస్, చీర్ల చందర్, గట్టు యాదవ్, పలుస రమేష్ గౌడ్, వాకిటి శ్రీధర్, శంకర్ గౌడ్, దేవర శివ, అర్జున్ యాదవ్, కాగితాల గిరి, మధు యాదవ్, నాగరాజు, నరేందర్ సాగర్, బత్తుల జితేందర్, అరవింద్ నాయడు, ధర్మేంద్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి వేడుకల్లో.. జాగ్రత్తలు పాటించాలి

**ఎస్పీ రావుల గిరీధర్**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 19 (నినాదం):** దీపావళి పండుగ వేడుకల్లో జాగ్రత్తలు తప్పక పాటించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. దీపావళి సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అజాగ్రత్తగా టపాసులు కాల్చి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని, పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. దీపావళి ఆనందానికి పండుగ కానీ నిర్లక్ష్యానికి కాదని, చిన్న జాగ్రత్త పెద్ద ప్రమాదాన్ని నివారిస్తుందని అన్నారు. దీపావళి పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, పండుగ ఉత్సాహంలో భద్రతను విస్మరించకుండా ముఖ్యంగా టపాసులు కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. పిల్లలను పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చనివ్వాలని, రహదారులపై లేదా ఇళ్ల ముందు గుంపులుగా టపాసులు కాల్చవద్దని సూచించారు. సింథటిక్ దుస్తులు ధరించకుండా నూలు దుస్తులు ధరించాలని, టపాసులు వెలిగించిన వెంటనే దూరంగా నిలబడాలని, వెలగని వాటిని మళ్లీ వెలిగించకూడదన్నారు. నీరు, ఇసుక బకెట్ దగ్గర ఉంచుకోవాలని, టపాసుల గోదాములు, విక్రయ కేంద్రాలు భద్రతా నిబంధనలు తప్పక పాటించాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదని, వెలగని టపాసులను నీటిలో వేయడం ద్వారా ప్రమాదాన్ని నివారించ వచ్చని అన్నారు. పర్యావరణ హితం కోసం ఎకో-ఫ్రెండ్లీ పటాకులు వాడాలని, అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 100 లేదా 101 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దీపావళి వెలుగులు మన జీవితాల్లో ఆనందాన్ని నింపాలి కానీ, అజాగ్రత్త వల్ల చీకటి తెచ్చుకోవద్దని, భద్రతతో పండుగ జరుపుకుంటేనే నిజమైన దీపావళి సార్థకమవుతుందని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు

## సమస్యల పరిష్కారం కోసం పాలకులు పనిచేయాలి

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ అక్టోబర్ 19(నినాదం):** రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పాలకులు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం సరైనది కాదన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాసేవలో మరిచిపోయి తిట్ల పురాణం ఆరోపణలు చేసుకోవడం ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. బాధ్యతగా ఉండి సేవలందించి, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన పాలకులు వాటిని విస్మరించడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో పేద వర్గాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా సొంత ఇల్లు లేక అల్లాడిపోతున్నారని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సంఘాల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేసి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఎక్కువ మంది సిపిఎం అభ్యర్థులు గెలిచేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. దీనికోసం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, ఆయా మండలాల కార్యదర్శులు శశిధర్ రెడ్డి, వినోద నాయక్, రొండి శ్రీనివాస్, జటంగి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రేమీడాల పరశురాములు, పోలబోయిన వరలక్ష్మి, అయూబ్, నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, దయానంద్, గోవర్ధనా, కరిమున్నిసా తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు బిజెపిని వదలను

**అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 19 (నినాదం):** కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు, నా ఒంట్లో చివరి రక్తపు బొట్టు వరకు భారతీయ జనతా పార్టీని వదిలేది లేదని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని పాత తండా గ్రామంలో సభావత్ బాలు నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీను నాయక్, శివ నాయక్ నేతృత్వంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సమక్షంలో వందమంది మహిళలు, యువకులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి ఆయన కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. అంతకు ముందు ఆయన గ్రామంలో నూతన బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ నాకు జన్మనిచ్చిన ప్రాంతం వనపర్తి అయితే.. రాజకీయంగా పునర్జన్మ నిచ్చింది అచ్చంపేట అని చెప్పారు. చదువు, వ్యాపారం, రాజకీయాలు అన్ని కూడా బాల్యం నుండి పోరాటాల ద్వారానే సాధించానని, వ్యాపారంలో సంపాదించిన సొంత ఆస్తిని తెలంగాణ ఉద్యమ సమయంలో మంచినీళ్లలా ఖర్చు చేశానని అన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత పోరాట ఫలితంగానే పరిచయం లేని అచ్చంపేటలో రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా సేవలు చేశానని చెప్పారు. బాల్యం నుండే దైవభక్తి, జాతీయ భావాలు మెండుగా కలిగిన నేను ఆర్ఎస్ఎస్ శాఖకు వెళ్లే వాడినని, కరాటే మాస్టర్ గా ఎందరో యువకులకు ఉచితంగా కరాటే నేర్పించానని పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు మారుపేరైన కాంగ్రెస్ పార్టీ దళితులు, గిరిజనులు, ఆదివాసులకు బిజెపి పార్టీ వ్యతిరేకమని ప్రచారం చేస్తూ ఆ వర్గాలను బిజెపికి దూరం చేశారని తెలిపారు. వాస్తవానికి ఆర్ఎస్ఎస్, బిజెపిలో కుల పట్టింపు లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు చూపించిన ఆదరాభిమానాలకు నిదర్శనమని, ఒక్క అవినీతి మరక లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లాంటి నాయకుడు మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా, మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా పనిచేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కుటుంబీకులు సాధారణ జీవితం గడుపుతున్నారని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో మా తండ్రిని నిలబెట్టమని జిల్లా బిజెపి నాయకులు అడగడం జరిగిందని, కానీ నా లక్ష్యం, నా సిద్ధాంతం ప్రకారం వయసు మీద పడిన మా తండ్రిని నిలబెట్టే అవకాశం లేదని తేల్చి చెప్పి తప్పకుండా గోపాల్ పేటలో బిజెపి అభ్యర్థిని జడ్పిటిసిగా నిలబెట్టి గెలిపించి చూపెడదామని హామీ ఇచ్చానని గుర్తు చేశారు. అన్ని వర్గాలను ఏకం చేసి వనపర్తి కాదు ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో బిజెపి జెండా ఎగురవేయడం లక్ష్యంగా పెట్టుకున్నానని, అవసరమైతే రెండు, మూడు పర్యాయాలు పోటీ చేయకుండా పార్టీకి సేవ చేస్తానని చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గంలో కేటీఆర్ మీటింగ్ పెడితే అక్కడ నాయకులు మాలో ఒకరిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తారని ఆశపడ్డారని, కానీ డబ్బున్న ఒక పక్క నియోజకవర్గ నాయకుడిని అచ్చంపేటకు నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించి వారి ఆశలపై నీళ్లు చల్లారని అన్నారు. గువ్వల బాలరాజు తప్పు చేసి ఉంటే ఆ సమావేశంలో కేటీఆర్ ఒక్క మాట కూడా అనలేదని, గువ్వల బాలరాజు క్యారెక్టర్ ఎలాంటిదో ఇప్పటికైనా నాపై విమర్శ చేస్తున్న నాయకులు తెలుసుకోవాలని అన్నారు. పుట్టిన గడ్డకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే దైవభక్తి, జాతీయ భావం కలిగిన నేను బిజెపిలో చేరడం జరిగిందని, 24 గంటలు ఏ క్షణమైనా ఫోను చేస్తే లేదా ఆపదని తెలిస్తే క్షణమాగకుండా సాయం చేయడానికి గువ్వల బాలరాజు ముందుంటాడని గుర్తుంచుకోవాలని అన్నారు. భారత్ ను విశ్వ గురువుగా మార్చే ప్రధానమంత్రి నరేంద్ర మోడికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిది డాక్టర్ సోలంకి శ్రీనివాస్ నాయక్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, బండారు కుమారస్వామి, జిల్లా కార్యదర్శి మనివర్ధన్ సాగర్, మండల ఇన్చార్జి గంధం ప్రవీణ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నారాయణ యాదవ్, ప్రవీణ్ గౌడ్, ఎస్టీ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సబావత్ తిరుపతి నాయక్, ఏదుల మండల అధ్యక్షులు రాము యాదవ్, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు పాల్గొన్నారు

### రాజకీయాలను శాసించేస్థాయికి యాదవులను సంఘటితం చేస్తాం

-యాదవసంఘాల ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొమురయ్య



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్19( నినాదం):** రాబోయే స్థానిక ఎన్నికల్లో అధిక సంఖ్యలో యాదవులను నిలబెట్టి గెలిపించుకుంటామని ఉమ్మడి కరింనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ సోగాని కొమురయ్య అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేషం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజకీయాలను శాసించేస్థాయికి యాదవులను సంఘటితం చేస్తామని ధీమావ్యక్తం చేశారు. జనాభా పరంగా 22శాతం యాదవులు ఉన్నారని,కానీ రాజకీయ అవకాశాలు మాత్రం లభించడంలేదని అభిప్రాయపడ్డారు.ఎన్నికల్లో పోటీపడాలనుకుంటున్న యాదవ ఔత్సాహికులకు ఎన్నికల్లో గెలవడమేలా అనే విషయమై మోటివేటర్సుతో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు.ఈనెల 24న శుక్రవారం కరింనగర్ చెంజర్ల వద్దగల ఫాంహౌజులో ఉదయం 10నుండి సాయంత్రం 4గంటల వరకు శిక్షణతరగతులు జరుగుతాయన్నారు. ఎన్నికల్లో పోటీపడాలనుకుంటున్న యాదవ నేతలు శిక్షణ తరగతుల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతీ ఆదివారం యాదవులు మద్యం, మాసం ముట్టవద్దని కోరారు.ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, దుండు రాజయ్యయాదవ్, తమ్మడబోయిన ఓదెలు,కుమార్ యాదవ్, నాగారపు సత్యనారాయణ, చిలారపు పర్వతాలు,మేకల రాజేందర్,అట్ల సాగర్,రాజం మహంతక్రిష్ణ,పోసాని శ్రీనివాస్ యాదవ్,ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, బత్తిని లక్ష్మన్,గౌడుగు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గడపగడపకు మీ విజ్జన్న కార్యక్రమానికి ప్రేరణ పొందిన రోజు

-పట్టణంలోని 26 వార్డులో గడప గడపకు మీ శ్రావణ్‌కుమార్



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 19 (నినాదం):** ప్రజలకు అత్యంత చేరువ అయ్యే కార్యక్రమం నిర్వహిస్తూ వార్డు ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడం కోసం నా మిత్ర బృందం తో కలిసి ఆదివారం రోజు న ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నానని కుక్క శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇందు లో భాగంగా 26 వ వార్డు లోని ప్రతి గడప గడపకు వెళ్ళి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ,నా వంతు గా సహకారంగా నా సొంత ఖర్చులతో సమస్యలను పరిష్కరిస్తున్నానని కాలనీ వాసులకు వివరించారు.ప్రజలకు సేవ చేయడం కోసం నా ఉద్యోగం సైతం వదులుకున్నానని అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల బరిలో కౌన్సిలర్ గా నన్ను 26 వ వార్డు ప్రజలు దీవించి,ఆశీర్వదించి గెలిపించాలని శ్రావణ్ కుమార్ వార్డు ప్రజలను కోరారు.

# ఆదమరిస్తే అంతే ప్రాణాలు గల్లంతే

భారీ గుంతలతో దర్శనం ఇస్తున్న రోడ్డు

కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దండుకుంటున్న కాంట్రాక్టర్

నిద్రమత్తులో సంబంధిత అధికారులు





**దమ్మపేట, అక్టోబర్ 19(నినాదం):** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పాల్వంచ రోడ్డులో భారీ గుంతలు ఏర్పడి వాహనదారులకు నరకం చూపిస్తున్నాయి. రోడ్డు మరమ్మతులు చేపట్టి ఏడాది పూర్తి కాకుండానే రోడ్డు ధ్వంసం అయిందని మండల ప్రజలు సంబంధిత కాంట్రాక్టర్ పై పలు రకాల విమర్శలు చేస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా పాల్వంచ రోడ్డు ప్రధాన రహదారి లో జయలక్ష్మి టాకీస్ ముందు భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో స్థానిక శాసన సభ్యులు జారె ఆదినారాయణ శాశ్వత పరిష్కార దిశగా మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించినప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇష్టానుసారంగా నాణ్యత లేకుండా రోడ్డు మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకొని లక్షల రూపాయలు ప్రజధనాన్ని దుర్వినియోగం చేశారంటూ సదరు కాంట్రాక్టర్ పై మండల ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ రోడ్డుపై వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రమాదంగా మారిన గుంతలను పూడ్చే నాధుడే కరువయ్యారంటూ ప్రజలు, వాహనదారులు సంబంధిత అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా పలు రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రమాదకరమైన గుంతలను పూడ్చి రోడ్డు బాగుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.

# ఆసిఫాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### కారు ఢీ... ముగ్గురు మృతి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 19(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం వంజిరి గ్రామానికి చెందిన డొంగ్రే సిద్దార్థ్ కుటుంబ సభ్యులు ముగ్గురు ఆదివారం ద్విచక్ర వాహనంపై ఆసిఫాబాద్ వైపు ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో ఆసిఫాబాద్ మండలం మోతుగూడా గ్రామ శివారులో వెనక నుంచి వేగంగా వచ్చిన కారు బైక్‌ను బలంగా ఢీకొనడంతో... ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు వాంకిడి మండలం బెండార గ్రామానికి చెందిన చంద్రీ జగన్ (27), కాగజ్ నగర్ మండలం వంజరి గ్రామానికి చెందిన డోంగ్రే అనసూర్య (32), డోంగ్రే ప్రజ్ఞాశీల్ (6) అక్కడికక్కడే మృతిచెందగా డోంగ్రే హారిక (4) కు తీవ్ర గాయాలయ్యాయి. హారికను చికిత్స నిమిత్తం మంచిర్యాల తరలించారు. ఆసిఫాబాద్ మండలం బెండార గ్రామానికి చెందిన మృతుడు చంద్ర జగన్ కాగజ్నగర్ మండలంలోని వన్జిరి గ్రామంలో ఉన్న తన సోదరి డోంగ్రే అనసూర్యతో పాటు అల్లుడు ప్రజ్ఞశిల్, కోడలు హారిక ను తన ద్విచక్ర వాహనం పై ఇంటికి తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన ప్రదేశాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు సందర్శించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.





### హెచ్‌ఎస్-1 ఉపగ్రహ ప్రయోగం

ఢిల్లీ (నినాదం)దాయాది దేశం అంతరిక్ష పరిశోధనలో కొత్త దశను చేరుకుంది. ఆదివారం, చైనా నేల పైనుంచి పాకిస్థాన్ తన తొలి హైపర్‌స్పెక్ట్రల్ ఉపగ్రహంహెచ్‌ఎస్-1ను జియు క్వాన్ ఉపగ్రహ ప్రయోగ కేంద్రం నుండి విజయవంతంగా ప్రయోగించింది.ఇక్కడ ప్రధాన ప్రశ్న ఏమిటంటే...ఈ ప్రయోగం నిజంగా విజయవంతమా, లేక కేవలం ప్రదర్శన మాత్రమేనా అనేది. తాజా సమాచారం ప్రకారం, పాకిస్థాన్ ఈ ప్రయోగాన్ని తన దేశానికి సాంకేతికంగా పెద్ద ముందడుగు అంటూ వివరించింది.రూ.8.3 లక్షల కోట్ల ప్రాజెక్ట్ ఈ మిషన్, విజన్ 2047లో భాగంగా ఉంది. దీని వ్యయం సుమారు ?8.3 లక్షల కోట్లు ఉండగా, పాకిస్థాన్ ఇది అమెరికా జాతీయ అంతరిక్ష విధానాల ఆధారంగా రూపొంది ఉంది అని పేర్కొంది. అయితే, కొందరు నిపుణులు దీన్ని 'గూఢచారి ఉపగ్రహం'గా పిలుస్తున్నారు. ఎందుకంటే ఈ ఉపగ్రహం భూమి, అడవులు, నీరు, పట్టణ ప్రాంతాల చిన్న స్థాయి చిత్రాలను తీసే సామర్థ్యం కలిగి ఉంది. దీని అర్థం పర్యావరణ పర్యవేక్షణతో పాటు సరిహద్దులు, ప్రాజెక్టులపై కఠినమైన నిఘాను కూడా ఉంచగలదు. కాబట్టి ఇక్కడి ముఖ్య ప్రశ్న ఏమిటంటే, పాకిస్థాన్ తాజా ప్రయోగం సైన్యుకు ఆవశ్యకమైన పురోగతిగా ఉందా లేదా వ్యూహాత్మక గూఢచర్యా కార్యక్రమమా అన్నది. పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ ప్రయోగాన్ని 'అంతరిక్ష రంగంలో చారిత్రాత్మక అడుగు'గా అభివర్ణించింది. అలాగే, పాకిస్థాన్-చైనా స్నేహ బంధాల లోతును ఇది ప్రతిబింబిస్తుందని పేర్కొంది. ఉపగ్రహం పాకిస్థాన్-చైనా ఆర్థిక కారిడార్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో కీలకంగా ఉండబోతుంది. ఇది ఈ ఏడాది పాకిస్థాన్ విజయవంతంగా ప్రయోగించిన మూడో ఉపగ్రహం కాగా, మిషన్లు కూడా విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

### మండల పంచాయతీ అధికారిగా ఎంపికైన పవన్‌కు ఘన సన్మానం



**సుల్తానాబాద్, అక్టోబర్ 19(నినాదం):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని స్వప్న కాలానికి చెందిన పిట్టల పద్మ సాగర్ దంపతుల కుమారుడు పవన్ కుమార్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాలలో 327 ర్యాంకు సాధించి, నిన్న హైదరాబాదులోని శిల్పారామం లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మండల పంచాయ తీ అధికారిగా నియామక పత్రం అందుకున్నారు. గత ఆరు నెలల క్రితం ప్రభుత్వ విడుదల చేసిన గ్రూప్ 4 పరీక్షలలో ఎంపికై పెద్దపల్లి కమర్షియల్ టాక్స్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న పవన్ ఎంపిక పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ పవన్ ను మహిళలు మిఠా యిలు తినిపించి ఘనంగా సత్కరించారు. మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, కాలనీ మహిళలు రాజేశ్వరి,రమాదేవి,శ్వేత,శారద,మౌనిక, మేఘమాల, రాధా మనిషా, రమ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి అండ

**ధర్మారం, అక్టోబర్ 19, (నినాదం) :** మండలం కొత్తూరు గ్రామంలో నెరువట్ల పెద్ద లచ్చయ్య తండ్రి బాలరాజు కొద్ది రోజుల క్రితం మృతి చెందగా, వారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు కొక్కుల రాంనారాయణ అండగా నిలిచారు. ఈరోజు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం బాధిత కుటుంబానికి కొక్కుల రాంనారాయణ తనవంతుగా 50 కిలోల బియ్యాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్య, సీనియర్ నాయకులు నెరువట్ల మల్లయ్య, మేకల కుమార్, భూక్య రమేష్ నాయక్, నెరువట్ల పెద్ద రాజయ్య, నెరువట్ల చిన్న రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక గుడిని ఆధునీకరించటం అభినందనీయం





మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**గోదావరిఖని,అక్టోబరు 19(నినాదం):** 26 ఏళ్లనాటి దేవాలయాన్ని ఆధునీకరించటం ఎంతో అభినంద నీయమని ప్రముఖ కాంట్రాక్టర్ అంబటి సంతోష్ రావు దంపతులను రాష్ట్ర ఐటీ , ఎస్సీ సంక్షేమ శాఖల మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభినందించారు. గోదావరిఖని ఐబీ కాలనీలో ఆదరణకు నోచుకోని శ్రీ విఘ్నేశ్వర భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని తన సొంత ఖర్చులతో పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఆదివారం సదరు ఆలయాన్ని సందర్శించిన మంత్రులకు పూజారులు స్వామివారి ఆశీర్వచనం అందజేసారు.అనంతరం మంత్రులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 26 ఏళ్ల చరిత్ర కలిగిన శక్తివంతమైన హనుమాన్ ఆలయాన్ని భక్తుల సౌకర్యార్థం నూతన రూపంలో పునర్నిర్మించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. వారి వెంట ఇజిసి స్టేట్ డైరెక్టర్ దండు రమేష్ ,మాజీ కార్పొరేటర్ పీచరశ్రీనివాస్ రావు, నరేశ్, ముసుకుల పాపిరెడ్డి, దేవేందర్ రెడ్డి, స్వాతి రమేష్, కె. సంపత్ రెడ్డి, జి. ప్రభాకర్ రావు, ఆలయ అర్చకులు భాస్కర్ శర్మ తదితరులు ఉన్నారు.

## స్వామివారి ఆశీస్సులతో భక్తులకు అష్ట ఐశ్వర్యాలు కలగాలి

ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ

శివాలయంలో ఘనంగా రుద్రాభిషేకం



**సుల్తానాబాద్, అక్టోబర్ 19(నినాదం):** స్వామివారి ఆశీస్సులతో భక్తులకు అష్ట ఐశ్వర్యా లు కలగాలని పురాతన శివాలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ కుబేర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పురాతన శివాలయంలో మాసశివరాత్రి ధన త్రయోదశి నిపురస్కరించుకొని ఆలయ చై ర్మన్అల్లంకి భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతు లు పూజారి వల్లకొండ మఠం మహేష్, రమేష్ వేద మంత్రోత్సవాల మధ్య కుబేర స్వామికి పలు పండ్ల తో రుద్రాభిషేకం,108 తామర పుష్పాలు సమర్పిం చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అల్లంకి స త్యనారాయణ మాట్లాడుతూ, స్వామివారి కృప తో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అష్ట ఐశ్వర్యాలు కలగాల ని కోరానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ భూమయ్య దంపతులు, కొమురవెల్లి రవీందర్ దంపతులు, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో ఎముకలకు పటుత్వం

అక్టోబర్ 20... బోలు ఎముకల వ్యాధి దినం

ఆధునిక సమాజంలో ఎన్నో వ్యాధులు మానవుల మనుగడకు ప్రశ్నార్థకంగా మారాయి. బలవర్ధక మైన ఆహారం తీసుకోక పోవడంతో శరీరంలో శక్తి క్షీణించడమే కాకుండా, ఎముకల పటుత్వం కూడా కోల్పోయే పరిస్థితి వస్తుంది. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తు తున్నాయి. ముఖ్యంగా అస్టియో పొరోసిస్ (బోలు ఎముకలు) వ్యాధి సంక్రమిస్తుంది. ఆహారపు అలవాట్లు, చెడు వ్యసనాల కారణంగా శరీరంలోని ఎముకలు పెళుసుగా మారి పలువురు ప్రమాదానికి లోనవు తున్నారు. ఎక్కువగా వృద్ధులకు వచ్చే ఈ వ్యాధి ప్రస్తుతం యువకుల్లోనూ కనిపిస్తున్నది. ప్రత్యేకించి మహిళల్లో ఈ వ్యాధిగ్రస్థులు ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. ఒక్కోసారి ఈ వ్యాధి మరణానికి కూడా దారి తీస్తుంది. ఈ నేపథ్యంతో ఆస్టియో పొరోసిస్ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యాధిపై అవగాహన కలిగించేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రతిపటా అక్టోబరు 20వ తేదీన ప్రపంచ ఆస్టియో పొరోసిస్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని తీర్మానించింది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆధునిక పనిముట్లు అందుబాటు లోకి రావటంతో శారీరక శ్రమ తగ్గింది.

దీనికితోడు బలవర్ధకమైన ఆహారం తీసుకునే పరిస్థితి లేదు. వ్యాధిపై అవగాహన లేక పోవడంతో వ్యాధిగ్రస్థుల సంఖ్య నానాటికీ పెరుగు తున్నది. ఈ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు లేకపోవడంతో కొందరు మంచానికే పరిమితం అవుతున్నారు. 80 శాతం మహిళలు, 20 శాతం పురుషుల్లో కనిపిస్తున్న ఈ బోలు వ్యాధి (ఆస్టియో పొరోసిస్) అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో 50%-%60 ఏళ్లల్లో కనిపించే బోలు వ్యాధి ఇప్పుడు 30 ఏళ్ల వారిలోనూ ఉండటం గమనార్హం. వృద్ధుల్లో ప్రధాన సమస్యగా ఉన్న ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. చిన్నతనం నుంచి కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తరచుగా తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి నుంచి ఉపశ మనం పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా మహిళల్లో వస్తుంది. 45 ఏళ్లు పైబడిన మహిళలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నారు. విటమిన్ డీ లోపం, కాల్షియం తక్కువగా తీసుకోవడం, రుతుస్రావం తొందరగా ఆగిపోవడం, జన్యు పరమైన కారణాలు, రోగ నిర్ధారణ నియమాలు లేకపోవడం, ఎముకల ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం వంటి కారణాల వల్ల మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. థైరాయిడ్ కారణంగా కూడా దీని ప్రభావం ఎముకల సాంద్రతపై కూడా పడుతోంది. సూర్యరశ్మి తగలక పోవడం, జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, విటమిన్ 'డి'కొరత, స్టెరాయిడ్స్ వాడటం తదితర కారణాలతో ఇది వస్తుంది. సూర్యకాంతిలో గడిపే సమయం తక్కువగా ఉండడంతో మహిళలు ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న వారికి న ూ ర్య ర శ్మి త గ ల క



పో వ టం, ఏ సీ లో నే ఎక్కువ సేపు గడపటం వల్ల కూడా ఆస్టియో పొరోసిస్ వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా గతంలో లాగా శారీరక శ్రమ తగ్గింది. ఇందువల్ల గ్రామీణ ప్రాంతాల వారు కూడా ఈ వ్యాధికి ఎక్కువగా గురవు తున్నారు. ఉదర సంబంధమైన వ్యాధులు ఉన్న వారిలో బోలు వ్యాధి ఎక్కువగా కనిపిస్తుంది. సరైన పోషకాహారం తీసుకోక పోవడం, హైపో థైరాయి డిజం, హైపర్ థైరాయిడిజం, చిన్న వయసులోనే గర్భసంచి ఆపరేషన్ చేయించు కోవడం, కేన్సర్ చికిత్సలో భాగంగా కీమోథెరపి చేయించడం, బక్కపలుచగా ఉండటం, శారీరక శ్రమ లేక పోవడం, రొమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్న వారిలోనూ బోలు వ్యాధి కనిపిస్తుంది. బోలు వ్యాధి ఉంటే తుంటి ఎముక, వెన్నుపూస, మణికట్టులు చిన్నచిన్న దెబ్బలకే విరిగి పోతుంటాయి. గతుకుల రోడ్లలో వేగంగా వెళ్లడం, సడన్‌గా బ్రేక్ వేసినప్పుడు ఎముకలు విరిగి పోతుంటాయి. బోలు ఎముకలు



వల్ల తీవ్రంగా నీరసం వస్తుంది. విరిగిన వెన్నుపూస, ఎముకల వల్ల తీవ్ర నొప్పి, పెరుగుదల తగ్గడం, శరీరం వంగిపోవడం, నడవలేని పరిస్థితి, మనిషి కదలిక మందగించడం తదితరాలు. ఎముకల పటిష్టతకు కాల్షియం ఉండే ఆహార పదార్థాలతో పాటు మీగడ తీసిన పాలు, జున్ను తీసుకుంటే ఎంతో మేలు. ఉడక బెట్టిన బచ్చలికూర, బీన్స్, పచ్చి క్యాబేజీ, పచ్చి క్యారెట్, ఉడక బెట్టిన క్యా లీ ఫ్లవర్ తీసుకోవాలి. ఉడకబెట్టిన బెండ, బటానీలు, సోయాబీన్స్, ఉడక బెట్టిన పాలకూర, స్వీట్ పొటాటో తరచూ తీసుకోవాలి. ఖర్జూరం, కమలాలు, బొప్పాయి, బ్లాక్ బెర్రీలు తరచూ తీసుకోవాలి. బాదం పప్పు, ఎండబెట్టిన నువ్వులు, గుడ్లు తీసుకుంటే ఎముకల పటిష్టత పెరుగుతుంది.

ప్రధానంగా జీవనశైలిలో తప్పనిసరిగా మార్పులు చేసుకోవాలి. వ్యాధిపై అవగాహన పెంచుకుని జాగ్రత్త పడాలి. వ్యాధికి గురి కాకుండా మంచి పౌష్టికా హారాన్ని తీసుకోవాలి. యువతీ యువకులు మద్యపానం, ధూమ పానానికి దూరంగా ఉండాలి. తక్కువ కొవ్వు పదార్థాలు ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. వ్యాధిగ్రస్థులు దృఢమైన ఎముకల కోసం, పగుళ్ల నివారణ కోసం కాల్షియం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. తృణ ధాన్యాలు కూడా ఎక్కువగా తీసుకోవాలి. ఎముకల సాంద్రత తగ్గిపోవడాన్ని నివారించే మందులు ప్రస్తుతం ఎన్నో అందుబాటులో ఉన్నాయి. ఈస్ట్రోజన్, హార్మోన్ చికిత్సలు కూడా ప్రస్తుతం అందుబాటు లోకి వచ్చాయి. ఇంజక్షన్లతో పాటు మందులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. 45 ఏళ్లపైబడ్డ వారు తప్పని సరిగా ఎముకల పరీక్ష చేయించు కోవాలి. చిన్నతనం నుంచే కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తులో సమస్యలు రావు. ఆహార నియమాలు తప్పని సరిగా పాటించాలి.

-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494




# వేములవాడకు చేరుకున్న శృంగేరి పీఠాధిపతి

**-స్వాగతం పలికిన మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది**

**వేములవాడ, అక్టోబర్ 19(నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి మహాస్వామి చేరుకున్నారు. ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడ పట్టణంలోని చెక్కపెల్లి బస్టాండ్ వద్దకు చేరుకున్న స్వామివారికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ ఎం హరిత, ఎస్పీ మహేష్ బిగితే, ఈఓ రమాదేవిలు ఘన స్వాగతం పలికారు. శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి స్థానిక భక్తులు, స్థానిక నాయకులు, పట్టణ ప్రజలు గజమాలతో, మంగళహారతులతో స్వాగతం పలుకగా స్వామివారు ధర్మ విజయయాత్ర రథం పై నుండి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. పీఠాధి పతిని చూసేందుకు తరలి వచ్చిన జనంతో వేములవాడ పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఎటు చూసిన భక్తిభావం వెల్లి విరిసింది. అడుగడుగునా పువ్వులు చల్లుతూ స్వామివారి దర్శనం కోసం అశేష భక్తజనం బ్రహ్మరథం పట్టారు. సోమవారం స్వామివారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ఆలయ, పట్టణ అభివృద్ధిపై సూచనలు, సలహాలు అందించనున్నారు.

# మునుగోడు నియోజకవర్గం రూపు రేఖలు మారుస్తా

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**



**మునుగోడు అక్టోబర్ 19 (నినాదం) :** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మునుగోడు నియోజకవర్గం మరిగూడ మండల కేంద్రంలోని, కస్తూరిబా బాలికల పాఠశాలలో 1 కోటి 50 లక్షల సొంత నిధులతో నిర్మించిన మెరుగైన మౌలిక సదుపాయాలను( 9 నూతన తరగతి గదులు, 36 బాత్రూంలు, రెండు ఎకరాల ప్లే గ్రౌండ్ మొదలుగునవి ) ప్రారంభించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. తమ పాఠశాలను సొంత నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన భవనాలను ప్రారంభించడానికి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులకు కోలాటాలతో నృత్యాలతో ఘన స్వాగతం పలికిన కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినులు, సిబ్బంది. గుమ్మడికాయ కొట్టి తరగతి గదులను ప్రారంభించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు. విద్యార్థినులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో పాటు కలిసి సహపంక్తి భోజనం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు అనంతరం, కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ,కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ మునుగోడు ప్రజలందరిది అని అన్నారు.విద్య వైద్యం విషయంలోనే కాదు ఏ సమస్య ఉన్నా కూడా పరిష్కరించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సిద్ధంగా ఉంది అని తెలిపారు. మర్రిగూడ కస్తూరిబా పాఠశాల ఒక్కటే కాదు మనుగోడు నియోజకవర్గం లో ఉన్న 18 రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని, ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు బాగా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు పేరు తెస్తూ ఈ ప్రాంతానికి కూడా పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులను ప్రోతించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుందని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి, నియోజకవర్గంలో తండ్రులు కోల్పోయిన ఎంతో మంది పిల్లలకు పోస్ట్ ఆఫీస్ లో లక్ష రూపాయల డిపాజిట్ చేస్తూ సహాయం చేశారు.కొందరు నన్ను ఎంపీగా పోటీ చేయమని అన్నారు.. సేవ చేయాలంటే పదవులు అవసరం లేదు మంచి మనసుంటే చాలు అని తెలియజేశారు. రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చదివే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 18 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి ఈ పాఠశాలకు వచ్చినప్పుడు విద్యార్థులు వాళ్ళ బాధలు చెబితే నాకు భాధేసింది ఆరోజే అనుకున్న ఏదో ఒక చోట ప్రారంభించాలని,కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పదివేల మందికి పరీక్షలు నిర్వహించి 1500 మందికి ఆపరేషన్లు చేయించామని అన్నారు. మునుగోడు ప్రజల తరపున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆడపిల్లలంటే మహాలక్ష్ములు త్యాగానికి మారుపేరు మహిళలు ఈ ప్రపంచంలో తల్లి ప్రేమను మించింది లేదని ఆయన అన్నారు. ఇప్పటి విద్యార్థులే రేపటి మన భవిష్యత్తు, వీరికి ఎంత చేసిన తక్కువే చదువుతోపాటు మానసిక దృఢత్వం, శారీరక వ్యాయామం చాలా ముఖ్యమని అన్నారు. చదువు విషయంలో పిల్లలపై ఎక్కువగా ఒత్తిడి తీసుకురాకూడదన్నారు.

# ఎంపిటిసీకి నై సర్పంచ్‌కు సై



**వికారాబాద్, అక్టోబర్ 19(నినాదం ):** స్థానిక సంస్థల ఎన్నికల ఆడవిడి తగ్గినప్పటికి ఆయా పార్టీలు అభ్యర్థుల వేట కొనసాగిస్తున్నారు. ఆలస్యమైనా ఎన్నికలు జరగనున్నాయని భావించి ఎంపీ టీ సీ, జడ్పిటీ సీ అభ్యర్థుల కోసం అన్వేషణ కొనసాగుతూనే ఉంది. గతంతో పోల్చుకుంటే ఈ సారీ స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసి పదవి పట్ల పేదవి విరుస్తున్నారు. జిల్లాలో 227 ఎంపీటీసి స్థానాలు,20 జడ్పిటీసి స్థానాలు ఉన్నాయి. 594 సర్పంచ్,5,58 వార్డులు ఉన్నాయి. మొత్తం 6,99,895 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుషుల ఓట్లు 3,44,963, 3,34,912 మహిళా ఓట్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎంపీ టీసి స్థానాలకు పోటీ చేయాలంటే ప్రధాన పార్టీల నుండి కూడా పోటీ చేయాలంటే జంకుటున్నారు. ఉన్నట్లు ఖర్చు చేసి పోటీపడి విజయం సాధించి అనంతరం ఎంపీటీసీ పదవి అలంకారంగా ఐదు సంవత్సరాలు కొనసాగాలి తప్ప ఈ పదవి ఎంపీపీ ఎన్నిక సమయంలోనే విలువ ఉంటుందని ఈ తంతు ముగిశాక పట్టించుకునే దిక్కు ఉండదనే అభిప్రయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో మండల వ్యవస్థ ఏర్పడినప్పుడు నేరుగా ఎపిపీ పదవికి నేరుగా ఎన్నికలు జరిగేవి. మూడంచల పద్ధతి ఏర్పడినప్పటి నుండి ఎంపీ టీసి స్థానాలు ఏర్పాటు చేశారు. గతంలో ఈ పదవి ఆశించే వారు నామమాత్రపు ఖర్చుతో ఎన్నికలకు సిద్ధమైయ్యే వారు. నేడు ఏ ఎన్నికైన కొంత ఖరీదైనదిగా మారింది. ఈ నేపథ్యంలో ఎంపీటీసి పదవిపై ఆసక్తి కనబర్చడం లేదు. దీంతో ఆయా పార్టీలు బలవంతంగా అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలుప డానికి కృషి చేస్తున్నారు. ఇదిలా ఉండగా సర్పంచ్ పదవి కి డిమాండ్ పెరిగింది. ఒకో గ్రామంలో ఐదు నుండి పది మంది వరకు పోటీ పాడాలని పావులు కదుపుతున్నారు. ఎంత ఖర్చునైనా సిద్దపడుతున్నారు. రిజర్వేషన్ ఏదైనా డిమాండ్ అధికంగా ఉందని జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

# హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన అడ్లూరి

**క్యాబినెట్‌లో జరిగిన ప్రతీ అంశాన్ని సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతా**

**వచ్చే శనివారం నేను గుడికి వస్తా మీరే డేట్ టైమ్ చెప్పండి మాజీ మంత్రి హరీష్ రావుకు సవాలు ఛాలెంజ్ విసిరిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**కరీంనగర్, అక్టోబర్ 19(నినాదం):** రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఆదివారం రోజున ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూడా చైర్మన్ కలిసి మంత్రి మాట్లాడుతూ,సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి ఆలయానికి రానున్న శనివారం వస్తా. నా తల్లిదండ్రులపై ప్రమాణం చేసి, క్యాబినెట్‌లో జరిగిన ప్రతి అంశాన్ని స్వామి సాక్షిగా చెబుతా, అని మంత్రి అడ్లూరి మాజీ మంత్రి హరీష్ రావ్ కు సవాలు విసిరారు.డేట్, టైమ్ నేనే చెబుతున్నా సిద్ధమా హరీష్ రావు లేక నువ్వే చెబితే నేనే వస్తా, అంటూ సూటిగా ప్రశ్నించారు.క్యాబినెట్‌పై అవహేళన చేయడం తగదు రాష్ట్ర క్యాబినెట్‌లో ప్రజా సంక్షేమం, విద్య, బీసీ రిజర్వేషన్లు, దళిత సంక్షేమం వంటి అంశాలపై లోతుగా చర్చ జరిగిందని మంత్రి తెలిపారు.దళిత, బీసీ, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చే క్యాబినెట్ ఇది. అలాంటి క్యాబినెట్‌పై 'దండుపాళ్యం' అని అవహేళన చేయడం అన్యాయం, అన్నారు.నీతి, ధర్మం, న్యాయం ఉంటే నా సవాల్ స్వీకరించు. తెలంగాణ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి తప్పుదారి పట్టించడం ఎక్కడివి అని అడ్లూరి ప్రశ్నించారు.నీ కుటుంబ సభ్యురాలు కవిత చేసిన వ్యాఖ్యలపై ముందు సమాధానం చెప్పు. గత 10 ఏళ్ల పాలనలో జరిగిన పాపాలు, మోసాల గురించి చెప్పింది.నేరెళ్ల ఘటనపై కవిత చేసిన ఆరోపణలకు కూడా జవాబు చెప్పు, అని అడ్లూరి నిలదీశారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎలా కూలింది కోట్ల రూపాయల అవినీతికి బాధ్యులు ఎవరు? ముందు దానికి సమాధానం చెప్పండి. కాళేశ్వరం అవినీతి లెక్క తేల్చండి అన్నారు.మీ హయాంలో రాష్ట్ర ఖజానా దోచుకోవడం, దాచుకోవడమే జరిగింది, అని మంత్రి మండిపడ్డారు. హరీష్ రావు 2004 ముందు నీ ఆస్తులు ఎంత ఉండేవి 2023 నాటికి ఎలాగో తెలియని రీతిలో ఆస్తులు కోట్లకు మించి అమాంతంగా పెరిగాయి. రబ్బరు చెప్పులు వేసుకున్న హరీష్ రావు కోట్ల ఆస్తులు సంపాదించారని పత్రికలే రాశాయి, అని వ్యాఖ్యానించారు.దళితులు, బీసీలు క్యాబినెట్‌లో ఉండటం హరీష్ రావుకు తట్టుకోవడం లేదు.గతంలో ఉప ముఖ్యమంత్రి రాజయ్య, మంత్రి కొప్పుల ఈశ్వర్‌లను కూడా మీరు అవమానించారు,కదా అని అడ్లూరి వ్యాఖ్యానించారు.కానీ ఈరోజు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం దళితులకు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యమంత్రి స్వయంగా నన్ను పక్కన కూర్చోబెట్టుకుని నా శాఖ సమస్యలను పరిష్కరిస్తున్నారు, అని మంత్రి వివరించారు.ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం పై మా చిత్తశుద్ధిని ప్రశ్నించడం తగదు.ఆ తీర్మానాల సమయంలో కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రాలేదు?"అని అడ్లూరి ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమంలో డప్పు కొట్టింది, గజ్జె కట్టింది మేమే. దళిత, బీసీ వర్గాలు అంటే కేసీఆర్‌కు గిట్టవు.గత పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్ కార్యకర్తలే బీజేపీకి ఓటు వేయమన్నారు ఇది నిజం కాదా అని హరీష్ రావును ప్రశ్నించారు బీజేపీతో కుమ్మక్కాయింది మీరు మేము కాదు.మేము కాంగ్రెస్ పార్టీ సభ్యులం ఇది సెక్యులర్ పార్టీ. మత రాజకీయాలతో మాకు సంబంధం లేదు.కానీ బీజేపీతో కుమ్మక్కైనవారు మీరే," అని మంత్రి స్పష్టం చేశారు.మా కరీంనగర్ జిల్లాకు చెందిన నీటిని సిద్ధిపేటకు మళ్లించడం ఏ న్యాయం ఇది సరికాదు.హరీష్ రావు , మీ నోరు అదుపులో పెట్టుకోండి. ప్రజా ప్రతినిధిగా మాట్లాడే బాధ్యత గుర్తుంచుకోండి, అని అడ్లూరి హెచ్చరించారు.ప్రభుత్వానికి ఇంకా మూడేళ్ల సమయం ఉంది. ఆ సమయానికల్లా ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతాం.ఇప్పటికే నిరుద్యోగులకు గ్రూప్-1, గ్రూప్-2 నియామకాలు పూర్తి చేసి నియామక పత్రాలు ఇచ్చాం.పేద ప్రజల ఇల్లు సహకారం చేసే దిశగా ఇందిరామ్మ ఇళ్ళను కట్టిస్తున్నాం. అన్నారు.అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును, అలాగే మహాలక్ష్మి లో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను నెరవేరుస్తున్నాం.మీ హయంలో పది ఏళ్ల పాటు ఈ పరీక్షలు ఎందుకు జరగలేదు అని అడ్లూరి ప్రశ్నించారు.మీ హయంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయించలేకపోయారు. కనీస మద్దతు ధర ఇవ్వలేదు.,మేము మాత్రం ఆర్థిక ఇబ్బందులు మధ్యా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నాం, అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ కొరివి అరుణ్ కుమార్,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ తాజుద్దీన్,దండి రవీందర్,చెర్ల పద్మ, సమద్ నవాబ్, కొట్టే ప్రభాకర్,లైక్,నాగరాజు,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# మహేష్ ఎక్కడ? నమ్రతకు ఫ్యాన్స్ ప్రశ్న...!



దీపావళి పండుగ సెలబ్రిటీలకు చాలా ఇష్టమైన పండుగ అని చెప్పొచ్చు. వ్యక్తిగతంగా జరుపుకోవడం మాత్రమే కాదు బిజీ జీవితంలో అరుదుగా మాత్రమే కలవగలుగుతున్న సన్నిహితులకు, పరిచయస్థులకు దీపావళి బాష్ పేరిట పార్టీలు ఇవ్వడానికి కూడా ఇదే చక్కని సందర్భంగా స్టార్స్ భావిస్తారు. దాంతో ఈ సమయంలో దీపావళి పార్టీలు జోరుగా సాగుతాయి. మన టాలీవుడ్‌తో పోలిస్తే బాలీవుడ్‌లో ఇవి ఒక సంప్రదాయంగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో ముంబైలో ఝూన్సీరెడ్డి అనే సన్నిహితులు ఇచ్చిన ఈ పార్టీకి పలువురు బంధుమిత్రులతో పాటు మన సూపర్ స్టార్ మహేష్ బాబు భార్య నమ్రతా శిరోద్కర్ కూడా హాజరయ్యారు. ఈ పార్టీకి ఆమె సోదరి శిల్పా శిరోద్కర్ కూడా వచ్చారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు ఇద్దరూ పార్టీలో సరదాగా గడుపుతూ సందడి చేశారు. ఫొటోలకు ఫోజులు ఇచ్చారు. ఈ పార్టీలో మహేష్, నమ్రతల కుమార్తె తాజా యాడ్ వరల్డ్ యంగెస్ట్ సెన్సేషన్ సితార కూడా పాల్గొంది. సందర్భంగా నమ్రత తమ ఘట్టమనేని అభిమానులతో తన దీపావళి వేడుకల విశేషాలను పంచుకున్నారు. తన కుమార్తె సితార ఘట్టమనేని సోదరి శిల్పా శిరోద్కర్‌తో తాము కలిసి ఉన్న ఫోటోలను షేర్ చేశారు.ఆ ఛాయా చిత్రాలను పంచుకుంటూ, నమ్రత 'వెచ్చదనం, వెలుగులు అద్భుతమైన వ్యక్తులతో నిండిన సాయంత్రం... నిజంగా మరపురాని దీపావళి రాత్రులు... మమ్మల్ని ఆహ్వానించినందుకు ధన్యవాదాలు' అంటూ క్యాప్షన్‌లో రాశారు. ఈ ఫొటోలో హైదరాబాద్ నగర ప్రముఖులు పింకీ రెడ్డి వంటివారు కూడా నమ్రత బృందంలో కనిపించారు. అయితే సూపర్ స్టార్ ఫ్యాన్స్ ఊరుకుంటారా? తమ అభిమాన కథానాయకుడు లేకుండా ఆయన భార్య వేడుకలు జరుపుకుంటే.. అడగకుండా ఉంటారా? అందుకే ఆ ఫొటోల కింద కామెంట్లు వెల్లువెత్తాయి. మహేష్ బాబు ఎక్కడ అంటూ పలువురు ఫ్యాన్స్ ప్రశ్నలు కురిపించారు. ఒకరు, 'మన సూపర్ స్టార్ ఎక్కడ?' అని ఆరా తీయగా మరికొందరు, 'బాబు ఎక్కడ' అనీ అడిగారు. నమ్రతను తన కుమార్తెతో కలిసి ఉన్న మరిన్ని ఫోటోలను షేర్ చేయమని కొంతమంది సోషల్ మీడియా వినియోగదారులు అభ్యర్థించారు. మరోవైపు రాజమౌళి తీస్తున్న సినిమా షూటింగ్‌లో మహేష్ ప్రస్తుతం బిజీ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.



# 50 ఏళ్ల వయసులో చెక్కు చెదరని అందం..

ఒకప్పుడు తెలుగులో అందం, అభినయంతో కట్టిపడేసిన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. మీనా, సిమ్రాన్, సంఘవి, సంగీత, రీమా సేన్, ఆర్తి అగర్వాల్ వంటి తారలు ఇండస్ట్రీలో చక్రం తిప్పారు.స్టార్ హీరోలతో అనేక బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించారు. ఇప్పుడు కొందరు ల్లో కొనసాగుతుండగా.. మరికొందరు మాత్రం ఇండస్ట్రీకి దూరంగా ఉండిపోయారు. తాజాగా ఓ సీనియర్ హీరోయిన్ ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టగలరా.. ? ఒకప్పుడు అందం, అభినయంతో టాలీవుడ్ ఇండస్ట్రీని ఏలేసింది. మెగాస్టార్ చిరంజీవి నుంచి మహేష్ బాబు వరకు స్టార్ హీరోలతో ఆడిపాడింది. ఇప్పుడు 50 ఏళ్ల వయసులోనూ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది ఈ వయ్యారి. ఇంతకీ ఆమె ఎవరంటే..మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ మరెవరో కాదండి. ఒకప్పటి అందాల రాశి సోనాలి బింద్రె. మెగాస్టార్ చిరంజీవితో ఇంద్ర, మహేష్ బాబుతో మురారి వంటి బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఒకప్పుడు అందం, అభినయంతో తెలుగు సినీరంగంలో తనదైన ముద్ర వేసింది.తెలుగులో ఆమె చేసింది తక్కువ లే అయినప్పటికీ తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. క్యాన్సర్ కారణంగా చాలా కాలం లకు దూరంగా ఉన్న ఆమె.. ఇప్పుడిప్పుడే తిరిగి ఇండస్ట్రీలో యాక్టివ్ అయ్యింది. అలాగే సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫోటోస్ చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.50 ఏళ్ల వయసులో ఏమాత్రం తరగని అందంతో మెస్మరైజ్ చేస్తుందంటూ కామెంట్స్ చేస్తున్నారు. పింక్ కలర్ చీరకట్టులో రెట్రో హీరోయిన్ గా ముస్తాబై సోనాలి షేర్ చేసిన ఫోటోస్ కట్టిపడేస్తున్నాయి. ప్రస్తుతం ఆమె హిందీలో పలు షోలకు జడ్జిగా వ్యవహరిస్తున్నారు. అలాగే ల్లో అవకాశాల కోసం వెయిట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మోడలింగ్ రంగం ద్వారా కెరీర్ స్టార్ట్ చేసిన సోనాలి.. 1994లో ఆగ్ చిత్రంతో తెరంగేట్రం చేసింది. అప్పుడు ఆమె వయసు 19 సంవత్సరాలు. ఆ తర్వాత హిందీలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. అలాగే మహేష్ బాబు సరసన మురారి తో ఆమె కెరీర్ మలుపు తిప్పింది. ఈ మూవీతో తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ వచ్చింది.



# నేషనల్ అవార్డ్ వచ్చినా సరే చెత్తకుండిలో పడేస్తా : విశాల్

నటుడు విశాల్‌కు తమిళ, తెలుగు రాష్ట్రాల్లో అభిమానులు ఉన్నారు. ఈ ఏడాదిలో మదగజరాజ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్నారు. ఆపై నటి ధన్సికతో నిశ్చితార్థం కూడా జరిగింది. త్వరలోనే కొత్త జీవితాన్ని ప్రారంభించనున్నారు. ప్రస్తుతం మకుటం చిత్రం కోసం పనిచేస్తున్న విషయం తెలిసిందే. దర్శకుడు రవి అరసుతో పలు విభేదాలు రావడంతో ఈ మూవీని తానే తెరకెక్కిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఆయన ఒక పాడ్‌కాస్ట్‌లో ఇంటర్వ్యూ ఇచ్చారు. అయితే, అవార్డ్స్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు కోలీవుడ?లో దుమారం అవుతున్నాయి.సినిమా, నటీనటులకు వచ్చే అవార్డ్స్ గురించి విశాలు ఇలా అన్నారు. కోట్ల మంది ప్రజలున్న ఈ దేశంలో కేవలం ఏడెనిమిది మంది కలిసి ఒక జ్యూరీగా ఏర్పడి ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు అంటూ అవార్డుల కోసం ఎలా ఎంపిక చేస్తారని విశాల్ అభిప్రాయపడ్డారు. ఇదంతా నాన్సెన్స్ అంటూనే తనకు జాతీయ పురస్కారం దక్కినా సరే చెత్తబుట్టలోనే పారేస్తానని ఆ ఇంటర్వ్యూలో అన్నారు. అవార్డులను తానంతగా నమ్మనని, అవి పనికిరాని విషయం అంటూ పేర్కొన్నారు. ఇది కేవలం తనకు అవార్డు రాకపోవడం వల్ల చేస్తున్న కామెంట్ కాదన్నారు. ఒకవేళ భవిష్యత్‌లో తనకు అవార్డ్ వచ్చినా సరే ఇదే మాటపై కట్టుబడి ఉంటానన్నారు. నిజమైన గుర్తింపు అనేది ప్రేక్షకుల నుంచి మాత్రమే వస్తుందనే క్లారిటీ తనకు ఉందన్నారు. తాను ఎప్పటికి అది మాత్రమే నమ్ముతానని విశాల్ చెప్పారు. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.సినిమా కోసం ఎలాంటి స్టంట్స్ అయినా సరే తానే స్వయంగా చేస్తానని విశాల్ అన్నారు. దీంతో ఇప్పటి వరకు చాలా గాయాలు అయ్యాయి అన్నారు. ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని విశాల్ చెప్పారు. తన సినిమాలకు డూప్ ఉండరని క్లారిటీ ఇచ్చారు. డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు.

# పవన్ కల్యాణ్ ఓజీ.. ఆ సాంగ్ వచ్చేసింది



పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన చిత్రం ఓజీ ఈ సినిమాకు సుజిత్ దర్శకత్వం వహించారు. సెప్టెంబర్ 25న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద పెద్దగా రాణించలేకపోయింది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రకాశ్ రాజ్, శ్రియారెడ్డి, ప్రియాంక మోహన్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ నుంచి సాంగ్‌ను రిలీజ్ చేశారు. గన్స్ అండ్ రోజెస్ అనే ఫుల్ వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ పాటకు విశ్వ వేమూరి లిరిక్స్ అందించగా..హర్ష ఆలపించారు. ఈ మూవీకి తమన్ సంగీతమందించారు. ఈ సినిమా అక్టోబర్ 23 నుంచి ఓటీటీలో ప్రసారం కానుంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741